

అన్నింటినీ మించిన నేరం అన్యాయంతోనూ,

అక్రమంతోనూ రాజీ పడటమే..

- సుభాష్ చంద్రబోస్


REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 126 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (25-12-2022) | పేజీలు : 16


## నిజాయతీ... మానవత్వం లేని ప్రభుత్వం ఇదీ

- ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే 281 మంది కౌలు రైతుల ఆత్మహత్యలు
- జగన్ సీఎం అయ్యాక 3 వేల మంది బలవన్మరణాలు
- "పది రోజులైనా మాండౌస్ తుపాను బాధిత రైతుల వంక కన్నెత్తి చూడలేదు.
- సత్తెనపల్లి కౌలు రైతు భరోసా యాత్ర సభలో జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



సత్తెనపల్లి, (జనస్వరం) : అన్నం పెట్టి అన్నదాతకు అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక.. ఈ మూడున్నరేళ్లలో దాదాపు 3 మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. బలవన్మరణాలకు పాల్పడ్డ కౌలు రైతు కుటుంబాల దీనస్థితిని చూసైనా ప్రభుత్వ పెద్దల మనసు కరగడం లేదని, వారిలో మానవత్వం లేదని అన్నారు. ఆదివారం ఉమ్మడి గుంటూరు జిల్లా సత్తెనపల్లి మండలం దూళిపాళ్ల గ్రామంలో జరిగిన కౌలు రైతు భరోసా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న 210 కౌలు రైతు కుటుంబాలకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేతులు మీద రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ

వివరాలు 4 లో ...

## ప్రజా సమస్యలపై మాట్లాడితే వైసీపీ గాడిదలు

# వ్యక్తిగత విషయాలపై ఓండ్ర పెడతాయి

- రైతుల బాధలు పట్టవు.. వారాహి రంగేమిటి? టైర్లు ఏమిటి అంటూ మాట్లాడతారు
- వారాహిలో పర్యటిస్తా.. ఎవరు ఆపుతారో చూస్తా
- అణగారిన వర్గాలకు అధికారం అందేలా చేయడమే జనసేన పార్టీ లక్ష్యం
- వైసీపీ వ్యతిరేక ఓట్లను చీల్చే ప్రసక్తి లేదు.
- అధికారం రాని కులాలను ఒక్కటి చేస్తాం
- ఆంధ్ర థానోస్ చెప్పినట్లు వైసీపీ అవినీతికి జనసేన ఆలంబనకు వర్గ పోరాటం
- బీసీలకు భోజనం పెట్టడమేనా వైసీపీ సాధికారత?
- యువతకు ఉద్యోగాల్లో వయో సడలింపు ఇవ్వాలి
- ప్రభుత్వ ఖజానాలో ప్రతి పైసాకు జనసేన ప్రభుత్వంలో లెక్క చెబుతాం
- ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం నా వ్యూహం ఉంటుంది.
- సత్తెనపల్లి కౌలు రైతు భరోసా యాత్ర సభలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్



సత్తెనపల్లి, (జనస్వరం) : 'రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకొంటున్నారు.. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోతున్నారు.. ఆదుకోండి అంటే వైసీపీ గాడిదలు ఓండ్ర పెడతాయి. వారాహి రంగేమిటి, టైర్లు ఎలా ఉన్నాయి, ఎత్తు ఎంత అంటూ మాట్లాడతారు' అని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెప్పారు. ఇప్పటి వరకు అధికారం రాని కులాలకు అధికారం దక్కాలి.. అలా దక్కాలి అంటి సాధికారిత రావాలి అన్నారు. దామాషా పద్ధతి రాజకీయాల్లో లేకున్నా మేమెంతో మాకంటే అన్న పద్ధతి రావాలని అభిప్రాయపడ్డారు. అణగారిన వర్గాలు కేవలం ఓటు బ్యాంకు కింద మిగిలిపోకూడదు.. కచ్చితంగా వారికి అధికారం దక్కాలి అన్నదే జనసేన నినాదం అని తెలిపారు. కొన్ని కులాలలో ఉన్న నాయకులకు పదవులు దక్కడం విధానం కాదు.. పూర్తి స్థాయి అధికారం కులానికి దక్కితినే వారి అభివృద్ధి, అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. మీరు ఎంతున్నా అధికారం మొత్తం మాదే అన్నది వైసీపీ విధానం ఐతే... మేమెంతో మాకు అంతే అనే మాట మా జనసేన పార్టీది అని తెలిపారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కౌలు రైతుల భరోసా యాత్ర ఉమ్మడి: గుంటూరు జిల్లాలో ఆదివారం జరిగింది. సత్తెనపల్లి సమీపంలోని ధూళిపాళ్ల గ్రామంలో జరిగిన సభలో పవన్ కళ్యాణ్ ఉమ్మడి గుంటూరు జిల్లాలో గత మూడు సంవత్సరాల్లో ఆత్మహత్య చేసుకున్న 281 మంది కౌలు రైతులకు చెక్కులు అందజేసేందుకు వచ్చారు. అయితే అధికార పార్టీ టెదిరింపుల వల్ల 210 కౌలు రైతుల కుటుంబాలు వచ్చాయి. వారికి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రతి కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబ పరిస్థితిని పవన్ కళ్యాణ్ అడిగి తెలుసుకున్నారు. పిల్లల చదువుకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "మహనీయులు శ్రీ కానిరాం, విప్లవ ఉద్యమాల్లో పని చేసిన కేజీ సత్యమూర్తి వంటి మహనీయులు అణగారిన వర్గాల అధికారం కోసం ఎంతో కృషి చేశారు. అధికారం దక్కని కులాలకు ఓ దశాదిశా చూపి అధికారం చెప్పట్టేలా ప్రయత్నాలు చేశారు. అయితే అవి పూర్తిస్థాయిలో సఫలీకృతం కాలేదు. అణగారిన వర్గాల వారు అధికారం కోసం ప్రయత్నాలు చేస్తున్నారంటే అగ్రవర్ణాలకు వ్యతిరేకం కాదు. అది మన అధికార పోరాటంగా బావించాలి తప్పితే అది ఇతర కులాలపై ఆధిపత్యంగా భావించకూడదు. జనసేన పార్టీకి బలం ఉన్నప్పటికీ...

వివరాలు 4 లో ...








# అడ్డగోలుగా అడవి మేత!

- అస్మదీయ కంపెనీకి అటవీ సంపద ధారాదత్తం
- మన్యంలో జల విద్యుత్ ప్రాజెక్టు తెరవెనుక తంత్రం
- ఆదివాసుల హక్కులకు మంగళం
- నిబంధనలకు తిలోదకాలు
- 32 గిరిజన గ్రామాలకు ముప్పు
- జల వనరులకూ విఘాతం
- ఆందోళనలో ఆదివాసీలు

అందరికీ పచ్చదనం కనిపిస్తుంది... వైకాపాకి మాత్రం పచ్చ'ధనం' కనిపిస్తుంది... ఆ చూపు... ఓ ఋషికొండను బోడిగుండును చేస్తుంది! ఓ అడవిని అతలాకుతలం చేస్తుంది! గిరిజన గ్రామాల గుండెల్లో గుబులు రేపుతుంది! ఆదివాసుల్ని ఆగమాగం చేస్తుంది!
ఇప్పుడు ఆ చూపు... అల్లూరి సీతారామరాజు జిల్లాపై పడింది. అక్కడ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి తెర లేపింది.
'మన్యంలో జలవిద్యుత్ కేంద్రం అభివృద్ధికి ఊతమిస్తుంది. ఇందులో ఆందోళన చెందడానికి ఏముంది?' అని వైకాపా నేతలు ప్రశ్నించవచ్చుగాక. కానీ లోపాయికారీగా జరుగుతున్నది వేరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ఎందుకంటే...
అభివృద్ధి కోసమే ఈ ప్రాజెక్టును చేపడితే... మరి గిరిజనుల హక్కుల సంగతిని ఎందుకు విస్మరించారు?
స్థానికంగా ఉండే గిరిజన గ్రామాల వారికి తెలియకుండా ఎందుకు ముందుకు సాగుతున్నారు?
మన్యంలో ప్రాజెక్టుల విషయంలో పాటించాల్సిన నియమ నిబంధనలకు ఎందుకు తిలోదకాలిచ్చారు?
సహజ వనరుల దుర్వినియోగానికి సంబంధించిన ఆందోళనలకు ఎందుకు స్పందించడం లేదు?
ఈ ప్రాజెక్టును అప్పగించినది అస్మదీయులకేననే విమర్శలకు ఎందుకు సమాధానం చెప్పడం లేదు?
అసలివన్నీ కాదు... 'ఈ పవర్ ప్లాంటు మాకొద్దు మొర్రో' అంటున్న ఆదివాసుల నిరసనలను ఎందుకు పట్టించుకోవడం లేదు?
ఏకంగా మూడు మండలాల్లో గిరిజనులు స్వచ్ఛందంగా బంద్ పాటించినా ఎందుకు పరిగణించడం లేదు?
అడవి బిడ్డలు, ప్రతిపక్షాల సందేహాలకు సహేతుకమైన సమాధానాలు చెప్పే ప్రయత్నం చేయకుండా ఎందుకు తృణీకరిస్తున్నారు?
ఇవన్నీ జవాబు దొరకని ప్రశ్నలే! వైకాపా మొండి ధోరణికి ఆనవాళ్లే!
అభివృద్ధి మాటున అటవీ సంపద దోపిడీ ఆరోపణలకు ఊతమిచ్చే అంశాలే!
ఈ ఆరోపణలు, అనుమానాలు, నిజానిజాల నిగ్గేంటో తెలియాలంటే అసలీ ప్రాజెక్టు నేపథ్యమేంటో చూడాలి.

**ఏంటీ ప్రాజెక్టు?**

అల్లూరి సీతారామరాజు జిల్లా. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్వవస్థీకరణలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి, విశాఖ జిల్లాల్లో కొన్ని ప్రాంతాలను కలిపి 2022లో కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లా. 12,251 చదరపు కిలోమీటర్ల వైశాల్యంతో ఉండే ఈ జిల్లాలో అత్యధికం అటవీ ప్రాంతమే. ఇది అపారమైన ఖనిజ నిక్షేపాలకు ఆలవాలం. బాక్సైట్, అపాటైట్, కాల్సైట్, స్ఫటికాకార సున్నపురాయి, రూబీ, మైకా, క్వార్ట్జ్, వర్మిక్యులేట్, లైమ్‌షెల్ లాంటి ఎన్నో సహజ వనరులు నిక్షిప్తమై ఉన్న విస్తారమైన కొండలు, అడవులు, నదీనదాలు ఉన్న పచ్చని సీమ ఇది. తొమ్మిదిన్నర లక్షలకు పైగా ఉండే జనాభాలో దాదాపు 84 శాతం మంది గిరిజనులు, ఆదివాసులే. ఈ జిల్లాలోని చింతపల్లి మండలం ఎర్రవరం సమీపంలో వైకాపా ప్రభుత్వం ఒక హైడ్రో పవర్ ప్రాజెక్టు (పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు)ను నిర్మించాలని తలపెట్టింది. 1200 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యంతో నిర్మించే ఈ ప్రాజెక్టు కింద ఒక్కొక్కటి 300 మెగా వాట్ల సామర్థ్యం ఉంటే నాలుగు యూనిట్లను ఏర్పాటు చేస్తారు. చింతపల్లి, కొయ్యూరు మండలాల మీదుగా ప్రవహిస్తూ తాండవ రిజర్వాయరులో కలిసే ఎర్రవరం జలపాతం మీద రెండు రిజర్వాయర్లను నిర్మిస్తారు. ఎర్రవరం గ్రామంలో ఎగువ డ్యాము, కొయ్యూరు గ్రామంలో దిగువ డ్యాము కడతారు. వీటి మధ్యలో సొరంగం నిర్మించి మధ్యలో జల విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేస్తారు. మొత్తం రూ. 5400 కోట్ల వ్యయంతో తలపెట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అదానీ సంస్థకు చెందినట్టుగా భావిస్తున్న షిర్డీ సాయి ఎలక్ట్రికల్ కంపెనీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా కొయ్యూరు, చింతపల్లి మండలాల సరిహద్దుల్లో ఉండే 32 గిరిజన గ్రామాలను ఖాళీ చేయించాల్సి ఉంటుంది. దాదాపు నాలుగు పంచాయితీల పరిధిలో 3000 ఎకరాలను సేకరించాల్సి ఉంటుంది. ఈ గ్రామాల ప్రజలందరూ అడవిని నమ్ముకుని జీవించే గిరిజనులే. వీళ్లందరూ తమ వ్యవసాయ భూములు, ఉద్యాన పంటల తోటలు, గృహాలను సైతం వదిలేసి తరలిపోవాల్సి ఉంటుంది. ఈ ప్రాంతంలో 1500 ఎకరాల్లో కాఫీ, మిరియాల తోటలు, 600 ఎకరాల్లో అనాస, కమల, జామ తోటలు, 1400 ఎకరాల్లో ఉద్యాన పంటలు ఉన్నాయి. వీటన్నింటి మీదా ఆధారపడి 20 వేల ఆదివాసీలు తమ జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడు వీళ్లందరూ ఉన్న చోటుని వదిలేసి ఎక్కడికో వలసలు పోవాల్సి ఉంటుంది.
ఇదే ఇప్పుడు పచ్చని ఈ అటవీ ప్రాంతంలో చిచ్చు రేపుతోంది.
"ఈ ప్రాజెక్టు మాకు వద్దు. మా మానాన మమ్మల్ని బతకనీయండి. వ్యవసాయాన్ని, ఫలసాయాన్ని, తోటలను నమ్ముకుని బతుకుతున్నాం. మా బతుకుల్ని తలకిందులు చేయకండి. మాకే అభివృద్ధి వద్దు" అంటూ ఈ ప్రాంతంలోని గిరిజనులు ఉద్యమిస్తున్నారు. ఆవేదనతో రోడ్ల మీదకు వచ్చి బైఠాయిస్తున్నారు. స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు. ఇంత జరుగుతున్నా వైకాపా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. పుట్టి పెరిగిన చోట తరతరాలుగా జీవిస్తున్న ఆదివాసీల ఆందోళలను పట్టించుకోకుండా, 'ఇదంతా ప్రతిపక్షాల కుట్ర. అభివృద్ధి పనులకు అడ్డు పడుతూ రాజకీయం చేస్తున్నారు' అంటూ ఎదురుదాడి చేస్తోంది.

**సమాధానం దొరకని సందేహాలు**

రాజ్యాంగంలోని ఆర్టికల్244(1) ద్వారా ఐదో షెడ్యూలు పరిధిలోని ఆదివాసీలకు ప్రత్యేకంగా ఎన్నో హక్కులను కల్పించారు. వారికి రక్షణగా భూ బదలాయింపు చట్టాలు చేశారు. ఆ చట్టం పరిధిలోకి వచ్చే ఈ ప్రాంతంలో ఏదైనా



## ఎడిటోరియల్

ప్రాజెక్టును ప్రభుత్వ పరంగా కానీ, ప్రైవేటుపరంగా కానీ నిర్మించాలంటే గిరిజన సలహా మండలి తీర్మానం ఉండాలి. ప్రజాభిప్రాయ సేకరణ జరపాలి. పంచాయితీ పరిధిలో గ్రామ సభలు ఏర్పాటు చేసి మూడొంతుల జనాభా అనుమతి పొందాలి. అయితే వైకాపా ప్రభుత్వం ఈ విధానాలేవీ పాటించలేదు. నిజానికి రెండేళ్ల క్రితం నుంచే ప్రభుత్వం దీనిపై కార్యాచరణ ప్రారంభించింది. ఓ ప్రైవేటు ఏజెన్సీతో సర్వే చేయించింది కూడా. అయితే ఈ ప్రయత్నాలేవీ స్థానిక గిరిజన సంఘాలకు కానీ, ఆదివాసీలకు కానీ తెలియదు. ఇప్పుడు ఈ ప్రాజెక్టుకు సంబంధించి షిర్డీసాయి ఎలక్ట్రికల్ కంపెనీకి అన్ని రకాల అనుమతులు మంజూరు చేయించడంతో గిరిజనులు, ఆదివాసీలు ఉలిక్కిపడ్డారు. ఈ ప్రయత్నాలను విపక్షాలు సైతం వ్యతిరేకిస్తున్నాయి. గిరిజన సంఘాలతో పాటు ఉద్యోగ, విద్యార్థి సంఘాలు సైతం అఖిల పక్షంగా ఏర్పడి ఉద్యమించడానికి సిద్ధం అవుతున్నారు. రాస్తారోకోలు, బంద్‌లకు దిగారు. అయినా ఇవేమీ పట్టించుకోకుండా వైకాపా ముందుకు సాగుతోందంటే దాని వెనుక మతలబు ఏంటి?
గ్రామాల్లో భూములను గిరిజనేతరులకు బదలాయించడానికి వీల్లేదు. క్రయవిక్రయాలు పూర్తిగా గిరిజనుల మధ్యే జరగాలని 1/70 చట్టం చెబుతోంది. 1995లో అనంతగిరి మండలంలో కాల్సైట్ గనుల వివాదం తలెత్తినప్పుడు షెడ్యూల్డ్ ఏరియాలో ప్రభుత్వాన్ని కూడా గిరిజనేతరురాలిగానే భావించాల్సి ఉంటుందని సుప్రీం కోర్టు స్పష్టంగా పేర్కొంది. అయినా జగన్ ప్రభుత్వం ఆ సంగతే పట్టనట్టు జగమొండితనంతో వ్యవహరిస్తోందంటే దానర్థం ఏమిటి?
ఒడిశాలోని నియాంగిరి కొండను బాక్సైటు కోసం వేదాంత సంస్థకు అప్పగించిన వివాదం విషయంలో కూడా సుప్రీం కోర్టు గిరిజన ప్రాంతంలో చేపట్టే కార్యకలాపాలకు గ్రామ సభల ఆమోదం తప్పనిసరి అని స్పష్టం చేసింది. అక్కడ గ్రామ సభ నిర్వహించకుండా స్థానిక నేత అనుమతి మంజూరు చేయడాన్ని తప్పుపట్టి ఆ కేటాయింపు రద్దుకు సిఫార్సు చేసింది. జగన్ ప్రభుత్వం ఇలాంటి నియమ నిబంధనలను లెక్క చేయడం లేదంటే ఏమనుకోవాలి?
అత్యున్నత న్యాయ స్థానం తీర్పులు, రాజ్యాంగంలోని చట్టాలను, గిరిజనుల హక్కులను పట్టించుకోకుండా జగన్ ప్రభుత్వం ఆదివాసీల సంపదను అస్మదీయులకు అడ్డదారుల్లో దోచి పెట్టాలని చూస్తోందనేది సుస్పష్టంగా అర్థమవుతోంది.

**ఇదే మొదటిసారి కాదు...**

ముఖ్యమంత్రి జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో కూడా అత్యంత విలువైన అటవీ సంపదను అయిన వారి కంపెనీల ద్వారా కొల్లగొట్టే ప్రయత్నం జరిగింది. అప్పట్లో వైఎస్ తనకు సన్నిహితుడైన పెన్నా సిమెంట్స్ యజమానికి విశాఖ ఏజెన్సీలోని విలువైన బాక్సైటు ఖనిజ సంపదను కేటాయించేశారు. ఏకంగా 1520 హెక్టార్లలో బాక్సైటు గనులు తవ్వుకోడానికి అనుమతులు జారీ చేశారు. నేరుగా తవ్వకాలు చేపడితే చట్టాలు అడ్డుపడతాయనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థను మధ్యవర్తిగా పెట్టి 224 మిలియన్ టన్నుల బాక్సైటును 30 ఏళ్ల పాటు తవ్వుకోడానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశారు. ఈ వ్యవహారంపై గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. దాంతో గనుల తవ్వకం ముందుకు సాగలేదు. ఇప్పుడు ఇన్నాళ్లకు తిరిగి జగన్ ప్రభుత్వం అటవీ సంపద దోపిడీకి తెరతీసిందనే ఆరోపణలు, విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. చట్టాలను సైతం విస్మరించి హైడ్రో ప్రాజెక్టు విషయంలో ఎలాంటి అభ్యంతరాలను పట్టించుకోకుండా వైకాపా ప్రభుత్వం వ్యవహరిస్తుండడం అనేక అనుమానాలకు ఊతమిస్తోంది. పైకి విద్యుత్ ప్రాజెక్టు అయినా పనులు ప్రారంభించాక గనుల తవ్వకాలు సైతం యధేచ్ఛగా సాగుతాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పైగా ఈ ప్రాజెక్టు వల్ల అనకాపల్లి, తూర్పుగోదావరి జిల్లాల్లో ఆయకట్టు కలిగిన తాండవ జలాశయంపై కూడా ప్రభావం పడనుంది. ఫలితంగా దాదాపు 4 వేల ఎకరాల సాగు ప్రశ్నార్థకం కానుంది.
అయినా ఇవేవీ వైకాపా ప్రభుత్వానికి పట్టవు...
ఎందుకంటే అపారమైన సహజ వనరులపై దాని చూపు పడింది!
ఆ చూపు తాకిడికి ఋషికొండ బోడిగుండయినట్టుగానే... పచ్చని మన్యం భగ్గుమనాల్సిందే!

# పవన్ కళ్యాణ్ ఒక కోహినూర్ వజ్రం..

- ఎన్నటికీ విలువ వన్నె తగ్గదు
- ఈ రాష్ట్రానికి పట్టిన శని వైసీపీ
- రాష్ట్రానికి రాహుకేతువులు సీఎం జగన్ ప్రధాన సలహాదారు సజ్జల.
- మా అంటూ అందరినీ మాయ చేశారు ప్రజల ఆ భ్రమ నుంచి బయటపడ్డారు.
- కౌలు రైతుల జీవితాల్లో వెలుగులు నింపి వారి కుటుంబాల్లో పెద్ద కొడుకుగా నిలబడ్డ వ్యక్తి పవన్ కళ్యాణ్
- కేసీఆర్ దత్తపుత్రుడు సీఎం జగన్
- విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన వెంకట మహేష్

**విజయవాడ (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ ఒక కోహినూర్ వజ్రం ఎన్నటికీ విలువ వన్నె తగ్గదని రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు మరియు పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ అన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌలు రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాల్లోని పిల్లలకు ఉన్నత విద్యను కూడా అందిస్తూ పెద్ద కొడుకుగా పవన్ కళ్యాణ్ అండగా నిలబడుతున్నారని, కౌలు రైతులకు ఏడు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించడానికి సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయన్న ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కి సిగ్గుందా అని, ఇంకా రాష్ట్రంలో వాలంటీర్ సచివాలయ ఎమ్మెల్యే ఎంపీ మంత్రులు ఎందుకని, కౌలు రైతుల జీవితాలను గాలికి వదిలేసి అవాస్తవాలు మాట్లాడుతున్నారని, సీఎం జగన్ కూడా ఈవీఎంల్లో సాంకేతిక సమస్యలు తలెత్తే ముఖ్యమంత్రులు అయ్యారు గానీ ప్రజల ఓట్లతో కాదని ఈ విషయాన్ని ప్రజలే ప్రతిరోజు బహిరంగంగా మాట్లాడుతున్నారని, అదేవిధంగా రాష్ట్రానికి పట్టిన శని వైఎస్ఆర్సిపి పార్టీ అని రాష్ట్రానికి రాహు కేతువుల సీఎం జగన్ సజ్జల దాపురించారని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసం యువత కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం పోరాడుతూ ఉంటే ఉద్దేశపూర్వకంగానే వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్ పై అనవసరపు విమర్శలు చేస్తున్నారని, స్మగ్లర్లు గంజాయి బ్రోతల్ హౌస్ లకు వకాల్తాపుచ్చుకునే సజ్జల రామకృష్ణ పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని, కేఏ పాల్కు మించిన కమెడియన్ లాగా సజ్జల యాక్టింగ్ చూడలేక ప్రజలు నవ్వుకుంటున్నారని, దేశంలో గంజాయి ఎక్కడ పట్టుబడ్డ వాటి మూలాల ఆంధ్ర ప్రదేశ్ లోనే ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తే దానికి వైసిపి పాలనే కారణమని, పవన్ కళ్యాణ్ ఒక కోహినూర్ వజ్రం లాంటి వారిని ఆయన విలువ వన్నె ఎన్నటికీ తగ్గదని వారు నిరంతరం రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని, వారిపై అనవసరపు విమర్శలు చేసిన వారు నిర్వహించే కార్యక్రమాలకు ప్రజలు అడ్డు తగిలిన ప్రజలే తిరగబడతారని హెచ్చరించారు. పథకాలు వద్దనుకుంటే తప్ప జగన్ ను సీఎంగా దించడం ఎవరివల్ల కాదన్నా సజ్జల రామకృష్ణారెడ్డి ప్రజలే ఈ బోడి పథకాలు మాకు వద్దంటున్నారని, ఈ పథకాల వల్ల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని అనేక నిబంధనలు పెట్టి అర్హులందరికీ పథకాలు తొలగించడం వలన ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి ఉందని తెలిపారు. అందువల్ల రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైసీపీని ఘోరంగా ఓడిస్తారని, మా అంటూనే అందర్నీ మాయ చేసిన విషయం వైసీపీని రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కేసీఆర్ దత్తపుత్రుడు సీఎం



జగన్ అని నేడు ఏపీ ప్రజలు మాట్లాడుకుంటున్నారని తెలంగాణ మంత్రులు నోటికి వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ గురించి నాయకులు గురించి మాట్లాడుతుంటే కనీసం వైసీపీ నాయకులు స్పందించడం లేదని, సీఎం జగన్ కేసీఆర్ చేతిలో కీలుబొమ్మన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ కు పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి, అర్హత లేదని, గూగుల్ లో వెల్లంపల్లి కొడితే ఊసరవెల్లి అని వస్తుందని, ఎన్నికలకు ఒక పార్టీ మారే నువ్వు కూడా విలువల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని పవన్ కళ్యాణ్ గారు వారమంతా కష్టపడి సంపాదించిన డబ్బులతో ప్రజలను ఆదుకుంటున్నారని కానీ బెల్లంపల్లి శ్రీనివాస్ మాత్రం విజయవాడ నగరంలో వసూల్ అబ్బాయని, అందరూ అనుకుంటున్నారని ముందు దీనిపై సమాధానం చెప్పాలని చరిత్ర ఎప్పుడు ఓటమితోనే మొదలవుతుందని ఇక పవన్ కళ్యాణ్ గెలుపు చరిత్ర సునామీలో నీ ఓటమి చాలా దారుణంగా నా చేతిలో ఉంటుందని, 175 సీట్లలో పోటీ చేసే దమ్ముందా అనే పదేపదే ఎందుకు ప్యాంట్లు తడుపుకుంటున్నారని పవన్ కళ్యాణ్ గారిపై అనవసరపు విమర్శలు చేస్తే తప్పక తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

విజయవాడ నగర ఉపాధ్యక్షులు వెన్న శివశంకర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ రూవుల్లా పెద్దల సభకు అనర్హుడని, వారి మునిస గౌరవాన్ని తగ్గించేలా గల్లీలో తిరిగే సిల్లీ ఫెలో లా మాట్లాడుతున్నాడని, ముస్లిం మైనార్టీ భూములను కబ్జా చేస్తూ అబద్ధాలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని, తొందర్లోనే ఎమ్మెల్సీ రోహల్లా బండారం ఆధారాలతో సహా బయట పెడతామని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముబీనా, ఎన్నమనేని కృష్ణమోహన్ సహాయ కార్యదర్శి సాబింకర్. నరేష్ పాల్గొన్నారు.

## గళ్ళ సత్యనారాయణ కుటుంబానికి రూ.1,00,000ల బాండు అందజేత

**ఈతకోట, (జనస్వరం) :** రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో గళ్ళ సత్యనారాయణ (పండు) చిన్న వయసులోనే చనిపోవడం జరిగింది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంతో, ఇద్దరు చిన్నపిల్లలుతో ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలోని జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అందరూ కలిసి 1,14,500 రూపాయలు సమకూర్చి లక్ష రూపాయల పిల్లలు పేరు మీద బ్యాంక్ లో ఫిక్సిడ్ డిపాజిట్ చేసిన బాండును ఆ కుటుంబానికి కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందించారు. 14,500 రూపాయలు నగదు రూపంలో అవసరాలకు అందజేసారు. జనసేన పార్టీ వారికి అండగా ఉంటుంది అని బండారు శ్రీనివాస్ ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు యర్రంశెట్టి రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల డేవిడ్, జిల్లా కార్యదర్శులు దొంగా సుబ్బారావు (DVS), బొక్కా ఆదినారాయణ, మండల అధ్యక్షులు తోట స్వామి, రాచకొండ శ్రీనివాస్, MPTC బొరుసు సీతారత్నం, జువ్వ యేసు, మోటూరి సత్య, నంబు ప్రసాద్, బొక్కా శ్రీను తదితర మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.



## గలావల్లి గ్రామం నుంచి 100 కుటుంబాలు జనసేన పార్టీలో చేరిక



**పార్వతీపురం (జనస్వరం) :** గలావల్లి గ్రామంలో ఈ మధ్య జరుగుతున్న సంఘటనల నేపథ్యంలో జనసేన పార్టీ ఆ గ్రామ పెద్దలకు అండగా నిలబడిన విధానాన్ని మెచ్చి, పార్టీ పట్ల ఆకర్షితులై మామిడి మార్కండేయులు, గలావల్లి నారాయణరావు, వడ్డపల్లి శ్యామ్ సుందర్రావు, వడ్డపల్లి అప్పలనాయుడు, వడ్డపల్లి గైనేరు నాయుడు, ఆలుబిల్లి రామకృష్ణ, మామిడి సత్యనారాయణ తదితర 100 కుటుంబాలు బాబు పాలూరు గారు,అక్కివరపు మోహన్ రావు బంకురు పోలినాయుడు సమక్షంలో జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో రగుమండ అప్పలనాయుడు శంబాన హరిచరణ్, పాటి శ్రీనివాస్, అల్లు రమేష్, పరుచూరి రమణ, ప్రగడ కళ్యాణ్, పాలూరు వెంకటేష్, గార గౌరీ శంకర్, కిలార అనంత్, సత్యనారాయణ, వంశీ గ్రామస్తులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# నారీస్వరం

## 51 వారాలు పూర్తి చేసుకున్న "నారీ స్వరం"

2022 సంవత్సరంలో చివరి వారం ,ఇప్పటికి "నారీ స్వరం" ద్వారా పార్టీ చేపడుతున్న ప్రతీ కార్యక్రమం గురించి ప్రభుత్వ వైఫల్యాలను గురించి చిన్న పాటి విశ్లేషణలు చేస్తూ 51 వారాలు పూర్తి చేసుకున్నది. నారీ స్వరం చిన్న ఆర్టికల్స్ని చదివి ప్రోత్సాహం అందిస్తున్న జనసైనికులకు, వీర మహిళలకు మా హృదయ పూర్వక ధన్యవాదాలు. జనసేన పార్టీ అధికారిక ఖాతానుండి ఎంతో విలువైన సమాచారాన్ని ప్రెస్ నోట్స్ గా విడుదల చేస్తారు, కానీ అంత సమాచారాన్ని క్షుణ్ణంగా చదివే వారు తక్కువ ఆ విలువైన సమా చారాన్ని, పార్టీ చేపట్టే కార్యక్రమాల గురించి 400 - 420 పదాలు మించ కుండా అందరికీ సులువుగా అర్థమయ్యే రీతిలో క్లుప్తంగా అందించాలన్న ముగ్గురు వీరమహిళల ఆలోచనకు రూపం "నారీ స్వరం"

రాజకీయ తెరపై "చలనచిత్రం".. "జనవరి జాబ్(లెస్) క్యాలెం డర్ ???".. "అప్పుల ఆంధ్రప్రదేశ్".. రివర్స్ పాలన - రివర్స్ పీఆర్సీ.. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభం.. మహిళ రక్షణ ఏది ???.. సంక్షోభంలోకి మత్స్యకారుల జీవితాలు.. ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగ పర్వం.. క్రియాశీలక సభ్యత్వం - భద్రమైన భవిత వ్యం.. మహిళా దినోత్సవం.. కొత్త తరం రాజకీయ ప్రస్థానం "జనసేన".. జనసేన రాజకీయ "షణ్ముఖ వ్యూహం".. సంక్షోభంలోకి నెట్టుతున్న సంక్షేమ పథకాలు.. "విద్యుత్తు చార్జీల" బాదుడు.. రైతాంగానికి సాయం ఏది?.. విద్యార్థుల బడి బాటకు గండి - ఆంక్షల "అమ్మ ఒడి".. జనసేన "కౌలు రైతు భరోసా యాత్ర".. వైఫల్యాల బాటలో వైసీపీ ప్రభుత్వం.. వైఫల్యాల బాటలో వైసీపీ ప్రభుత్వం - 2.. ప్రజాస్వామ్యం - యువత - రాజకీయాలు.. ఓడిపోయి గెలిచిన జనసేన.. రాజకీయ ఉచ్చులో జిల్లాల విభజన.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం - ఆవశ్యకత.. అన్నదాతల పంట విరామం.. ఏపీలో మద్యపాన నిషేధం అటకెక్కినట్లే ??.. వార్తాపత్రికలు - రాజకీయాలు.. జనవాణి - జనసేన భరోసా.. నూతన విద్యా విధానం - ప్రాథమిక విద్య దూ(భా)రం.. రోడ్ల నిర్లక్ష్యత - అసమర్థ వైసీపీ ప్రభుత్వం.. ఉపయోగ పడని "కాపు నేస్తం".. మహిళా శక్తికి తార్కాణం 2వ రాష్ట్రపతి "ద్రౌపది ముర్ము" ఓటు - మన హక్కు, మన బాధ్యత.. "నా సేన కోసం నా వంతు".. జనసేనాని.. శతమానం భవతి.. రాజకీయ చదరంగంలో "రాజధాని".. ప్రజాస్వామ్యమా ?? నియంతృత్వమా ??.. పేర్లు మార్పు సమంజసమేనా ?.. "గంజాయి అడ్డా" గా ఆంధ్రప్రదేశ్.. కంచే చేనుని మెసేస్తే.. రాజు మారితే రాజధాని మారాలా ??.. ఆంధ్ర ప్రదేశ్ రాజకీయ "దూషణ" పర్వం.. మహిళా కమిషన్ కర్తవ్యాలేంటి ???.. ప్రజాస్వామ్యమా?? నిరంకుశత్వమా ???.. జగనన్న ఇల్లు - పేదలకు కన్నీళ్లు.. సంక్షోభం దిశగా ఆంధ్రప్రదేశ్.. ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న వైసీపీ.. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు - యువత పాత్ర.. వైసీపీ రంగుల రాజకీయం.. కౌలు రైతు కష్టాలు..

ఇలా ఎన్నో విషయాల పట్ల మాకు అవగాహన ఉన్నంత వరకు, రాసే క్రమంలో మేమూ మాకు తెలియని విషయాలను తెలుసుకుంటూ అందరికి అర్థమయ్యే విధంగా రాయటానికి మా వంతు ప్రయత్నం మేము చేసాము, మా ఆలోచనకు అక్షర రూపం కల్పించుకొని నారీ స్వరంగా పార్టీ బలోపేతానికి మేము చేస్తున్న మా ఈ చిన్న ప్రయత్నాన్ని ఆదరించి అభిమానించబట్టే వచ్చే వారానికి ఒక వసంతాన్ని పూర్తి చేసుకొని మొదటి వార్షికోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క జనసైనికులకు, వీర మహిళలకు ధన్యవాదాలు తెలియచేస్తూ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

- నారీస్వరం

# ప్రజా సమస్యలపై మాట్లాడితే వైసీపీ గాడిదలు.. వ్యక్తిగత విషయాలపై ఓండ్ర పెడతాయి

(మొదటిపేజీ తరువాయి)

కొన్ని కారణాలు రీత్యా 2014 కూటమి 2019లో లేదు కాబట్టి వైసీపీ గెలిచింది. అప్పటి కూటమి ఉండి ఉంటే ఒక చెక్ పాయింట్ మాదిరి ఉండేది. బలమైన ప్రతిపక్షంగా పోరాటం అయినా చేసే అవకాశం ఉండేది. అణగారిన వర్గాలకు అధికారం అంటే అప్పటికే అధికారంలో ఉన్న కులాలను తగ్గించడం కాదు. నాకు ఎల్లలు లేవు... కులం, మతం, ప్రాంతం విషయంలో నేను అతీతుడిని అని చాటిన విశ్వ నరుడు రాసిన కవి గుర్రం జాషువాని అమితంగా ఇష్ట పడే వ్యక్తిని, అయితే క్షేత్ర స్థాయి విషయాలు, వాస్తవ పరిస్థితి గురించి నిర్భయంగా మాట్లాడాలి. అందుకే కులాల గురించి మాట్లాడాల్సి వస్తోంది. ఇప్పటి వరకు అధికారానికి దూరంగా ఉన్న కులాలకు కచ్చితంగా అధికారం అందేలా చూడాలి. దాని కోసం అన్ని కులాలను కలుపుకొని వెళ్తాం. ఈ వైసీపీ గాడిదలు ఓండ్రపెడతాయి. మేము ఏదైనా ప్రజా సమస్యల మీద మాట్లాడితే వీరు వ్యక్తిగత విషయాలు మీద ఓండ్ర పెడతారు. వారం వారం వచ్చి రాజకీయాలు చేస్తాను అంటారు. నేను వారానికి ఒకసారి వచ్చి మాట్లాడితేనే మీకు అంత వణుకు పుట్టుకొస్తోంది. ఇక ప్రతిరోజు నేను మీకు కనబడితే ఎలా ఉంటుందో త్వరలోనే తేలుతుంది. చూడండి... వైసీపీ నాయకుల తాతలు, తండ్రులు అవినీతి చేసి సంపాదించిన డబ్బు నా దగ్గర లేదు. మీలా నాకు వేల కోట్ల విరాళాలు రాలేదు.. నేను కష్టించి సంపాదిస్తేనే నా పార్టీ నడుస్తుంది. అందుకే పొట్ట పోషణకు నాకు నటన తప్పదు. అది ప్రజలు గుర్తించారు.. ఈ వైసీపీ గాడిదలకి అర్థం కావడం లేదు.

**థానోస్ చెప్పినట్లు ఇది వర్ణ యుద్ధమే**

వైసీపీ నాయకుడు థానోస్ చెప్పినట్లు వచ్చే ఎన్నికలు కుల యుద్ధం కాదు... క్లాస్ (వర్గ) యుద్ధం అన్నారు. ఇది నిజమే... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంతులేని అవినీతికి పాల్పడిన వైసీపీ వర్గానికి, ఏ అధికారం లేకున్నా బాధిత రైతుల పక్షాన నిలబడి వారికి ఆలంబనగా ఉన్న జనసేన వర్గానికి ఇది పోరాటం. మీరు చెప్పినట్లు... మీ అవినీతికి మా అలంబనకు జరిగే పోరాటం. దానికి జనసేన పార్టీ సిద్ధంగా ఉంది. ఇప్పటివరకు మీరు చేసిన అవినీతి చాలు... అని సీఎం మంత్రులకు చెప్పడం, అవినీతికి హాలీడ్ ప్రకటించడం మీకే చెల్లింది. ఇప్పటి వరకు దోచుకుతిన్నది దాలు అనుకోవడం కరప్షన్ హాలిడే ప్రకటించడం చాలా సంతోషం.

**బీసీలకు భోజనాలు పెట్టడమే సాధికారికతా?**

నేను తూర్పు కాపులతో సమావేశం కాగానే వీళ్లకు బీసీల గర్జన గుర్తు వచ్చింది. బీసీల సాధికారత కోసం వైసీపీ నాయకులు మాట్లాడే విషయాలు ఏంటి అంటే... బీసీలకు చేపల వేపుడు పెట్టాం.. మటన్ బిర్యానీ చేసాం.. రొయ్యలపై పెడుతున్నాం అని చెప్తున్నారు. సాధికరిత అంటే బీసీ వసతి గృహల్లో మెరుగైన పోషకాహారం పెట్టండి. పిల్లలకు మంచి ఆహారం ఇవ్వండి. బీసీ విద్యార్థులకు ఉపకార వేతనాలు వర్గాల ఇవ్వండి.. వారికి ఫీజు రియింబర్సుమెంట్ సకాలంలో అందేలా చూడండి. అప్పుడు మేము మీకు చక్కగా సహకరిస్తాం. మీకు ఎప్పుడు. ఇతరులు అంటే విపరీతమైన చిన్న చూపు. వీళ్ళు బిర్యానీలకు అమ్ముడుపోతారు.. వీళ్లకు మంచి ఫిష్ పై పెడితే చాలు అనుకునే మనస్తత్వం. అసలు బీసీలకు మీరు చేసిన మేలు ఏంటి? ఎంత మందికి మీరు ఉద్యోగాలు ఇచ్చారు..? ఎంత మందిని పారిశ్రామికవేత్తలు చేశారు..? ఎందరికి ఆర్థిక భరోసా ఇచ్చారు.. ఆ లెక్కలు చెప్పండి. బీసీ కులాలను అడ్డం పెట్టుకుని కొందరు నాయకులు ఎదుగుతున్నారు. తప్పితే, కులం వెనుకపడుతోంది. అలాగే కాపులు, ముస్లింలు సైతం వెనుకబడ్డారు. వారిని ఎలా ముందుకు తీసుకువెళ్లాలో ఆలోచించండి.

**వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వం అన్న దానికి కట్టుబడి ఉన్నాం..**

రాజకీయాల్లో దామాషా పద్ధతి లేదు. దీంతో అణగారిన వర్గాల ఓట్లు పూర్తిగా చీలిపోయి ప్రజల ఆస్తులు దోపిడీ చేసి ప్రభుత్వాలు వస్తున్నాయి. ఇలాంటి కులాలన్నింటినీ కలిపి, ప్రభుత్వ వ్యతిరేక ఓటు పొల్లు పోకుండా చేయడమే లక్ష్యం. ఈ పద్ధతిలో నన్ను ముఖ్యమంత్రిని చేస్తారా చేయరా.. అనేది ప్రజలు నిర్ణయిస్తారు. కచ్చితంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా, మళ్లీ ఈ ప్రభుత్వం రాకుండా చూసే బాధ్యత. తీసుకుంటాం. ఇదే ప్రభుత్వం మళ్ళీ కనుక వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రక్షించడం దేవుడు తరం కూడా కాదు అన్నదే నా బాధ. రాష్ట్రం పూర్తిగా అంధకారంలోకి వెళ్ళిపోతుంది. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో వైసీపీ రాకుండా చూసి బాధ్యతను తీసుకుంటాం.

**అంబటి... కాపుల గుండెలపై కుంపటి**

రైతులకు ఈ ప్రభుత్వం సహాయం అందించదు. రూ. 7 లక్షలు వచ్చే రైతులు వద్దకు వెళ్లి దానిలో రెండు లక్షలు ఇవ్వాలని అవినీతి చేసే వారిని ఏమనాలి..? శవాల మీద పిలాలు ఏరుకునే విధంగా ఉంది అధికార ఎమ్మెల్యే తీరు, అంబటి రాంబాబుపైన నాకు వ్యక్తిగత ద్వేషం. లేదు. చేసే అవినీతి పనులు, తీరు మీదనే కోపం. అంబటి రాంబాబు ముందు పోలవరం పూర్తి చేయడంపై దృష్టి సారించాలి. కీలకమైన శాఖ బాధ్యతలు ఏమున్నాయో తెలుసుకోవాలి. ఈ వ్యక్తి కాపులు గురించి మాట్లాడుతాడు. నన్ను తట్టడానికి ముందుకు వస్తాడు. అంబటి కాపుల గుండెలపై కుంపటిలా తయారయ్యాడు. గత ఎన్నికల్లో ఇది సత్తెనపల్లిలో రాజుపాలెం అనే గ్రామంలో ఆ గాజు గ్లాసు నా గుండెల్లో బాకులా గుచ్చుకుంటుంది అన్నారు... కచ్చితంగా ఈసారి గాజు గ్లాసు గునపంలా దిగబడుతుంది.

**ప్రతి పైసా లెక్క చెపుతాం**

నా సొంత డబ్బునే ప్రజల కోసం ఖర్చు పెట్టి వ్యక్తిని. ఎదుట మనిషి కష్టాల్లో ఉన్నట్లు కనిపిస్తే వెంటనే ఆదుకోవాలి అన్న స్పృహ ఉన్న మనిషిని, అలాంటి మాకు రాష్ట్ర ఖజానా అప్పగిస్తే దాన్ని ఎంత జాగ్రత్తగా నిర్వహిస్తామో మీరే చూస్తారు. ఖజానాలోని ప్రతి పైసాకు ప్రజలకు లెక్క చెబుతాం. ప్రతి విషయం మీద కచ్చితంగా జనసేన ప్రభుత్వంలో శ్వేతపత్రం విడుదల చేస్తాం. ప్రజల ఆస్తులకు రక్షకులుగా నిలబడతాం. ప్రభుత్వంలో జరిగే ప్రతి విషయాన్ని పారదర్శకంగా ప్రజలకు తెలియజేస్తాం. ఏ చిన్న తప్పు జరిగిన నన్ను చొక్కా పట్టుకొని నిలదీసి హక్కును మీకు కల్పిస్తాం. నిత్యం ప్రజల్లోనే ఉంటూ వారి ఆస్తులకు భద్రతకు పూర్తి బాధ్యతను మేము తీసుకుంటాం. రాష్ట్రంలో జరిగే ప్రతి : విషయం మీద ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించే బాధ్యత మా ప్రభుత్వంలో తీసుకుంటాం.

**ఉద్యోగార్థులకు వయోపరిమితి మేం పెంచుతాం.**

వైసీపీ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ మీద మాట తప్పింది, ఇప్పుడు పోలీసు ఉద్యోగాలు సుమారు మూడున్నర సంవత్సరాల తర్వాత తీశారు. దీనికి ఎప్పటినుంచో సన్నద్ధమవుతున్న యువత వయసు దాటిపోయి ఇప్పుడు ఇబ్బందిపడుతున్నారు. వారి భవిష్యత్తుకు ఎవరు సమాధానం చెబుతారు. మీరు పూర్తిస్థాయిలో మాట తప్పి జాబ్ క్యాలెండర్ను పూర్తిగా పక్కన పెట్టారు కాబట్టి... కచ్చితంగా ఇప్పుడు. ప్రకటించిన ఉద్యోగాల్లో వయోపరిమితిపై యువత కోరుతున్న సడలింపు ఇవ్వాలి. ఇప్పుడు తీసే ప్రతి ఉద్యోగం పైన వయో సడలింపు కచ్చితంగా చేయాలి. అలా చేయకుంటే కచ్చితంగా కొత్త ప్రభుత్వంలో యువతకు తగిన విధంగా న్యాయం చేస్తాం. ఉద్యోగాల్లో వయో సడలింపు తీసుకువచ్చే బాధ్యత వచ్చే జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. బెదిరించే నాయకులు ఉంటే ఎదిరించే యువతరం ఉండాలి ఇది ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోండి. యువతరం శక్తి చాలా గొప్పది. మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. మిమ్మల్ని నేను రెచ్చగొట్టను. కానీ ఏదో ఒక రోజు పిలుపునిస్తాను., ఒక ఉప్పెనలా ఈ ప్రభుత్వం తీరు నిరసించే రోజు వస్తుంది. యువత నుంచి కొత్త యువ నాయకత్వం రావాలి. వైసీపీ నాయకులు కేవలం వచ్చే ఎన్నికల కోసం ఆలోచిస్తున్నారు నా ఆలోచన అంతా భవిష్యత్తు తరాల కోసం ఉంటుంది. నాకు ఏ పార్టీ మీద కానీ ఏ వ్యక్తి మీద కానీ ప్రేమ ఉండదు ద్వేషం ఉండదు... నాది కేవలం ప్రజా బాట, ప్రజలకు ఏది అవసరమో దాని గురించి మాత్రమే పోరాడుతాను. ఒకవేళ నాకు ప్రజల కోసం మాటిచ్చి తప్పిన వారితో కచ్చితంగా గొడవ పడతాను. అలాగే ప్రజల కోసం. మంచి చేసి వారిని ప్రేమిస్తాను. గతంలో తెలుగుదేశం పార్టీతోనే పోట్లాడినవాడిని. నాకు ఇతర ఎలాంటి అవసరాలు, ఆశలు లేవు. కేవలం ఈ ప్రజా సమూహానికి ఏదైనా చేయాలి... నేను నడిచిన ఈ నేలకు నా సమాజానికి ఇంకా ఏదో మంచి చేయాలి అన్నదే నా అభిలాష, నా, ఒక్కడి కష్టం వల్ల కేవలం కొద్ది మందికి మాత్రమే సహాయం చేయగలుగుతున్నాను.. అదే అధికార పీఠం జనసిన పార్టీకి ఇస్తే కొన్ని కోట్లాది మందికి ప్రజాధనం ఎలా ఉపయోగపడాలో అలా ఉపయోగం అయ్యేలా చూస్తాను.

**నా వ్యూహం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసమే**

నేను ఎవరికీ కొమ్ము కాయవలసిన అవసరం లేదు. దేనినో ఆశించి రాజకీయాలను వాడుకోవాల్సిన అవసరం అంతకన్నా లేదు. నా ఆలోచన, నా వ్యూహం అన్ని ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసమే. ప్రజలందరూ నిబంధనలు పాటించాలని నీతులు చెప్పే రాజకీయ నాయకులు వాటిని ఏమాత్రం పాటించకుండా అవినీతి డబ్బు జేబులో వేసుకుంటున్నారు. యువతలో అంతులేని భాధ ఉంది. సమర్థవంతమైన పాటన వ్యవస్థ ఉంటేనే యువత వేదనను తీర్చే అవకాశం ఉంటుంది. కౌలు రైతులకు ముఖ్యంగా జనసేన ప్రభుత్వంలో పూర్తిస్థాయి అండగా ఉంటాం. మాకు అన్నం పెట్టిన అన్నదాతను ఏమాత్రం విస్మరించం. పటిష్టమైన ప్రభుత్వ పాలసీ విధానాలను రైతుల కోసం తీసుకువస్తాం.

**మాచర్ల లాంటి హింస రాబోయే రోజుల్లో మరింత ఉంటుంది.**

వచ్చే ఎన్నికల్లో అధికారం దూరం అవుతుంది అని వైసీపీ నాయకులకు తెలుసు. దీనికోసం వైసీపీ నాయకులు చేయడానికి ఘోరాలు ఇంకా చాలా చేస్తారు. మాచర్ల లాంటి ఘటనలు చాలా జరుగుతాయి. కార్యాలయాలపై దాడులు చేసి, దహనాలు చేస్తారు. వైసీపీని ఓటమి భయం వెంటాడుతోంది. కచ్చితంగా జనసిన నాయకులు బలంగా పోరాడాలి. భయపడకుండా ముందుకు వెళ్లాలి. ప్రజాక్షేత్రంలో నిలబడండి. నా మీద బాకీ పడి రక్తం చిందించడానికైనా, జైలులో కూర్చోవడానికి అయినా సిద్ధంగా ఉన్నాను. నా సినిమాలు ఆపేసుకున్న ఆఫీసుకోండి.. నన్ను మీ బెదిరింపులు ఏమి చేయలేవు. నేను బంతి లాంటి వాడిని ఎంత కొడితే అంత బలంగా పైకి లేస్తా, జనసేన పార్టీని అధికారంలోకి తెచ్చే: బాధ్యత నేను తీసుకుంటాను. రాజకీయ వ్యూహం నాకు వదిలేయండి. దశాబ్దం నుంచి నా కష్టంతోనే పార్టీ నడుపుతున్నాను. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఎన్నికల వ్యూహం నాకు వదిలేయండి. జనసేన పార్టీని ముందుండి అధికారం దిశగా నడిపించే బాధ్యత నేను తీసుకుంటాను. నన్ను నమ్మండి, వారాహి మీద ఆంధ్రప్రదేశ్ రోడ్లమీద తిరుగుతాను.. ఎన్నికల క్యాంపెయిన్ చేస్తాను ఎవరు ఆపుతారో చూద్దాం" అన్నారు.

# నిజాయతీ... మానవత్వం లేని ప్రభుత్వం ఇదీ

(మొదటిపేజీ తరువాయి)

"రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు ఉమ్మడి అనంతపురం, పశ్చిమ గోదావరి, కర్నూలు, ప్రకాశం, తూర్పుగోదావరి, కడప జిల్లాలో కౌలు రైతు భరోసా యాత్రను విజయవంతంగా నిర్వహించాం. ఆత్మహత్యలకు పాల్పడ్డ కౌలు రైతు కుటుంబాలకు భరోసా నింపాం. కౌలు రైతుల ఆత్మహత్యల గురించి తెలిసిన వెంటనే సమాజంలో బాధ్యత గల వ్యక్తిగా స్పందించిన పవన్ కళ్యాణ్... తన సొంత నిధులు రూ.5 కోట్లు విరాళంగా ఇచ్చారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క గుంటూరు జిల్లాలోనే 280 మందికి పైగా కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ కాదు కదా.... స్థానిక ప్రజా ప్రతినిధులు ఎవరూ బాధిత కుటుంబాలను పరామర్శించిన దాఖలాలు లేవు. ప్రభుత్వం ఇస్తామన్న నష్టపరిహారం రూ.7 లక్షల కూడా వైసీపీ సానుభూతిపరులకే ఇచ్చారు తప్ప మిగిలిన రైతు కుటుంబాలను గాలికొదిలేశారు.

**ఫోటోలు కోసం కాదు... భరోసా నింపడానికే వచ్చాం సజ్జల**

ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణా రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. పవన్ కళ్యాణ్ ఫొటోల కోసమే కౌలు రైతు భరోసా యాత్ర చేస్తున్నారని మాట్లాడుతున్నారు. అయ్యా సజ్జల... పవన్ కళ్యాణ్ ఫొటోలే దిగాలనుకుంటే చాలా మంది క్యూలో ఉంటారు. అన్నం పెట్టి అన్నదాతలకు అండగా నిలబడాలని, వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సదుద్దేశంతో ఆయన సొంత నిధులను వెచ్చించి కౌలు రైతు భరోసా యాత్ర చేస్తున్నారు. జనసేన పార్టీ ఆర్థిక సాయం చేస్తున్న చాలా మంది అసలు కౌలు రౌతులే కాదని కొంత మంది వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు. వాళ్లందరికీ చాలెంజ్ చేస్తున్నాం. మీకు దమ్ముంటే ఇక్కడికి వచ్చి చెక్ చేసుకోవచ్చు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 281 మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు మా దృష్టికి వచ్చింది. వాళ్లందరికీ పార్టీ తరపున సాయం చేయాలని నిర్ణయించుకున్నాం. అయితే జనసేన సభకు రాకుండా కొంతమంది వైసీపీ నాయకులు వాళ్లను బెదిరించారు. సభకు వెళ్తే ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం నిలిపివేస్తామని భయపెట్టారు. అయి నా వాళ్ల బెదిరింపులకు భయపడకుండా దాదాపు 210 కుటుంబాలు ఈ సభకు వచ్చారు. ఇక్కడి వచ్చిన చాలా మంది బాధితులు స్థానిక నాయకులు, తహసీల్దార్, కలెక్టర్ చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయిన వాళ్లే. నిజాయతీగా పాలించడం, రైతులకు అండగా నిలబడటం ఈ ప్రభుత్వానికి చేతకాదు. మాండూస్ తుపాను వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయి ఉంటే, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. పది రోజులైనా ఇప్పటి వరకు రైతులకు తక్షణ సాయం అందించలేదు" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బొలిశెట్టి సత్య, పెదపూడి విజయ్ కుమార్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర రావు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, పార్టీ నాయకులు చిల్లపల్లి శ్రీనివాస్, పోతిన మహేష్, సయ్యద్ జిలానీ, సుబ్కమాల్, బేతపూడి విజయ్ శేఖర్, అమ్మిశెట్టి వాసు, నేరెళ్ళ సురేష్, బండారు రవికాంత్, బోని పార్వతి నాయుడు, బండ్రిడ్డి రామకృష్ణ, మను క్రాంత్ రెడ్డి, డా.గౌతమ్, వీరవల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

**పార్టీలో చేరిన శ్రీ బొర్రా అప్పారావు**

సత్తెనపల్లికి చెందిన నాయకుడు బొర్రా వెంకట అప్పారావు జనసేన పార్టీలో చేరారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.

## జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ పోస్టర్ ను ఆవిష్కరించిన భీమిలి జనసేన ఇంచార్జ్ సందీప్ పంచకర్ల

**భీమిలి (జనస్వరం) :** భీమిలి, "జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ %--% ప్రపంచ ఎన్నారై కలయిక" జనసేన పార్టీ సింబల్ గాజు గ్లాసును మరియు జనసేన అధినేత చేస్తున్నటువంటి కార్యక్రమాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా పైలట్ ప్రాజెక్ట్గా జనసేన సింబల్ గాజు గ్లాసుతో కూడిన 15000 పోస్టర్లను ప్రచురించి కొన్ని నియోజకవర్గాలకు పంపిణీ చేయడానికి కార్యాచరణ సిద్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గాల ఇంచార్జుల చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించే కార్యక్రమంలో భాగంగా భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సందీప్ పంచకర్ల రైతు దినోత్సవం రోజున రైతులకు స్వీట్ లు పంచడంతో పాటూ రైతులతో కలిసి "జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ - ప్రపంచ ఎన్నారై కలయిక" రూపొందించిన రైతు భరోసా యాత్ర పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



# నెల్లూరు జిల్లా జనసేన ఆధ్వర్యంలో ఓట్ ఫర్ రైట్ లీడర్ నెల్లూరు యువసేన మీట్



**నెల్లూరు (జనస్వరం) :** జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో మంచి నాయకుడు ఎన్నుకోవడం ఎన్నుకోవలసిన ఆవశ్యకతను ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ RTC వద్ద గల ఏనుగు సుందర రామిరెడ్డి కళ్యాణమండపం రోటరీ క్లబ్ రూమ్ నందు ఓట్ ఫర్ రైట్ లీడర్ అనే అంశంపై జనసేన పార్టీ తరపున యువసేన మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఓటు హక్కు కలిగిన వందలాది మంది యువత పాల్గొని మరి మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు వందమంది బుద్ధి బలశాలురైన యువకులను ఇవ్వండి. మీకు సుందర మహోన్నతమైన, పటిష్టమైన సమసమాజ రాజ్యాన్ని మీకి స్తాను", వివేకానందుడు ఆశించిన సమసమాజం కొరకు అని ప్రపంచానికి స్ఫూర్తినిచ్చిన వివేకానందు ని ఆదర్శంతో యువత సాగాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని ఒకవేళ ఇప్పటికీ ఓటు నమోదు చేయించుకోకపోతే నమోదు చేసుకోవాల్సిందిగా కోరుతూ మీ ఓటు తో సమాజాన్ని ప్రభావితం మంచి నాయకున్ని ఎన్నుకోవడం ద్వారా దేశ అభివృద్ధికి పాటుపడవచ్చు అని తెలిపారు. అడ్డగోలుగా రాష్ట్రం విభజింపబడింది, ఉపాధి కోసం యువత రాష్ట్రాలు,దేశాలు దాటి పోవాల్సి వస్తుంది. ఏ కంపెనీ కూడా రాష్ట్రం వైపు చూసే పరిస్థితి లేదు. నా ఒక్క ఓటు తోనే సమాజం మారిపోతుందా అనే దిశగా కాకుండా నా ఓటుతో సమాజం మారుతుంది అనే దిశగా మీరు ఆలోచించాలని కోరారు. సరైన ప్రణాళికలు లేక అభివృద్ధి కుంటుపడింది, ఉద్యోగస్తులు జీతాలు ఇవ్వలేకపోతున్నారు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోతున్నారు. వ్యాపారస్తుల తోపాటు అనేక రంగాలకు చెందిన వారు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు. పెట్రోల్ డీజిల్ ఇతర రాష్ట్రాల కంటే మన దగ్గర రేట్లు ఎక్కువగా ఉండే పరిస్థితి, మంచినీరు, వైద్యం, రోడ్లు వంటి కనీసం మౌలిక వసతులు కూడా అనేక ప్రాంతాల్లో అందే పరిస్థితి లేదు. దీనికంతటికీ రాజ్యాధికారం కొన్ని కుటుంబాలకి అంకితం అవడం. ప్రత్యామ్నాయం ఉన్నప్పుడు కచ్చితంగా దానిని ఒకసారి ప్రయత్నించి చూడాల్సిన పరిస్థితి ఉంది. కుటుంబ పాలన అంతమొందించండి. ప్రజలను అడ్డం పెట్టుకొని కోట్లు సొంతగా సంపాదించుకునే నాయకులను గాక సొంత సంపాదన నుంచి ప్రజలకు ప్రజల సంక్షేమానికి డబ్బు ఖర్చు పెట్టే ఖర్చు పెడుతున్న నాయకుల్ని ఎన్నుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాలను కాంక్షించి సమాజ శ్రేయస్సు పాటుపడే పవన్ కళ్యాణ్ లాంటి వారికి అవకాశం ఇవ్వండని మీ చుట్టూ ఉన్నవారికి తరపున తెలపండి. అధికారం లేకపోయినా సొంత నిధుల నుంచి ఎంతోమందికి ఆర్థికంగా సహాయం చేసి సమస్య అంటే ముందుకు వచ్చే గొప్ప దేశభక్తి కలిగిన నాయకుడిని పవన్ కళ్యాణ్‌కి ఒకసారి అవకాశం ఇవ్వండి. కలలు కను ,కలలు కనులు వర్తమానాన్ని ద్వేషించే వరకు కలలు కను నీ కలలను తొక్కుతూ నడుస్తున్న కాళ్లని ఖండించే వరకు కలలు కను.. ఒక దేశ సంపద నదులు కాదు ఖనిజాలు కాదు అరణ్యాలు కాదు కలల ఖనిజాల తో చేసిన ఈ యువత. దేశ భవిష్యత్తు కి నావికులు యువత.. అన్న గుంటూరు శేషేంద్ర శర్మ.. అంటూ యువత నుద్దేశించి మహనుభావుల సూక్తులతో ప్రసంగం ముగించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌తో పూసల మల్లేశ్వర రావు, ప్రశాంత్ గౌడ్, వెకట్, శివ, కంథర్, అమీన్, అలేక్, షాజహాన్, ఇంతియాజ్, రాజా, సుబ్బు, కృష్ణవేణి, సుజాత, రాధిక జనసేన యువత పాల్గొన్నారు.

# జనసైనికులను బెదిరించినా, అక్రమ కేసులు బనాయించాలని చూసినా సహించేది లేదు

**నెల్లూరు (జనస్వరం) :** విశాఖ ముఖ్య నాయకుడు ముక్కా శ్రీనివాస్ తిరుపతి ప్రయాణంలో భాగంగా ఆదివారం సాయంత్రం సంతపేట, నెల్లూరు సిటీ నందు పవన్ కళ్యాణ్‌కి రైతు భరోసా యాత్రకు తమ వంతు సహాయం అందజేసిన చిన్నారులనూ, జనసేన కార్యకర్త సుబ్బును అభినందించేందుకు వారి నివాసంలో కలిసారు. ఈ సందర్భంగా ఆహ్వానం మేరకు గునుకుల కిషోర్ నెల్లూరు సిటీ జన సైనికులతో వారిని నెల్లూరుకు స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో వైసీపీ నాయకుల ఆగడాలకు కాలం చెల్లిందనీ, జనసైనికులను బెదిరించినా అక్రమ కేసులు బనాయించాలని చూసినా సహించేది లేదనీ రానున్నది జనసేన ప్రభుత్వం అని కేసులకు భయపడే పరిస్థితి లేదని పవన్ కళ్యాణ్ గారు ఎవరిని ఆవేశ పడవద్దు,కొంత తగ్గి ఉండమని ఆదేశాల మేరకే మేము చాలా నియంత్రణ తో వ్యవహరిస్తున్నామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైసీపీ నాయకులకు రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా నాయకులు గునుకుల కిషోర్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్తలను కార్యకర్తలతో కలిసిపోయే తమ జనసేన నాయకులను గెలిపిస్తే రానున్న రోజులతో



ప్రజల సంక్షేమానికి పాటుపడతారని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బాటలో ప్రయాణిస్తున్న జనసేన నాయకులందరూ సామాజిక బాధ్యత కలవాలని సమసమాజ స్థాపనకు ఒక్కసారి పవన్ కళ్యాణ్‌కి అవకాశం ఇచ్చి గాజు గ్లాసుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం స్థానిక జనసైనికులతో గాజు గ్లాస్‌తో టీ సేవించి కార్యకర్తలను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు ముక్కా శ్రీనివాస్, గునుకుల కిషోర్, సుబ్బు, ప్రశాంత్ గౌడ్, కంథర్, అలేఖ్, అమీన్, హరి తదితరులు పాల్గొన్నారు.

# జనసైనుకుడినై పనిచేస్తా : జనసేన నాయకులు గురాన అయ్యలు

**విజయనగరం (జనస్వరం) :** ప్రముఖ యువనాయకుడు, వ్యాపార వేత్త, సంఘసేవకుడు గురాన అయ్యలు ఆదివారం నాడు మంగళగిరిలో పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలోచేరి,సోమవారం ఉదయం విజయనగరం కు చేరుకున్నారు. ఈ సందర్భంగా గురాన ఆయ్యలు విజయనగరం, వి.టి. అగ్రహారం వై జంక్షన్ కూడలికి రాగానే భారీగా చేరుకున్న జనసేన నాయకులు,జనసైనుకులు,వీర మహిళలు, హారతులు సమర్పించి, పూలమాలలతో సత్కరించి భారీగా స్వాగతం పలికారు. అక్కడే ఉన్న హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, జనసైనులులు, నాయకులు, అభిమానులు అయ్యలును జనసేన ప్రచార రథంపై ర్యాలీగా వై జంక్షన్ నుండి ఎత్తు బ్రిడ్జి మీదుగా..వయా రైల్వే స్టేషన్,ఎన్.సి.ఎస్.రోడ్ మీదుగా, కన్యకా పరమేశ్వరీ కోవెల, వయా గంటస్తంభం,శ్రీ పైడితల్లి అమ్మవారి కోవెలవద్దకు రాగానే పైడితల్లి అమ్మవారి కోవెలలో సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోవెల ప్రధాన అర్చకులు సంప్రదాయ పద్ధతిలో తీర్థప్రాసాదాలతో ఆశీర్వదించారు. అనంతరం కోట మీదుగా అంబేత్కర్ జంక్షన్ వద్దకు రాగానే అంబేత్కర్ విగ్రహానికి పూలమాలలు



వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి అర్.టి.సి. కాంప్లెక్స్ వద్దనున్న శ్రీ గురాన అయ్యలు హెూటల్ జి.ఎస్.అర్. ఇంటర్నేషనల్ వద్ద ర్యాలీ ముగిసింది. ర్యాలీలో ప్రతీ కూడళ్లలో అడుగడుగునా హారతులు సమర్పించి పూలమాలలతో సత్కరించి అభిమానులంతా పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి, గురాన అయ్యలు నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేస్తూ గురాన ఆయ్యలుపై తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**తల్లి ఆశీస్సులు :** ర్యాలీలో భాగంగా కన్యకాపరమేశ్వరీ రహదారిలో అయ్యలు స్థానికప్రాంతమైన మంగలవీధికు వచ్చేసరికి తన తల్లి గురాన అప్పల నర్సమ్మ, వారి కుటుంసభ్యులు అయ్యలుకు స్వాగతం పలకడానికి రాగా, వెను వెంటనే ప్రచారరథం దిగి తల్లి కాళ్ళకు నమస్కరించి ఆశీస్సులు పొందారు. ర్యాలీ ముగిసిన అనంతరం ముగింపు కార్య క్రమంలో భాగంగా హెూటల్ జి.ఎస్.అర్. ఇంట ర్నేషనల్‌లో అయ్యలు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు గురాన అయ్యలు మాట్లాడుతూ జనహితమే జన సేన మతమని, రాష్ట్రంలో ప్రజలు బాగుండాలని, తన బంగారంలాంటి భవిష్యత్తును త్యాగం చేసి, తన కష్టార్జితాన్ని పేదలకు,ప్రజలకు సహాయం చేస్తున్న నిస్వార్థ పరులు పవన్ కళ్యాణ్ అని, ముందునుండి ఓ అభిమానిగా ఆయన భావజాలాన్ని తెలిసిన వాడినని, పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ముందునుండి పార్టీలో పనిచేస్తున్న వారితో కలుపుకొని జెండా మోస్తూ జనసైనుకుడుగా పార్టీ బలోపేతానికి పని చేస్తూ, ప్రజా సమస్యలపై దృష్టి సాధిస్తానని వెల్లడించారు. సుమారు ఐదువందల దిచక్ర వాహనాలు, ఇరువై కార్లతో భారీగా సాగిన ఈ ర్యాలీలో భారీగా జనసైనుకులు, వీరమహిళలు, విజయనగరం జిల్లా మండల అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జనసైనికుడి కుటుంబానికి రూ.40,000లు ఆర్థిక సహాయం



**కొత్తపేట, (జనస్వరం) :** కొత్తపేట మండలం గొలకోటి వారిపాలెంకు చెందిన ఇంటి శివ (జనసైనికుడు) ఇటీవలే చిన్న వయసులోనే అనారోగ్యంతో కాలం చేయడం, వారి ఇద్దరూ చిన్నపిల్లలతో కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో జనసేనపార్టీ తరపున ఇంటి శివ కుటుంబాన్ని తమ వంతు సహాయాన్ని అందించి ఆదుకోవాలి అన్న ఆలోచనతో గ్రామంలోని నాయకులు, కార్యకర్తలుతో పాటు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ కూడా నగదు సమీకరించి ఈ రోజు వారికి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. వారికి జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది అని బండారు శ్రీనివాస్ గారు ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లకోటి వారిపాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, కొత్తపేట మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న తవిటిరాజుకు ఆర్థిక సహాయం



**పార్వతీపురం (జనస్వరం) :** బలిజిపేట మండలం, వెంగాపురం గ్రామస్తుడు బూడుమూరు తవిటిరాజు గత కొద్ది రోజులుగా రెండు కిడ్నీలు ఫెయిలయ్యి తీవ్ర అనారోగ్యానికి గురి చెందారు. తన పేదరికం ఒక వైపు, ఇద్దరు చంటి పిల్లలు ఒక వైపు, తన అనారోగ్యం మరోవైపు ఆ కుటుంబాన్ని మానసికంగా చాలా చిదిమేస్తుంది. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరి మరియు పార్వతీపురం నియోజకవర్గ నాయకులు అక్కివరపు మోహన్ రావు ఆ కుటుంబానికి 5000 తక్షణ సాయం అందిస్తూనే మీకు మరింత చేదోడుగా మన జనసేన పార్టీ తరపున నిలబడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బలిజిపేట మండల అధ్యక్షులు బంకురు పోలినాయుడు, రగుమండ అప్పల నాయుడు, శంబాన హరిచరణ్, శివ, ప్రగడ కళ్యాణ్, అల్లు రమేష్, ఆది, పాలూరు వెంకటేష్, త్రినాథ్, గార గౌరీ శంకర్, సత్య తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ధాటికి వైసీపీ గాడిదలు మూలుగుతున్నాయి కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 217వ రోజున 15వ డివిజన్ బాలాజీనగర్ పాలబూత్ సెంటర్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజా సమస్యల అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్టంలో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు సాయం చేయాల్సిన ప్రభుత్వం చేతులెత్తేస్తే పవన్ కళ్యాణ్ గారు బాధ్యత తీసుకుని తన స్వంత నిధులతో 3వేల కుటుంబాలకు తలా లక్ష రూపాయల సాయం చేస్తున్నారన్నారు. ఇది ఓర్వలేని వైసీపీ మంత్రులు, నాయకులు పవన్ కళ్యాణ్‌పై పడి ఏడుస్తున్నారని, నిన్నటి సభలో పవన్ కళ్యాణ్ గాడిదలు అనగానే గాడిదల కంటే ముందు వైసీపీలోని వారే తమను తాము గాడిదలుగా భావించుకుని ఓండ్ర పెడుతూ మూలుగుతున్నారని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ వారాహి రథం పై త్వరలో చేపట్టనున్న యాత్ర గురించి వైసీపీ ప్రభుత్వంలో ఇప్పటినుండే గుబులు మొదలైందని, ఏది ఏమైనా గాని పవనన్నని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే చూస్తూ ఊరుకోమని కేతంరెడ్డి వినోద్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే - దేశ శ్రేయస్సు

**డా.రవికుమార్ మిడతాన**



**విజయనగరం (జనస్వరం) :** జనసేన పార్టీ సీనియర్ నాయకులు డా.రవి కుమార్ మిడతాన ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా మండలంలో పలు గ్రామాల్లో నేరుగా రైతులను కలిసి, రైతులకి పవన్ కళ్యాణ్ ఏ విధమైన సహాయ సహకారాలు చేస్తున్నారో, రైతులకు వివరించడం జరిగింది. అలాగే రాష్ట్రంలో 3000 మంది కౌలు రైతులు ఆత్మ హత్య చేసుకుని చనిపోతే, పవన్ కళ్యాణ్ గారు కుటుంబానికి లక్ష చొప్పున ఆర్థిక సహాయం చేశారని తెలియజేయడం జరిగింది. అలాగే ఈనెల 23వ తారీఖున జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతుని సన్మానించుకునే కార్య క్రమాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు రైతులు చేతుల మీదగా జాతీయ రైతు దినోత్సవం పోస్టర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మండల నాయకులు పిట్ట బాలు, రాంబాబు చౌదువాడ,చిన్ని కృష్ణ, పొట్నూరు చంటి, కిలా బాలాజీ, గుద్దుల ఈశ్వరరావు, సుంకరి కోటి, కోరాడ గణేష్, కే దాసు, పడాల శివకుమార్, పైడ్రాజు, అప్పన్న దొర, నాగిరెడ్డి కాళీ, సత్తిబాబు రుద్ర, పసుమర్తి సాయి, నాగు బిల్లి శంకర్రావు, దాట్ల గంగరాజు, గారి గౌర్నాయుడు, పిట్ట రఘు, వారబోయిన గంగరాజు జన సైనికులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ మనోగతం పుస్తకం ఆవిష్కరణ



**గజపతినగరం (జనస్వరం) :** నియోజకవర్గ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు డా.రవికుమార్ మిడతాన అధ్యక్షతన ఈరోజు గంట్యాడ మండలంలో పిట్ట బాలు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ మనోగతం పుస్తకాన్ని జనసేన నాయకులతో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాంబాబు చౌదువాడ, చిన్ని కృష్ణ, పొట్నూరు చంటి, కిలా బాలాజీ, గుద్దుల ఈశ్వరరావు, సుంకరి కోటి, కోరాడ గణేష్, కేదాసు, పడాల శివకుమార్, పైడ్రాజు, అప్పన్న దొర, నాగిరెడ్డి కాళీ, సత్తిబాబు రుద్ర, పసుమర్తి సాయి, నాగు బిల్లి శంకర్రావు, దాట్ల గంగరాజు, గారి గౌర్నాయుడు, పిట్ట రఘు, వారబోయిన గంగరాజు జన సైనికులు పాల్గొన్నారు.

## కృంగిపోయిన గుండ్లకమ్మ బ్రిడ్జిని పరిశీలించిన మార్కాపురం జనసేన నాయకులు

**మార్కాపురం, (జనస్వరం) :** ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం బొడిచెర్ల గ్రామ సమీపంలో ప్రవహిస్తున్న గుండ్లకమ్మ నది యొక్క కృంగిపోయిన బ్రిడ్జిని మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ఈ బ్రిడ్జి మీదుగా ఎంతో మంది ప్రయాణం చేస్తూ ఉన్నందున ప్రభుత్వము ఈ విషయాన్ని గమనించి తక్షణమే ఈ బ్రిడ్జి పునర్నిర్మాణం పట్ల కార్యచరణ చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ షాధిక్, జిల్లా కార్యదర్శి తిరుమలశెట్టి వీరయ్య, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, పిన్నెబోయిన శ్రీనివాసులు, పేరూరి రమేష్, గుండె బొమ్ము శ్రీనివాస్, యాదగిరి శివ, ఉల్లి శ్రీనివాస్ నాయుడు, కాశీరావు, గ్రందే కిషోర్, ఫణి, బెల్లంకొండ రామకృష్ణ, లక్ష్మణ్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



## 53వ నెంబర్ తీర్మానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఏలూరు మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా




**ఏలూరు (జనస్వరం) :** ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ వారు ప్రవేశపెట్టిన స్మశాన వాటికలో 5000 రూపాయల వసూలు 53 వ నెంబర్ తీర్మానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఏలూరు మున్సిపల్ ఆఫీస్ వద్ద పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ వారు ప్రవేశపెట్టిన 53 వ నెంబర్ తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని ఏలూరు జనసేన పార్టీ నుండి డిమాండ్ చేశారు.. అనంతరం నాయకులతో కలిసి మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఈ నెల 13 వ తేదీన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో స్మశాన వాటిక పై చేసిన 53వ తీర్మానం తక్షణమే ఉపసంహరించుకోవాలని జనసేన పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నామన్నారు.. ఇప్పటికే ప్రజలు అధిక ధరలతో వివిధరకాల పన్నులతో సతమతమవుతుంటే కొత్తగా స్మశాన వాటికలో కాటికాపరి పేరుతో దహనసంస్కారాలకి ప్రతి బాడీ కి రూ.5000వేల రూపాయలను చెల్లించాలని ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ లో తీర్మానం చేయటం సిగ్గు చేటని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.. ఏలూరులో అధికార పార్టీ (వైసీపీ) ప్రతిపక్ష పార్టీ (టిడిపి)ఇద్దరు కూడా కొమ్మక్కై కౌన్సిల్ హాల్ లో జరిగిన సమావేశంలో ఏక నిర్ణయాల మీద ఈ తీర్మానం ఆమోదించడం జరిగిందన్నారు.. బయట ప్రజలకు మాత్రమే అధికారపక్ష ప్రతిపక్ష పార్టీలు కానీ లోపల మీరిద్దరు కూడా ఒక్కటేనని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ మరియు విలీన 7 గ్రామలో ఉన్న 17 స్మశాన వాటికలలో కాటికాపరులకు ప్రభుత్వం ద్వార ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి జీతాలు చెల్లించాలని, తరతరాలుగా కాటికాపరులుగా స్మశాన వాటికలలో దహనసంస్కారాలు చేస్తునట్టువంటి వారి ని మున్సిపల్ వర్కర్‌గా గుర్తించాలని అన్నారు..అంతేగాని ప్రజలని ప్రతి బాడీకి రూ.5000లు చెల్లించాలనే తీర్మానం చేయటం నీచమైన చర్య.. మీరు వెంటనే ఈ 53 వ నెంబర్ తీర్మాణాన్ని ఉపసంహరించుకోవాలని ఏలూరు జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్,జనసేన పార్టీ పశ్చిమగోదావరి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, పశ్చిమగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షుడు నగి రెడ్డి కాశి నరేష్ ఉపాధ్యక్షులు సుందరనీడి ప్రసాద్ ,గుబ్బల నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్ కావూరి వాణిశ్రీ, అధికార ప్రతినిధి అల్లు సాయిచరణ్, నాయకులు వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్, దోసపర్తి రాజు, రాము నాయుడు, గడ్డం చైతన్య, పవన్ కుమార్, సురేష్, బుద్ధ నాగేశ్వరరావు వీర మహిళలు గన్నవరపు ప్రియా రాణి,జిల్లెల ప్రియాంక మరియు డివిజన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని చెరువులకు నీరు అందించాలంటే జనసేన రావాలి

**ఆత్మకూరు (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం, ఈరోజు 37వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్ర మంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని మేదర వీధి ఎస్టి కాలనీ ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి జనసేన పార్టీ కరపత్రాలను పంచుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేస్తూ సాగింది. దశాబ్దాలుగా దగాకు గురికాబడ్డ ఆత్మకూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే, ప్రజలందరూ జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా కోరారు. చుక్కల భూముల సమస్యను సుమోటోగా పరిష్కరించాలన్నా, నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే మార్గాన్ని పూర్తి చేయాలన్నా, ఆనం సంజీవరెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సత్వరమే పూర్తి చేయాలన్నా, సమగ్ర సోమశిల పథకం ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువులకు సోమశిల జలాలను అందించాలన్నా, నియోజకవర్గంలో పరిశ్రమలను స్థాపించి పారిశ్రామికంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపాలన్నా, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నా జనసేన పార్టీకి ఓటు వేయాలని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ నాయకులు వంశీ, రాజేష్, శ్రీను, నాగేంద్ర, భాను, హజరత్, తదితరులు పాల్గొన్నారు.



## అడ్డగోలు పన్నులతో బహిరంగ దోపిడీ చేస్తున్న వైసీపీ ప్రభుత్వం : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకం గా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 218వ రోజున 15వ డివిజన్ బాలాజీనగర్ నారా వారి సెంటర్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజా సమస్యల అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత పథకాలకు ప్రభుత్వ నిధులన్నీ మళ్ళించి రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిన వైసీపీ ప్రభుత్వం సంపద సృష్టి కోసం అడ్డదారులు తొక్కుతోందని అన్నారు. ప్రజల నుండి ఇంటి పన్నును వసూలు చేస్తే ఆ ఇంటికి సంబంధించి అన్ని సదుపా యాలు ప్రభుత్వం కల్పించాలని, కానీ నేడు చెత్తతో సహా ప్రతి అంశానికి పన్ను వసూలు చేస్తున్నారని అన్నారు. వాహనాలు తిరిగేందుకు రోడ్డు పన్ను వసూలు చేస్తున్నారని, రవాణా వాహనాలకు ఈ పన్నులను విపరీతంగా పెంచారని, కానీ రోడ్ల దుస్థితి రాష్ట్రంలో ఎలా ఉందో అందరికీ తెలుసని అన్నారు. అధికా రం చేపట్టిన మూడేళ్ళలో ఏమాత్రం అభివృద్ధి అనేదే లేకుండా పరిపాలన చేసిన ప్రభుత్వం దేశంలో వైసీపీ ప్రభుత్వం మాత్రమే అని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వ భాగోతం ప్రజలకు అర్థం అయిపోయిందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చిన పవన్ కళ్యాణ్‌కి అండగా నిలిచి ముఖ్యమంత్రి చేసుకుందామని ప్రజలు సిద్ధమయ్యారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగరిలో రోజా గెలిస్తే గుండు గీయించుకుంటాం

**- మంత్రులకు "జనసేన" సవాల్..! : కిరణ్ రాయల్**

**తిరుపతి (జనస్వరం) :** సినీ రంగులో మునిగి తేలిన మంత్రి రోజాకు ప్రజల కష్టాలు ఏమి తెలుసనీ తిరుపతి జనసేన నేతలు గట్టి వార్నింగ్, సవాల్ విసిరారు. ఆమెగానీ ఈసారి నగరిలో గెలిస్తే జనసేన నేతలు గుండు గీయించుకుం టామని హెచ్చరించారు. రాష్ట్ర మంత్రుల మాటలు, పరుష పదజాలంతో చేస్తున్న ప్రకటనలను ఖండిస్తూ తిరుపతి జనసేన నేతలు మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు జనసేన తిరుపతి ఇన్ చార్జి కిరణ్ రాయల్, పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుభాషిని, హేమ కుమార్, సుమన్ బాబు, రాజమోహన్, మునుస్వామి, సుమన్, హేమంత్, సాయి తదిత రులు ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. మంత్రి రోజా జబర్దస్త్ స్క్రిప్ట్ లాగా జనసేనతో చాలెంజ్ విసరడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వారాహిని అడ్డుకోవాలని చూస్తే వైకాపా మంత్రులు ఆ వాహనం కిందే పడి నలిగిపోతారని హెచ్చరిం చారు. సజ్జల రామకృష్ణా రెడ్డి నోరు అదుపులో పెట్టుకోకుంటే రానున్నది జనసేన ప్రభుత్వం అని హితవు పలికారు. తమ జనసేనాని మీ నాయకుడు లాగా అక్రమ సంపాదన, దాన్ని కాపాడుకోవడానికి రాజకీయం చేయడం లేదని ఘాటుగా విమర్శిం చారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేయడానికి వారాహి వాహనంతో ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించడానికి సిద్ధమైతే, వైసీపీ మంత్రులు సీఎం జగన్ మెప్పు పొందడం కోసం పవన్ కళ్యాణ్ ను విమర్శించడం పట్ల ఆక్షేపిం చారు. 2024లో నగరిలో మరోసారి రోజా గెలిచి నా తాను రోజా ఇంటి ముందే గుండు గీయించు కోవడానికి సిద్ధమని, అదే రోజా విఫలమైనా.. వైసిపి ప్రభుత్వం రాకపోయినా బోడి గుండు కొట్టుకోవడానికి ఆమె సిద్ధమా..? అని కిరణ్ రాయల్ సవాల్ విసిరారు. మేకప్ తీసి రోజా బయటకు వస్తే రోజా డ్రైవరే అసహ్యించుకుం టారని, అవినీతి నిజ స్వరూపం ప్రజలకు తెలుస్తుం దన్నారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే పదవి ఉండదని, జబర్దస్త్ జడ్జి పాత్ర కూడా ఉండదంటూ, ఎందు కంటే రానున్నది జనసేన ప్రభుత్వమేనని పేర్కొ న్నారు. కౌలు రైతులు 3000 మంది ఆత్మ హత్యలు చేసుకుంటుంటే ఒక్కరికి లక్ష రూపాయల చొప్పున జనసేన అదినేత సాయమందిస్తే, దానిని మంత్రి అంబటి రాంబాబు, సజ్జల రామకృష్ణారెడ్డి లు విమ ర్శించడం పట్ల నోరు అదుపులో పెట్టుకో వాలని వారిపై నిప్పులు చెరిగారు. నిస్వార్థమైన మా జనసే నానిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని, ఇది మరో సారి రిపీట్ అయితే రాష్ట్రంలో వైకాపా వాచ్ డాగ్‌ల ను తిరగనివ్వమని మంత్రులను హెచ్చరించారు.

# వైసీపీ మంత్రులపై విరుచుకుపడ్డ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి

**అనంతపురం ( జనస్వరం ) :** అంబటి రాంబాబు గారు మీరు%ౌా% అవినీతి అక్రమాస్తుల కేసులో విచారణ ఎదుర్కొంటున్నటువంటి %ూా% జగన్మోహన్ రెడ్డి గారిని మోస్తున్న గాడిదవు? నువ్వు కేవలం గాడిదవే కాదు%ౌా% అడ్డ గాడిదవి .. నిలువుగాడిదవి%ౌా% కంచర గాడిదవు అని విరుచుకుపడ్డ అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి. ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారిని విమర్శిస్తున్న %జూ% నాయకుల్ని గాడిదలతో పోల్చినందుకు గాడిద జాతి బాధపడుతోంది%ౌా% ఈ దుర్మార్గులతో మమ్మల్ని పోల్చోదండని గాడిద జాతి విన్నవించుకుంటా ఉంది. వెల్లంపల్లి శ్రీనివాస్ గారు మీరు ఈరోజు చెప్పిన విధంగా జగన్మోహన్ రెడ్డికి%ౌా% శ్రీ పవన్ కళ్యాణ్ గారికి పోలిక లేదు? పోల్చుకునే వ్యక్తి కూడా కాదు!! ఎందుకంటే అవినీతిపరుడైన జగన్మోహన్ రెడ్డికి%ౌా% నిజాయితీపరుడైన పవన్ కళ్యాణ్ గారికి పోలిక లేదు మేము కూడా ఈ విషయాన్ని అంగీకరిస్తున్నామన్నారు. రోజా గారు మీ జగనన్న జన్మదినాన్ని పురస్కరించుకొని మీ %జూ% శ్రేణులకు ఫ్లెక్సీలు కట్టకూడదని పిలుపునివ్వగలరా? ఎందుకంటే జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు



జన్మదినకి పది రోజుల ముందర జగన్మోహన్ రెడ్డి గారు వైజాగ్ లో పర్యావరణ పరిరక్షణ పేరుతో వర్క్ షాప్ నడిపి, ప్రపంచంలోనే పర్యావరణాన్ని పరిరక్షించడానికి నేను పుట్టినాను అన్నట్టుగా గొప్పలు చెప్పుకున్న వ్యక్తి మీ నాయకుడు. అయ్యా జగన్మోహన్ రెడ్డి గారు మీకు సూటిగా ప్రశ్నిస్తున్నాం? నీ జన్మదినానికి నీ %జూ% శ్రేణులకు పిలుపునివ్వు ఎవరు బ్యానర్లు కట్టవద్దు అని? లేదంటే కేవలం నీవు జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని దృష్టిలో పెట్టుకునే బ్యానర్లు బందు చేస్తానని పిలుపునిచ్చావు అని మేము భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని విమర్శిస్తున్న వైసీపీ గాడిదలకు చెబుతున్నాం నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి బాధ్యతగా మెలగండని హెచ్చరించారు.

## టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో శిథిలమైన గుంతల రహదారులకు మరమ్మత్తులు




**అనంతపురం (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో అనంతపురం జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టిసి ఆధ్వర్యంలో చేపట్టిన శ్రమదానం ద్వారా గుంతలు పడ్డ రహదారుల మరమ్మత్తు కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. 5వ రోజు ఆదివారము అనంత అర్బన్ నియోజకవర్గం పరిధిలోని 50వ డివిజన్, సైఫుల్ల బ్రిడ్జ్ ఇరువైపుల, శ్రీ కంఠం సర్కిల్, సూర్య నగర్ లోని మెయిన్ రోడ్డు ప్రాంతాలలో శిథిలమైన రహదారులకు జనసేన నాయకులు కంకర పొడి సిమెంట్ వేసి గోతులను పూడ్చి చదును చేశారు. సంవత్సరాల తరబడి గుంతలు పడ్డ రోడ్లపై ప్రయాణం చేయలేక ఇబ్బంది పడ్డామని%ౌా% ఫోన్ చేసిన 24 గంటల్లోనే జనసేన నాయకులు స్పందించి రహదారులు బాగు చేయడం పట్ల స్థానికులు, ఆర్టీసీ బస్సు డ్రైవర్లు, వాహనదారులు అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అర్బన్ ఇంచార్జ్ శ్రీ టి.సి.వరుణ్ గారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య గార్లు మాట్లాడుతూ%ౌా% నగర ప్రజలకు ఏ సమస్య వచ్చినా జనసేన పార్టీ ముందుండి పోరాడుతుందన్నారు. అర్బన్ ఇంచార్జ్ శ్రీ టి.సి.వరుణ్ గారి నాయకత్వంలో శ్రమదానం కార్యక్రమాన్ని మరింత విస్తృతస్థాయిలో నిర్వహించి కళ్ళుండి కూడా చూడలేని ఈ వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి అవుకు విజయ్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, దరాజ్ భాష, నగర కార్యదర్శిలు విశ్వనాథ్, మురళి, సంపత్, నెట్టిగంటి హరీష్, పవన్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్ కుమార్, నాయకులు పవనిజం రాజు, శ్రీనివాస్, వడ్డే వెంకటేష్, నజీమ్, హిద్దు, నౌషాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కొనసాగుతున్న పవన్ అన్న ప్రజాబాట : నలిశెట్టి శ్రీధర్



**ఆత్మకూరు, (జనస్వరం) :** పవన్ కళ్యా ణ్ ను ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుంది ఈ కార్యక్రమం నేటితో 38వ రోజుకు చేరుకుంది. ఈ సంద ర్భంగా ఆత్మకూరు జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ, త్వరలో జనసేనాని పవన్ కళ్యాణ్ వారాహి రథంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజా యాత్ర చేయడం జరుగుతుందని, ప్రజలందరి ఆశీస్సులతో 2024 లో పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుందని జోస్యం చెప్పారు. పవన్ కళ్యా ణ్ ప్రజా యాత్రను అడ్డుకునేందుకు కొన్ని దుష్టశక్తులు పన్నాగం పన్నుతున్నా యని, వారి అభిలాష ఎప్పటికీ నెరవేరదన్నారు. పవనన్న ప్రజాబాట కార్యక్ర మంలో భాగంగా మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పెద్ద మసీద్ సెంటర్, టెక్కే ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి జనసేన పార్టీ కరపత్రాలను పంచుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేశారు. జనసేన పార్టీ నాయకులు వంశీ, నాగరాజు, భాను, హజరత్, తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తి ప్రోగ్రాంకి దళిత సత్తా సంపూర్ణ మద్దతు : రేగిడి లక్ష్మణరావు



**శ్రీకాకుళం (జనస్వరం) :** ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జనవరి 12వ తారీఖున జరగబోయే జనసేన పార్టీ యువశక్తి ప్రోగ్రాంకి దళిత సత్తా సంపూర్ణ మద్దతు ఇస్తామని రేగిడి లక్ష్మణరావు గారు పత్రిక సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల యువతకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు కూడా ఉద్యోగాలు ఇవ్వకపోవడం, అలాగే పరిశ్రమలు లేకపోవడం, అలాగే ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు ఇంతవరకు కూడా విడుదల చేయకపోవడం యువతలో ఉన్నటువంటి ఆవేదన బాధని అసంతృప్తిని కలిగి స్తాయని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వంపై తెలియపరచడానికి దళిత సత్తా ద్వారా యువశక్తి ప్రోగ్రాంకి తన గళాన్ని వినిపించడానికి సిద్ధం అవ్వడం జరిగింది. టిడిపి చంద్రబాబు నాయుడు పాలనలో స్వర్ణాంధ్రప్రదేశ్గా కీర్తించ బడి అలాగే వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో అన్నపూర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా కీర్తించబడి న ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పరిపాలన లో ఫ్యాక్షన్ ఆంధ్ర ప్రదేశ్ గా మారింది. భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో భారత రాజ్యాం గం బద్ధంగా పరిపాలన జరుగుతుంటే ఆంధ్రప్రదేశ్లో మాత్రం రాజారెడ్డి రాజ్యాంగం పరిపాలన జరుగుతోంది. ఈ రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండకుండా చేయడానికి ప్రతిపక్ష పార్టీలపైన నాయకులు పైన కార్యకర్తల పైన చేస్తున్నటు వంటి భౌతిక దాడులను ఖండిస్తూ 2024 ఎన్నికలకు జనసేన పార్టీకి సంపూర్ణ మద్దతు దళిత సత్తా తరుపున ఉంటుందని తెలియజేశారు.

## మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ జనసైనికులు



**గుడివాడ (జనస్వరం) :** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ స్థానిక పోస్ట్ ఆఫీస్ రోడ్ లో గత కొంతకాలంగా భిక్షాటన చేసుకుంటూ జీవనం గడుపుతున్న వృద్ధుడు మరణించడంతో అక్కడ ఉన్న స్థానికులు గుడివాడ పట్టణ జన సైనికులకు తెలియజేయడంతో పట్టణ పోలీసు వారికి తెలియజేసి ఆ మృతదేహానికి అన్ని తమై మతాలు ఆతీతంగా అంతక్రియలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ (%=ఎ%) మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అనే నినాదంతో ఇలాంటి కార్యక్రమలు చేస్తున్నామని పుట్టిన ప్రతి జీవి ఏదో ఒక రోజు మట్టిలో కలవక తప్పదు మనిషి జీవితంలో అసలైన కష్టం బాధ..! ఆస్తులు అంతస్తులు లేకపోవడం కాదు మనం ప్రాణ విడిచాక మోసే ఆ నలుగురు లేకపోవడం చాలా బాధాకరమని పిల్లలు లేనివారు డబ్బుల్లేక బంధాలకు దూరమైన వారు అనాధలు తుది శ్వాస విడిస్తే వారిని సాంప్రదాయ పద్ధతిలో అంతక్రియలు చేయడానికి నా ప్రాణం ఉన్నంతవరకు ఈ మహోత్రమైన కార్యక్రమం చేసుకుంటేనే ఉంటానని తెలియజేశారు. అన్ని జన్మల్లోకి మానవజన్మ ఉత్తమమైనది ఎన్నో జన్మ పుణ్యఫలం ఉంటేనే మనం మనిషిగా జన్మిస్తాం అలాంటి ఉత్తమమైన జన్మని నలుగురు సాయం చేస్తూ మరణాంతరం కూడా జీవించ ఉండగలడమే జీవితానికి అసలైన అర్థం..! మనం చేసే పాప పుణ్యాలు ప్రతిదీ ఆ దైవం కంటపడుతూనే ఉంటుంది అది మరవకూడదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గుడివాడ పట్టణ జనసేన నాయకులు షేక్ మీరా షరీఫ్, సాన నాని, అయ్యప్ప, షేక్ కరీం, చరణ్, జనసైనికులు పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజాసేవ ఆగదు అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్



**అనంతపురం (జనస్వరం) :** వైసిపి ప్రభుత్వం రహదారులకు ఏర్పడిన గుంతలు సైతం పూడ్చలేని దుస్థితిలో ఉందని.. ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో స్పందించిన జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్ జనసేన రోడ్ల మరమ్మత్తుల శ్రమదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 6వ రోజు మంగళవారము రుద్రంపేట వద్ద రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో సిమెంట్ పొడి మిశ్రమాన్ని వేసి గుంతలు పూడ్చారు. రహదారి మొత్తం గుంతలుగా ఏర్పడి నీరు నిల్వ ఉండడంతో ఈ రోడ్డుపై ప్రయాణం దుర్భరంగా మారిందని స్థానికులు వాపోయారు. ఒక్క ఫోన్ కాల్ చేయగానే జనసేన నాయకులు టి.సి వరుణ్, నాయకులు, జనసైనికులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయడం పట్ల స్థానికులు జనసేన పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అనంత ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందడం ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తోం దన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ శ్రీ టి.సి.వరుణ్ నాయకత్వంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీని ఆదరించి టీ.సీ.వరుణ్ని ఆశీర్వదించాలని. నాయకులు, జనసైనికులు విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుమ్మర నాగేంద్ర, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, జిల్లా కమిటీ సభ్యులు అవుకు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, దరాజ్ భాష, నగర కార్యదర్శిలు విశ్వనాథ్, మురళి, శేషాద్రి, సంపత్, లాల్ స్వామి, ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్ కుమార్ మరియు నాయకులు పవనిజం రాజు, హరీష్ రుద్రంపేట, వడ్డే వెంకటేష్, నజీమ్, మళ్ళీ, నౌషాద్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అంబటి రాంబాబు వెంటనే రాజీనామా చేయాలి

**గుంటూరు, (జనస్వరం) :** అవినీతికి కేరాఫ్ అడ్రస్గా సత్తెనపల్లి నియోజకవర్గాన్నీ మార్చి, ప్రజల సొమ్మును జగన్మోహన్ రెడ్డి తరహాలోనే అంబటి దోచుకుంటున్నాడని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ విమర్శించారు. మంగమ్మ దంపతులను ఆదుకోవాల్సిన మంత్రి తన అనుచరులను అడ్డుపెట్టుకొని బాధితుల సొమ్మును కూడా తీసుకుంటున్నారని ఇది సత్తెనపల్లి ప్రజల దౌర్భగ్యమని అన్నారు. కౌలురైతుభరోసా సభలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే రాజనామా చేస్తానని ఉత్తర కుమార ప్రగల్బాలు పలికాడని ఇప్పుడు స్వయంగా బాధితిలే ముందుకు వచ్చి చెప్తున్నారన్నారని తక్షణమే అంబటి రాంబాబు మంత్రి పదవికి రాజీనామా చేయాలని గాదె డిమాండ్ చేశారు. సత్తెనపల్లికి చెందిన తురకా మంగమ్మ దంపతుల కుమారుడు ఓ రెస్టారెంట్ సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేస్తుండగా తమ కొడుకు చనిపోయాడని ఇందుకు గాను ప్రభుత్వం నుంచి ఐదు లక్షల పరిహారం వచ్చిందని అయితే ఐదు లక్షల చెక్కు ఇవ్వాలంటే రూ. 2.50 లక్షల లంచం ఇవ్వాలని మంత్రి అంబటి రాంబాబు, మున్సిపల్ ఛైర్మన్ భర్త సాంబశివరావులు అడిగారని ఇది చాలా దుర్మార్గమని గాదె అన్నారు. తమ కొడుకు మృతితో వచ్చే డబ్బులతో తమ కుమార్తె పెళ్ళి చేసుకుందాం అనుకున్నామని తెలిపారు. అంబటి రాంబాబు లంచం విషయమై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ను ఆశ్రయించామని పవన్ వచ్చి వెళ్లిన నాటి నుంచి వైసీపీ నుంచి బెదిరింపులు వస్తున్నాయని వాపోయారు. తమ కొడుకు మృతి పరిహారం చెక్కు ఇప్పించాలని బాధితులు వేడుకుంటున్నారు.

## మంగమ్మ దంపతులకు ఏదైన జరిగితే అంబటి రాంబాబుదే బాధ్యత

**గుంటూరు, (జనస్వరం) :** తురకా మంగమ్మ దంపతులకు వెంటనే పరిహారం చెక్కు ఇవ్వాలి. సాయంత్రంలోపు ఇవ్వకపోతే ఆర్డీఓ ఆఫీస్ వద్ద ఆందోళన చేస్తామని అవవసరమైతే జనసేనపార్టీ నుండి ఆమరణ నిరహార దీక్షకు దిగుతామని రాష్ట ప్రధాన కార్యదర్శి బోనబోయిన హెచ్చరించారు. మంగమ్మ దంపతులకు ఏదైన హానీ జరిగితే అంబటి రాంబాబుదే బాధ్యతని అన్నారు. మంగమ్మ కుటుంబానికి జనసేన అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు గాదె స్పష్టం చేశారు. రాష్ట్ర నాయకులు అమ్మిశెట్టి వాసు, జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు నారదాసు ప్రసాద్, కొమ్మిశెట్టి సాంబశివరావు, కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మ, మధులాల్, దాసరి వెంకటేశ్వరరావు, నెల్లూరు రాజేష్, తుమ్మల నరసింహారావు, తన్నీరు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధర్యంలో జరిగిన పబ్లిక్ హియరింగ్ కార్యక్రమంలో జనసేన నాయకుల వినతి



**చీపురుపల్లి (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధర్యంలో జరిగిన పబ్లిక్ హియరింగ్ గరివిడిలో జరుగుతున్న మైనింగ్పై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను జనసేన నాయకులు కోరారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి, కాలుష్యం వల్ల ప్రజలు అందరు ఇబ్బంది పడతారు అని చెప్పారు. ఈ చుట్టూ పక్కల గ్రామాల ప్రజలకి, కార్మికులుకి ఉపాధి అవకాశాలు కల్పించాలి. చుట్టూ పక్కల గ్రామాలకి నాణ్యమైన రోడ్లు వేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు తుమ్మగంటి సూరి నాయుడు, అడ్డాల రామచంద్ర రాజు, చీపురుపల్లి మండలం అధ్యక్షులు విసినిగిరి శ్రీనివాసరావు, దమరసింగి ఆదినారాయణ, సిగ తవిటి నాయుడు, సాసుబిల్లి రాము నాయుడు, ఎచ్చర్ల లక్ష్మీనాయుడు, కిరణ్, రామచంద్రరావు, సింహాచలం, ఈ కార్యక్రమంలో జనసైనికులు జనసేన నాయకులు చాలామంది పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ బొదంకి అనిల్ కుమార్‌ని అభినందించిన జనసేన పార్టీ నాయకులు



**విజయనగరం (జనస్వరం) :** వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ బొదంకి అనిల్ కుమార్ గారిని అభినందించిన జనసేన పార్టీ నాయకులు. ఆయనను మర్యాద పూర్వకంగా కలిసిన మర్రాపు సురేష్ మరియు డా.రవి కుమార్ మిడతాన పవర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ బోధంకి అనిల్ కుమార్ గారు నవంబర్ నెల 24 నుండి డిసెంబర్ 4 వరకు న్యూజిలాండ్ లో జరిగిన అంతర్జాతీయ కామన్వెల్త్ క్రీడల్లో భారతదేశం తరుపున పవర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొన్న బోధంకి అనిల్ కుమార్ 83 కేజీల పవర్ వెయిట్ లిఫ్టింగ్ కేటగిరీలో గోల్డ్ మెడల్ సాధించారు. నేపథ్యంలో అలాగే వివిధ పోటీల్లో నాలుగు గోల్డ్ మెడలు సాధించిన ఆయనకు జనసేన పార్టీ గజపతినగరం నాయకులు మర్రాపు సురేష్ గారు మరియు జిల్లా సీనియర్ నాయకులు డా.రవికుమార్ మిడతాన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దంతులూరి రామచంద్ర రాజు, హరీష్ నాని, పైడి నాయుడు పాల్గొన్నారు.

## కొత్త జిల్లాల్లో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయని జగన్మోహన్ రెడ్డి



**బాపట్ల (జనస్వరం) :** జనసేన పార్టీ కార్యాలయంలో పత్రిక ప్రకటన జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కొత్త జిల్లాలు ప్రకటన చేసి 8 నెలలు అవుతున్నా కూడా ఆ ఒక్క జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాలని ఎంతవరకు ఏర్పాటు చేయలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి దివ్యాంగులు అంటే అంత చిన్న చూపు అంటరానితనం చూపిస్తున్నాడు. అదే బాటలో నడుస్తున్న బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి గారు కూడా దివ్యాంగుల పైన చిన్న చూపు అంటరానితనం చూయిస్తూ ఉన్నాడు బాపట్ల జిల్లాని అన్ని శాఖలు కార్యాలయాలు ఏర్పాటు చేశామని చెప్తూ ఉన్నారు. ఇంతవరకు బాపట్ల జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. వెంటనే బాపట్ల జిల్లాలో దివ్యంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలని చెప్పి జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి, గంటా నాగమల్లేశ్వర రావు, దేవి రెడ్డి, శ్రీనివాసరావు, షేక్ సుభాని, వీర్రాజు పాల్గొన్నవారు.

# కోట్ల రూపాయల దోపిడీకి స్థాయి సంఘం ప్లాన్

- వాకీ టాకీ కొనుగోళ్లు లో లక్షల కమీషన్
- ఎజెండాలో చేర్చడానికి షాడో మేయర్ లకు కమీషన్, ఆమోదానికి సభ్యులకు పర్సంటేజ్
- అవినీతికి చిరునామాగా స్థాయి సంఘం
- స్థాయి సంఘం నిర్ణయాలతో జీవీఎంసీకి కోట్ల రూపాయల నష్టం
- జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్



**విశాఖపట్నం (జనస్వరం) :** పలు పనుల అంచనాలు పెంచి, ఆమోదం లేకుండా చేసేసిన వాటి ఆమో దానికై కోట్లాది రూపాయలు దోచుకోవడానికి స్థాయి సంఘం సభ్యులు సిద్ధమవుతున్నారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. మహా విశాఖ నగర పాలక సంస్థ స్థాయి సంఘం (స్టాండింగ్ కమిటీ) అవినీతి, అక్రమాలకు చిరునామాగా మారిందన్నారు. గతంలో షాపులు, ఆస్తుల అద్దె బకాయిలు విషయంలో బయటపడిన స్థాయి సంఘం అక్రమాల కారణంగా సంస్థ కు కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు. ఇప్పుడు అనుమతి లేకుండా రెట్టింపు మొత్తానికి కొన్న వైర్ లెస్ సెట్లు, జగనన్న ఇళ్ల స్థలాలు సాఫ్ట్వేర్ రూపకల్పన, జోన్ లలో చెత్త తొలగింపు వాహనాలు కొనుగోలు వంటి అంశాలను స్థాయి సంఘం ఎజెండాలో చేర్చి నిబంధనలకు విరుద్ధంగా కోట్ల రూపాయలు నష్ట పోయే విధంగా ఆమోదించారని ఆరోపించారు. కౌన్సిల్ ఆమోదం లేకుండా పనులు, కొనుగోళ్లు జరుగుతున్న సమయంలో స్థాయి సంఘం లోని షాడో మేయర్లు లంచాల కోసం వీటిని చేర్చి ఆమోదం తెలుపుతున్నారని విమర్శించారు. మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో చెత్త తరలింపు వాహనాల కోసం జోన్‌కి కోటీ 30లక్షల వరకు అదనపు భారం పడుతుందని, సంఘం సభ్యుల కోసమే ఇవి జరుగుతున్నాయని ఆరోపించారు. నగర పాలకసంస్థ పై కోట్లలో అదనపు భారం వేసి ఇంత కీలకమైన అంశాలనం కౌన్సిల్ ఎజెండాలో చేర్చకుండా, కార్పొరేటర్ల చర్చించకుండా స్థాయి సంఘాల నిర్ణయం తీసుకోవటం నిబంధనలకు విరుద్ధమన్నారు. భారీ కుంభకోణానికి తెరలేపే ఈ అంశాలను స్థాయి సంఘం అజెండాలో నుంచి తప్పించి నిజంగా అంచనాలను పెంచాల్సి వస్తే విస్తృత చర్చ కోసం కౌన్సిల్ ఎజెండాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు అంచనాలు పెంచే ఏ టెండర్ వ్యవహారమైనా కౌన్సిల్ లోని చర్చించే విధంగా నిబంధనలు రూపొందించాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ కార్పొరేటర్లు, స్థాయి సంఘం సభ్యుల కోసమే ఈ పెంపకాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. నగర ప్రజల మీద చెత్త పన్ను, ఇంటి పన్ను భారం వేసిన విశాఖ నగర పాలక సంస్థ మరోపక్క కోట్ల రూపాయలను అదనంగా, అప్పనంగా కాంట్రాక్టర్లకు దోచి పెట్టడం అనుమానాస్పదమేనన్నారు. స్థాయి సంఘం అవినీతి అక్రమాలకు చిరునామాగా మారకుండా పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తారని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. కమీషనర్, అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లకు కొత్త వాహనాలు కొనుగోలులో భారీ కుంభకోణం జరుగుతుందని ఆరోపించారు.

## సజ్జల రామకృష్ణారెడ్డి నిస్సిగ్గుగా మాట్లాడడం హేయమైన చర్య



**అనంతపురం (జనస్వరం) :** సజ్జల రామకృష్ణా రెడ్డి గారు.. మీరు కేవలం ప్రభుత్వ సలహాదారులు మాత్రమే, మీరు మీడియా ముందుకు వచ్చి రాజకీయ విమర్శలు చేయకూడదు? ప్రతిపక్ష నాయకుల్ని విమర్శించకూడదు? ఎందుకంటే మీరు ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బుల్ని జీతముగా తీసుకుంటున్న ప్రభుత్వ సలహాదారులని అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరాం రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లెల్లో దేవర దున్నపోతులు ఉంటాయి ఆ దున్నపోతులు అన్ని ఇండ్ల కాడ బలవంతంగా మేసి, బలిసి ఆ ప్రజల్ని ఇబ్బంది పెడుతుంటాయి అలాగా ఉంది మీ ప్రవర్తన తీరు!! ఎందుకంటే ప్రజల సొమ్మును జీతాలుగా మీరు తీసుకొని ఆ ప్రజలకు ప్రతినిధులైన వారిని రాజకీయ విమర్శలు చేయడం. కనీసం ఈ ఇంగిత జ్ఞానం లేకుండా నిస్సిగ్గుగా మీడియా ముందుకొచ్చి మాట్లాడడం దారుణం, నీచమైన, హేయమైన చర్యగా మేము భావిస్తున్నామని అన్నారు. నిన్నటి రోజున మీరు జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి గురించి%%ొ% ఎవరో స్క్రిప్ట్ ప్రకారం జనసేనని నటిస్తారు అని చిలక పలుకులు పలకడం దుర్మార్గమైన చర్య. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అన్ని వ్యవస్థలపైన.. అంశాల పైన పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి. ఆయన ఎవరో స్క్రిప్ట్ ఇస్తే చదవాల్సిన స్థితిలో లేరు, గత ఏడేళ్లుగా ఇదే విషయాలు చెబుతూ మీరు పబ్బం గడుపుకుంటు న్నారు. మీ దొంగల ముఠా నాయకుడు లాగా ఎవరో స్క్రిప్ట్ ఇస్తే వేదిక పైన చదవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి పవన్ కళ్యాణ్ గారికి లేదు అని మీకు స్పష్టంగా తెలియజేస్తున్నామన్నారు. చెప్పేటివన్నీ శ్రీరంగ నీతులు.. దూరేది గుడిసె ల్లేకి ఉన్నట్టుగా మీ ప్రవర్తన తీరు ఉంది. ఇప్ప టికైనా మీరు బాధ్యత గుర్తెరిగి ప్రభుత్వ సలహా దారుగా ప్రభుత్వానికి మాత్రమే సలహాలు ఇవ్వ ండి, మీరు రాజకీయ విమర్శలు చేస్తే మేము చూస్తూ ఊరుకోం తగిన గుణపాఠం చెబుతా మని హెచ్చరిస్తున్నాం.

## పట్టణ ప్రజలను బెంబేలేతిస్తున్న శునకాలు చర్యలు తీసుకోవాలి

**ఎమ్మిగనూరు (జనస్వరం) :** ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు శునకాలు బెడద ఎక్కువైందని జనసేన పార్టీ నాయకులు రాహుల్ సాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో రాహుల్ సాగర్ మాట్లాడుతూ పట్టణంలోని శివారు కాలనీ లైన మైనారిటీ కాలనీ, ఎస్సీ కాలనీ, శివన్న నగర్, సోమప్ప నగర్, సంజీవ నగర్, లాంటి అనేక కాలనీల్లో శునకాలు వాహనదారుల పైనా మరియు పట్టణ ప్రజలపై దాడి చేసి కరుస్తున్నాయని దింతో పట్టణ ప్రజలు రోడ్డుపైకి రావాలంటేనే భయాందోళనలకు గురౌతున్నారని కావున మునిసిపల్ అధికారులు వెంటనే స్పందించి శునకాలు పట్టుకొని అడవిలో వదలని డిమాండ్ చేశారు.



## మంత్రి అంబటి రాంబాబు పై మండిపడ్డ జనసేన నాయకులు పిల్లా శ్రీధర్



**పిఠాపురం, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీ హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ తీవ్రస్థాయిలో ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి అంబటి రాష్ట్రానికి ఒక కుంపటి అని మంత్రిగా అంబటి రాంబాబు ఇరిగేషన్ శాఖకు చేసింది ఏమీ లేదు అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెప్పు కోసం మంత్రి అంబటి రాంబాబు పవన్ కళ్యాణ్ పై వ్యాఖ్యలు చేస్తున్నాడని ఈ సందర్భంగా డాక్టర్ పిల్లా శ్రీధర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మొన్న కౌలు రైతు భరోసా యాత్రలో పవన్ కళ్యాణ్ ఆయన సొంత డబ్బుని చనిపోయిన కౌలు రైతుకి లక్ష రూపాయలు చొప్పున ఇవ్వడానికి సత్తెనపల్లిలో మీటింగ్ పెట్టారు. ఆయన అక్కడ రేపు చూడండి వైసీపీ గాడిదలు మళ్లీ కూస్తాయి అనగానే అంబటి రాంబాబు గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్టు అందరికంటే ముందు నేనున్నాను గాడిదలా అన్నట్లు మీడియా ముందుకు వచ్చి కూయడం మొదలుపెట్టాడు. పవన్ కళ్యాణ్ దేని గురించి మాట్లాడిన అది మాకే వర్తిస్తుంది అన్నట్లు తీసుకుంటున్నారు. మొన్నటికి మొన్న ఊపిరి తీసుకో ప్యాకేజీ తీసుకోకు, మేం గాడిదలం కాదు మీరే గాడిదలు అన్న ట్లు చెప్పుకొచ్చారు. వారం రోజులు ఆపి బండి రిజిస్ట్రేషన్ నెంబర్ వది లారు. ఈ వారం రోజులు మీరు రోడ్డు మీదికి వచ్చి ప్రజల ముందు ఆపాసుపాలయ్యారు. నిన్న కూడా పవన్ కళ్యాణ్ పూర్తి ఆధారాలు పక్కన పెట్టుకుని మాట్లాడరు. రెండున్నర లక్షలు మీరు తీసుకున్నారని ఆయన ఏదో నోటికి వచ్చింది చెప్పేసారనుకొని రోడ్డు ఎక్కేశారు. చేసాను అని నిరూపిస్తే రాజీనామా చేస్తానని అన్నారు. బాధితురాలు స్వయంగా వచ్చి చెప్పింది రెండున్నర లక్షల మీరు అడిగారని వైస్ చైర్మన్ సాంబశివ రావు పేరుతో సహా మొత్తం చెప్పింది ఎక్కడ మీ రాజీనామా అని జనసేన పార్టీ నుంచి అడుగుతున్నాను అంటూ అంబటి రాంబాబుని ప్రశ్నించారు. అదే విధంగా మీరు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ పట్టుకుని వచ్చి కావాలనే పవన్ కళ్యాణ్ మీద బురద చల్లడానికి ప్రయత్నిస్తున్నారు. కాపుల్లో పవన్ కళ్యాణ్ కి ఎంత పెద్ద మద్దతు ఉందో అంతకన్నా ఎక్కువ మద్దతు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లో కూడా ఉందని మీడియా పూర్వకంగా మీకు వినిపించుకుంటున్నాను కావాలంటే సర్వే చేసుకోండి ఇప్పటికన్నా పిచ్చిపిచ్చి బురదజల్లే ప్రయత్నాలు మానుకుని ఈ ఆరు నెలలైనా సరే ప్రజలకు మంచి చేస్తారని కోరుకుంటున్నాం అంటూ డాక్టర్ పిల్లా శ్రీధర్ అన్నారు.

# పిఠాపురంలో జనసేన ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు

**పిఠాపురం (జనస్వరం) :** గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామం ఎస్సీ పేట కమ్యూనిటీ హాల్ లో అంబేద్కర్ యువజన సేవా సంఘం వారి సహకారంతో పిఠాపురం ఏ బి సి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం గైనకాలజి మరియు జనరల్ మెడిసిన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ చిన్న బాబు, డాక్టర్ కె హర్ష, అంబేద్కర్ యువజన సేవా సంఘం వారు ఆహ్వానం మేరకు పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషు కుమారి జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, విశాఖపట్నం వీర మహిళ వీరం సురేఖ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పిఠాపురం శేషుకుమారి గారు మాట్లాడుతూ ఏ బి సి హాస్పిటల్ వారు ఈ క్యాంపు పెట్టడం వల్ల గ్రామ ప్రజలకు వైద్యం మందులు ఇవ్వడం వీరి సేవలు అందించడం ముందుగా వీరికి అభినందనలు తెలియజేశారు. ఒంగోలు నుంచి



మా రాయపాటి అరుణకు స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమాన్ని స్టీఫెన్ మరియు జనసైనికులు దగ్గరుండి నడిపిస్తున్నందుకు వారికి అభినందనలు ఇటువంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ప్రజలకు మంచి వైద్యం అందించాలని అన్నారు. అరుణ మాట్లాడుతూ శేషు కుమారి, పిఎస్ఎన్ మూర్తి నన్ను ఈ మంచి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ప్రత్యేక అభినందనలు ఈ పెద్ద పెద్ద రోగాలు వ్యాధులతో బాధపడుతున్న వారు పెద్ద పెద్ద కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉంటారు. ఇటువంటి తరుణంలో మీరు ఈ వైద్యం అందించే ప్రజలకు సేవ చేయటంలో చాలా గొప్ప విషయం అలాగే జనసేన అధ్యక్షులు వారి చెప్పినట్టుగా ప్రజలకు ఇటువంటి సేవలు అందించడంలో ముందు ఉండాలని జనసైనికులు అందరినీ కోరడం జరిగింది. అలాగే ఆస్పటల్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపటి అరుణ వీరం సురేఖ, గొల్లప్రోలు మండల ప్రెసిడెంట్ వల్లి రామకృష్ణ, జిల్లా కార్యదర్శులు మొగలి అప్పారావు, చీకట్ల శ్యాం కుమార్, మరియు జనసేన నాయకులు పి ఎస్ ఎన్ మూర్తి, వార్డు నెంబర్ గొల్లపల్లి గంగ, వెలుగుల లక్ష్మణ్,శాఖ సురేష్,బండి బుజ్జి, పెనుగొండ వెంకటేశ్వరరావు పెనుగొండ వెంకటేశ్వరరావు, వెలుగుల సురేష్,వినుకొండ అమ్మాజీ, యండ్రపు శ్రీనివాస్, పబ్బినిడి దుర్గాప్రసాద్, ఎల్. నాగేశ్వరరావు,సురేష్, వీర పనింద్ర, కర్రీ హరిబాబు, మాదేపల్లి పద్మరాజు,కట్ట బంగార్రాజు, జన సైనికులు నాయకులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ గురై ఇల్లు దగ్ధం

### నిత్యావసర సరుకులు అందించిన మాకినీడీ శేషు కుమారి



**పిఠాపురం (జనస్వరం) :** యు. కొత్తపల్లి మండలం కొమ్మరిగిరి గ్రామం శివారు చిన్న కవల దొడ్డి గ్రామంలో కొప్పిశెట్టి సూర్యచంద్ర ప్రకాష్ ఇల్లు విద్యుత్ షాక్ గురై దగ్ధమైంది. జనసైనికుల ద్వారా విషయం తెలుసుకున్న పిఠాపురం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శేషు కుమారి వారి కుటుంబాన్ని పరామర్శించారు. విద్యుత్ షాక్ కి గల కారణాలు అడిగి తెలుసుకునీ వారికి ధైర్యం చెప్పారు. బాధితులకు రైస్ బాగ్ ఇచ్చి వారికి ఎల్లవేళలా జనసేన పార్టీ తోడు ఉంటుందని భరోసనిచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండల అధ్యక్షుడు అమరది వల్లి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి మొగిలి అప్పారావు, గొపు సురేష్, దొడ్డి దుర్గ ప్రసాద్, పంతడ దుర్గ ప్రసాద్, కంద సోమరాజు, వళ్ళు వెంకటరమణ, పిల్లి అర్జున్, పెంకె సిద్దు, పితాని కాశీ విశ్వనాథ్, గెద్దా మల్లేష్, కేత దుర్గాప్రసాద్, కేతా మురళి, నరాల శివ, గుబ్బల సింహాద్రి, పంపన శ్రీను, అనుసురి అభి, జనసైనికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ల మీద ప్రమాద సూచికలు

**గుడివాడ (జనస్వరం) :** పట్టణ స్థానిక ఏలూరు రోడ్డు కోర్టు ప్రాంగణం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ వల్ల ఒక వాహనదారుడు అదుపుతప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గుడివాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ వంశీ, Rk వారియర్స్ తెలియజేయగా గుడివాడ పట్టణ ట్రాఫిక్ పోలీస్ సంప్రదించి ఆ స్పీడ్ బ్రేకర్స్ కి ఇరువైపులా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజం మీద బాధ్యత నిర్వహించాలని ఈ స్పీడ్ బ్రేకర్ వల్ల వాహనదారులు ఇబ్బంది పడడంతో స్పందించిన గుడివాడ పట్టణ ప్రము ఖ వైద్యులు డాక్టర్ వంశి గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలియజేశారు. ఎవరికి వారు బిజీ లైఫ్‌లో ఉండి సమాజాన్ని పట్టించుకునే నాధుడే లేడు ఎవరు ఏమైపోతున్న నాకెందుకులే అనే ఆలోచన గానీ సమాజానికి సేవ చేయాలని ప్రతి ఒక్కరికి ఉండాలి. గుడివాడ పట్టణ మున్సిపల్ అధికారులకి విన్నపం ఏమిటంటే స్పీడ్ ని కంట్రోల్ చేయడానికి స్పీడ్ బ్రేకర్లు వేశారు అది మంచి ఆలోచన కానీ కొత్తగా వేసిన స్పీడ్ బ్రేకర్ వల్ల వాహనదారులు తెలియక అనేక ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి దయచేసి ఇలాంటి వేసినప్పుడు ప్రమాద సూచికలు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరగవని మా ఆలోచన అలాగే ఏలూరు రోడ్ లో ఉన్న విద్యుత్ లైట్లు కూడా సరిగ్గా పని చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతు న్నారు దయచేసి మా విన్నపాన్ని మన్నించి తగిన మరమ్మతులు చేయవలసి ందిగా కోరుకుంటున్నామన్నారు. మాకు సహకరించిన డాక్టర్ వంశీకి, ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్‌కి, జన సైనికులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 2023 క్యాలెండర్లు ఆవిష్కరణ



**పుట్టపర్తి (జనస్వరం) :** కొత్తచెరువు మండల జనసేన పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు పూల శివప్రసాద్ ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది. పవన్ కళ్యాణ్ గారి ఆశయాలతో కూడిన జనసేన పార్టీ సిద్ధాంతాలు ముద్రించబడిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్లను ప్రతి ఇంటికి చేరే విధంగా ముద్రింప చేసి ఈరోజు ఉదయం జనసేన పార్టీ కొత్తచెరువు మండల అధ్యక్షులు పూల శివప్రసాద్, జనసేన పార్టీ నాయకులు మరియు జన సైనికుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేస్తూ వచ్చే ఎన్నికలలో తప్పక విజయం సాధిస్తామని పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పూల వెంకటేష్, దాసరి శ్రీనివాసులు, పసుపులేటి సూర్యనారాయణ, దోడ్డిగుంట నరేంద్ర భూపతి, బోయ నాగమణి, మేడాపురం సల్లప్ప, పూల ప్రతాప్, ఓబిరెడ్డి, ముత్త నరేంద్ర, సోలంకల రాజా, మల్లేష్, పూల శ్యాంసుందర్, గుడా సోము, గొట్లూరు చిరంజీవి, బాల వెంకట్రాముడు, రాజేంద్ర, నారాయణస్వామి, సాయి శంకర్, అయ్యా నవీన్, చంద్ర రాయల్, రాజు, మూర్తి, అనిల్, ప్రవీణ్, కృష్ణ, రామంజి, బాలినేని గంగాద్రి, రమేష్, అంజి మరియు తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## జనసైనికుడికి ఆర్థిక సహాయం



**ధర్మవరం (జనస్వరం) :** పట్టణంలో శివనగర్ కు చెందిన చేనేత కార్మికుడు మాజీ కౌన్సిలర్ దాసరి ఓబుల దాసు ఇటీవల యాక్సిడెంట్ కు గురై గాయాల పాలై కోమాలోకి వెళ్లి మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఓబుల దాసు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి జనసేన పార్టీ తరపున 10,000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రామాంజనేయులు, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు లింగాల ప్రకాష్ రెడ్డి, కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు పేరూరు శ్రీనివాసులు, బండ్ల చంద్రశేఖర్, దాడితోట కృష్ణయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పవనన్న ప్రజాబాటలో ఇంటింటికో బాధ చెప్తున్నారు



నెల్లూరు (జనస్వరం) : సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 219వ రోజున 15వ డివిజన్ బాలాజీనగర్ లక్కీ బోర్డు సెంటర్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజా సమస్యల అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడక ముందు కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడం అంటూ సీఎం జగన్ గారు మాట్లాడారని, ఇప్పుడు ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వం గుది బండలా మారిందని అన్నారు. పేద, మధ్య తరగతి, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వంలో ఇంటికో బాధని వివరిస్తున్నారని అన్నారు. బాలాజీనగర్ ప్రాంతంలో ప్రతి ఇంట్లో పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలనే ఆకాంక్ష బలంగా కనిపిస్తోందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకల్లో జనసేన ఏలూరు ఇంచార్జ్ అప్పల నాయుడు



**ఏలూరు (జనస్వరం) :** నియోజకవర్గం లోని 15 వ డివిజన్ ఆముదాల అప్పల స్వామి కాలనీ లో జీసస్ క్రైస్ట్ ఫాలోవర్స్ ఫెలోషిప్, మంచి కాపరి మినిస్ట్రీస్ వారు నిర్వహించిన గ్రాండ్ సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకల్లో పాస్టర్ అబ్రహం, పాస్టర్ సి. హెచ్.యోబురాజు గారు మరియు స్థానిక సంఘ కాపరుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి, జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడుని పాస్టర్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు ఈ క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని క్రీస్తు పుట్టిన ఈ శుభదినం మన అందరి జీవితాల్లో కావాలి పర్వదినం అని ఆకాంక్షించారు. క్రైస్తవ సోదర సోదరీ మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.. అనంతరం 50 మంది పాస్టర్లకు రెడ్డి అప్పల నాయుడు నూతన వస్త్రాలను బహుకరించారు..ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో నగర కోశాధికారి పైడి లక్ష్మణరావు, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి, సంయుక్త కార్యదర్శి చీమల గోపి, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, బోండా రాము నాయుడు,తుమరాడ రమణ తదితరులు పాల్గొన్నారు.

## గుడిని, బడిని కూడా వైసీపీ ప్రచారార్భాటాలకు వదలట్లేదు

**నెల్లూరు సిటీ (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 220వ రోజున 15వ డివిజన్ బాలాజీనగర్ లక్కీ బోర్డు సెంటర్ సచివాలయ వీధి ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజా సమస్యల అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వసతుల కల్పన, రోడ్ల నిర్మాణం, పేదలకు గృహాల నిర్మాణంలో కనీస స్థాయి అభివృద్ధి కూడా చేయని వైసీపీ ప్రభుత్వం ఈరోజు బటన్ నొక్కే ఉచితాలకు ప్రజలు ఏమారుతారని భావిస్తూ రాష్ట్రాన్ని తిరోగమన మార్గంలోకి తీసుకెళ్తోందని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెలా జీతాలు ఇచ్చే గతి లేని విధంగా రాష్ట్రాన్ని నాశనం చేసి ఇప్పుడు తమ ప్రచార ఆర్భాటాలకు కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ గుడిని, బడిని కూడా వదలట్లేదని ఎద్దేవా చేశారు. స్కూల్ పిల్లలకు మౌళిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, ఇక్కడ వసతుల కల్పనకు వెచ్చించే నిధుల కంటే ప్రచారాలకు ఎక్కువ నిధులు కేటాయించడం సిగ్గుచేటని, దేవాలయాల్లో, విశ్వవిద్యాలయాల్లో కూడా వైసీపీ హోర్డింగులను ఏర్పాటు చేయడం ఈ ప్రభుత్వ మితిమీరిన పోకడలకు నిదర్శనం అని అకేతంరెడ్డి వినోద్ రెడ్డిన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం



**కళ్యాణదుర్గం, (జనస్వరం) :** జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదల నాగబాబు సూచనలతో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా దొడగట్ట చాపిరి గ్రామాలలో పంట పొలాల్లోకి వెళ్ళి రైతులను, కూలీలను పలుకరించి వారి సమస్యలను, కష్టాలను జనసేన నాయకులు తెలుసుకోవడం జరిగింది. నేడు రాష్ట్రంలో రైతుల బాధలు చెప్పడం వర్ణనాతీతమని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక రైతులకు మరింత అన్యాయం జరుగుతోందని అన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సరైన సబ్సిడీ పథకాలు, ప్రభుత్వ ప్రోత్సాహం లభించక రైతులు క్షీణించిపోతున్నారు. దేశంలోనే అత్యంత కరువు ప్రాంతం, అత్యల్ప వర్షపాతం కలిగిన అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో గతంలో సబ్సిడీ కింద డ్రిప్ పైపులు అందించేవారని, ఇపుడు అవి కూడా అందించలేని ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం మన దౌర్భాగ్యం అని రైతులు వాపోయారు. రైతులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిపోతున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకంలో కూడా వైసీపీ నాయకుల అవినీతిని కళ్ళారా చూస్తున్న పరిస్థితి అన్నారు. గతంలో జగన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో రైతు భరోసా 12500 రూ. ఇస్తామని చెప్పి రైతులను నమ్మబలికి అధికారంలోకి వచ్చారు. తీరా రైతులను మోసం చేస్తూ కేంద్రం ఇచ్చే %ూవీ% కిసాన్ 6000 రూ. కలిపి ఇవ్వడం దుర్మార్గమైన చర్య అన్నారు. రైతులను మోసం చేయడమే అని ధ్వజమెత్తారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కౌలు రైతు భరోసా యాత్ర గురించి వివరించి, 3000 మంది కౌలు రైతు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు ఇస్తున్నారని తెలియజేశారు. కడుపు నింపే రైతన్నల కంట కన్నీరు కారని, లక్షలాది ఎకరాల భూమిని సాగులోకి తీసుకొచ్చే కౌలు రైతుల ఆత్మహత్యల వార్తలు లేని సమాజాన్ని తీసుకురావాలని జనసేన పార్టీ తరపున ఆకాంక్షిస్తూ రైతు సోదర, సోదరీమణులకు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసయ్య, సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, జనసేన వీర మహిళ షేక్ తార ఆంజనేయులు, జాకీర్, రామలింగ, వంశీ, ముక్కన్న, శ్రీనివాస్ మహేష్ మొదలైన జనసైనికులు పాల్గొనడం జరిగింది.

# రైతుల సమస్యలను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కదిరి జనసేన నాయకులు

**కదిరి (జనస్వరం) :** రైతు దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం, కదిరి నియోజక వర్గం ఇంచార్జ్ భైరవ ప్రసాద్ సూచనల మేరకు రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకోవడానికి నేరుగా గ్రామాల్లో జనసేన నాయకులు వెళ్లారు. రైతులు వద్దకే జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవాలని చెప్పినందున తలుపుల మండలం వద్దకు వెళ్ళి ఆ రైతులు పడుతున్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల్ని ఆదుకోవాలని ఉద్దేశంతో రైతు భరోసా కింద ఇస్తున్నటువంటి 13500 తాము పంటలు పండించుకోవడానికి ఏ మాత్రం సరిపోలేదని, అకాల వర్షాల కారణంగా పండించిన పంట చేతికి అందడం లేదని, ఒకవేళ చేతికి వచ్చిన పంటకు సరైన గిట్టుబాటు ధర లభించలేదని రైతులు వాపోతున్నారన్నారు. జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల గారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హరి బాబు, నరసింహులు, గణేష్, అన్నం జయ వర్ధన్ పాల్గొనటం జరిగింది.



# కొత్తపేట జనసేనపార్టీ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం వేడుకలు

**- రైతే రాజు.. రైతు దేశానికి వెన్నుముక..**

**- విపరీతమైన సంక్షోభంలో కూడా నిలదొక్కుకొని ఉంటున్నాం అంటే కారణం మనది వ్యవసాయాధారిత దేశం ఉండటం.**

**- నేడు రైతులు అయితే ఎక్కడ కూడా సుఖసంతోషాలతో లేరు.**

**- వారు ఒక ప్రక్క ఆర్థికంగా ఇబ్బందులుతో సతమతం అవుతుంటే, మరొక ప్రక్క ఈ ప్రభుత్వం విధానం మరింత ఇబ్బందికర పరిస్థితులు చూస్తున్నారు.**

**- కౌలు రైతుల పరిస్థితి అయితే మరి దయనీయంగా ఉంది. ప్రభుత్వ సహాయం అందక ఆత్మహత్యలే శరణ్యంగా కనిపిస్తుంది.**

**- వారికి భరోసా నింపడం కోసమే జనసేనపార్టీ ప్రయత్నిస్తుంది.**

**- అధికారం లేకపోయిన మా అధ్యక్షులు కష్టార్జితం వారికి దారపోస్తున్నారు.**

**- అధికారం వస్తే రైతులకు ఫించన్ ఇస్తాము అని చెప్పిన పార్టీ జనసేన పార్టీ.**

**కొత్తపేట, (జనస్వరం) :** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జనసేనపార్టీ ఆదేశాలు మేరకు కొత్తపేట నియోజకవర్గం స్థాయిలో ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ పలివెల గ్రామంలో రైతు దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులును సన్మానించి వారి చేస్తున్న కృషితో పాటు వారి ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి ప్రస్తావించారు. రైతే దేశానికి వెన్నుముక అలాంటి రైతు నేడు ఒక ప్రక్క ఆర్థిక ఇబ్బందులతో, ప్రకృతి వైపరీత్యాలుతో సతమతం అవుతుంటే మరొక పక్క ప్రభుత్వం విధానాలుతో నలిగిపోతున్నారు. ప్రపంచ దేశాలు అన్ని ఆర్థిక మాంద్యం, కరోనా వంటి విపరీతమైన సంక్షోభాలు దెబ్బతింటే మనది వ్యవసాయాధారిత దేశం కనుక అలాంటి పరిస్థితులను ఎదుర్కొని నిలబడగలుగుతున్నాం అంటే రైతే కారణంగా చెప్పుకోవాలి. కానీ నేడు రైతులకు సరైన ప్రభుత్వం సహయం అందటం లేదు. పంటకి గిట్టుబాటు ధర దొరకడం లేదు. రోజులు తరబడి పండించిన పంట గట్టులు మీదే ఉంటుంది. పంట అమ్ముకోవడానికి రైతు చాలా ఇబ్బంది పడుతున్నాడు. కౌలు రైతు పరిస్థితి అయితే మరి దయనీయంగా ఉంది. ప్రభుత్వం ప్రోత్సాహం లేకపోవడంతో ఆత్మహత్యలే శరణ్యంగా వారికి కనిపిస్తున్నాయి. అలాంటి వారికి భరోసా నింపడం కోసమే జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారు. జనసేనకు అధికారం లేకపోయిన అయన కష్టార్జితం కౌలు రైతులు కుటుంబాలకు ఖర్చు చేస్తున్నారు. జనసేనకు అధికారం వస్తే రైతుకు ఫించన్ ఇస్తుంది అని చెప్పిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది జనసేన పార్టీనే. రైతులకు పెద్ద పీటం వేస్తుంది. అన్ని విధాలుగా సహయ సహకారాలు అందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల డేవిడ్, కార్యదర్శులు బొక్కా అదినారాయణ, సంగీత సుభాష్, మండల అధ్యక్షులు చేకూరి కృష్ణంరాజు, తోట స్వామి, నాయకులు చింతపల్లి సత్తిపండు, తుల రాజు, నామాడి శివాజీ, ఐడియా మూర్తి, బండారు అబ్బులు, జంపోలు నాగేశ్వరరావు, ఉండ్రసపు వెంకన్న, కొత్తపల్లి నగేష్, నంబు రవికుమార్, గుర్రాల సతీష్, చిక్కం శివాజీ, బావిశెట్టి తాతాజీ, లంకే ప్రసాద్, కంఠంశెట్టి చంటి, చోడపనేడి ఉమా, పెద్దిరెడ్డి మల్లికార్జున్, అడపా ఆనంద్, మహదస బాబులు, సోము గంగధార్, నాగిరెడ్డి మహేష్. నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# చీమకుర్తిలో జనసేన కార్యలయం ప్రారంభం



**చీమకుర్తి (జనస్వరం) :** దిన్నెపురంలోని నూతనంగా నిర్మించిన జనసేన పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, జిల్లా కార్యదర్శి పెండ్యాల కోటి పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయపాటి అరుణ మాట్లాడుతూ, జనసేన పార్టీ కార్యాలయానికి స్వచ్ఛందంగా స్థలం మరియు కార్యాలయం కట్టించిన తోట సుధాకర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు, వైసిపి పార్టీని అధికారంలో నుంచి దించే వరకు ప్రజలకు కష్టకాలమేనని, ఈ ప్రభుత్వంలో ప్రజలు ఏ ఒక్కరు సంతోషంగా లేరని, కక్ష సాధింపు చర్యలు తప్ప అభివృద్ధి శూన్యం అని మండిపడ్డారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట్యాల కోటి మాట్లాడుతూ వైసీపీ చేస్తున్న దౌర్జన్యాలను ఎండగట్టి ,రాబోయే రోజుల్లో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. చీమకుర్తి మండల అధ్యక్షుడు పల్లపు శివప్రసాద్ మాట్లాడుతూ రబ్బర్ చెప్పులు వేసుకున్న జనసైనికులం ఖద్దరు చొక్కా వేసుకున్న అవినీతి రాజకీయ నాయకులతో పోరాడుతున్నామని రాబోయే రోజుల్లో ఈ అవినీతి రాజకీయాన్ని స్వస్తి చెప్పి జనసేన ప్రభుత్వాన్ని స్థాపిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూతలపాడు మండలం అధ్యక్షులు ముద్రగడ పనింద్ర, మద్దిపాడు మండల అధ్యక్షుడు నున్న బాలసుబ్రమణ్యం, తోట సుధాకర్, టీం 99 సభ్యులు పసుపులేటి హరి,పాలెం సురేష్ బాబు, సూరే ఏడుకొండలు (జిల్లా అధికార ప్రతినిధి) తోట శివాంజనేయులు, ముప్పరాజు వెంకన్న,మాయళ్ల వెంకట్రావు, వీరమాసు వీరాంజనేయులు, లింగశెట్టి కృష్ణ, విన్నకోట కృష్ణ, లింగిశెట్టి సన్నీ, కణాల మహేష్, కణాల మారుతి, చల్లా వెంకట్రావ , తన్నీరు శ్రీకాంత్ చల్లా సురేష్, పల్లపు పూర్ణ, వీర మహిళలు, తోట మహాలక్ష్మి, పల్లపు సుజాత తదితరులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టిక ఆహారం అందించాలి : టి.సి.వరుణ్



**అనంతపురం (జనస్వరం) :** అనంతపురము, నారాయణపురం పంచాయతీ లోని ASR, Gopal నగర్లలో పరిధిలోని గుంతల రహదారులకు మరమ్మత్తులు చేశారు. అనంతరం పలు సమస్యలపై అర్బన్ ఇంచార్జ్, జిల్లా అధ్య క్షులు టి.సి.వరుణ్ పంచాయతీలోని ASR, గోపాల్ నగర్ లలో డ్రైనేజీ, విద్యుత్తు మంచినీటి సమస్యలు అలాగే అంగడివాడి భవనంలో చిన్నారుల మరియు గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం యొక్క వివరాలను అడిగి తెలుసు కున్నారు. నగర అధ్యక్షులు పొదిలి బాబురావు గారు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య మీడియా వారితో మాట్లాడుతూ పారిశుద్ధ సమస్యలతో, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని 2వ వార్డు ల్లోని అంగన్వాడి భవనంలో విద్యుత్తు సరిగా లేకపోవడంతో పాటుగా ప్రతి వీధిలోనూ, డ్రైనేజీలు, కుళ్ళునీరు, చెత్త చెదారాలతో పేరుకుపోయి దోమలు బెడదతో ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. ప్రజా సమస్యలు మీరు గాలికి వదిలేశారని ఏనాడైనా వార్డుల్లో ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి తిరిగారా అని వైసిపి ప్రజా ప్రతినిధులను నిలదీశారు. కేవలం ఓట్లు కోసమే వస్తారని. ప్రజలకు సమస్య వస్తే, కంటికి కనిపించని నాయకులు మీరు.. పరిపాలన సాగించేదని ఇలాంటి దౌర్భాగ్యమైన పరిపాలన ఎన్నడూ చూడ లేదని వార్డులోని స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. అనంతరం %ూూ=% నగర్ ప్రాంతాలలో శిథిలమైన రహదారులకు అనంతపురం అర్బన్ నాయకులు, జనసైనికులు కలసి ఎర్రమట్టి వేసి గోతులను పూడ్చి చదును చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేశులు, దారాజ్ భాష, జిల్లా సంయుక్త కార్యదర్శులు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర కార్యదర్శిలు విశ్వనాథ్, మురళి, లాల్ స్వామి, సంపత్, నగర కార్యదర్శులు వెంకటరమణ, ఆకుల అశోక్, పవన్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్ కుమార్ మరియు నాయకులు రామ్మోహన్, చిరు, పవనిజం రాజు, వడ్డే వెంకటేష్, మల్లీ, నౌషాద్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రక్తంతో నేలను దున్ని,స్వేదంతో సేద్యం చేసే రైతుకి పాదభివందనం

## మాకినీడి శేషకూమారి

**పిఠాపురం (జనస్వరం) :** జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకుని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, పి.ఎ.సి సభ్యులు కొణిదెల నాగబాబు పిలుపుమేరకు పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి గ్రామాల్లో పర్యటించారు. పిఠాపురం మండలం కొత్త సింహాద్రిపురం, దొంత మూరు, గొల్లప్రోలు మం డలం తాటిపర్తి గ్రామాల్లో పర్యటించి వ్యవసాయ క్షేత్రంలో



రైతులకు రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరిచారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడు తూ అధికారం లేకపోయినా రైతులకు పెద్దపీట వేస్తూ, వారిని కష్ట కాలంలో అధుకుంటున్న ఏకైక పార్టీ జనసేన పార్టీ ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు జనసేన అధ్యక్షులు 3000 మంది కుటుంబాలకు, ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు ఇస్తున్నారన్నారు.

# గిట్టుబాటు ధర కల్పించలేని అసమర్థత ముఖ్యమంత్రి జగన్ : టీ.సి.వరుణ్

**అనంతపురం (జనస్వరం) :** అప్పుల ఊబిలో కూరుకుపోయి.. దిక్కు తోచని స్థితిలో బలవన్మరణాలకు పాల్పడిన కవులు రైతులను అక్కున చేర్చుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు అన్నదాతలను ఆదుకొని వ్యవసాయాన్ని పండుగ చేస్తారని జిల్లా అధ్యక్షులు, అనంతపురము అర్బన్ ఇంచార్జ్ టీ.సి.వరుణ్ గారు అన్నారు. జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని జనసేన అధినేత పవన్ కళ్యాణ్, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు నాగబాబు పిలుపు మేరకు నారాయణపురం పంచాయతీలో టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించారు. చీని తోట, కంది చేను, వరిమడి, మిరప, టమోటా పొలాలను సందర్శించి.. రైతులతో కలిసి దుక్కిదున్నారు. అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు పంట నష్టపరిహారం, గిట్టుబాటు ధరలు, కల్తీ విత్తనాలు, ఎరువుల ధరల పెంపు తదితర సమస్యలను శ్రీ టి.సి.వరుణ్ గారికి వివరించారు. అనంతరం మాట్లాడుతూ%ొా% విత్తన పంపిణీ మొదలు చివరి గింజ కొనుగోలు



వరకు రైతు భరోసా కేంద్రాలు చూసుకుంటాయని ముఖ్యమంత్రి మభ్య పెట్టారన్నారు. గ్రామాల్లో ఉన్నవి రైతు భరోసా కేంద్రాలు కాదని.. అవి రైతు మోస కేంద్రాలు అన్నారు. విత్తన పంపిణీ లేదు.. పంట పెట్టేందుకు సహకారం అందించారు.. అతి వృష్టి అనావృష్టిని దాటుకొని పంట చేతికొస్తే గిట్టుబాటు ధర కల్పించారు. మరి ఇవి రైతు మోస కేంద్రాలు కాక ఏమనాలో వైసిపి పెద్దలే చెప్పాలని ప్రశ్నించారు. రైతాంగాన్ని నట్టేట ముంచిన ఈ వైసీపీ ప్రభుత్వానికి రైతులే నడ్డి విరిచే సమయం ఆసన్నమైందన్నారు. రైతుల పక్షాన జనసేన నిలుస్తుందని.. కౌలు రైతులను ఏ విధంగా ఆదుకున్నామో.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత యావత్తు రైతాంగాన్ని అభివృద్ధి పథాన జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు నడిపిస్తారని టీ.సీ.వరుణ్ గారు భరోసా ఇచ్చారు. అనంతరం జాతీయ రైతాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ%ొా% రైతులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, వారికి భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో మరియు తదితరులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మురళి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు కిరణ్ కుమార్, విజయ్ కుమార్, ముప్పురు కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, దరాజ్ భాష, మురళి, లాల్ స్వామి, సంపత్, జక్కిరెడ్డి పద్మ, సువర్ణమ్మ, రూప, అనసూయ, వెంకటరమణ, నెట్టిగంటి హరీష్, ఆకుల అశోక్, నాయకులు రామ్మోహన్, చిరు, పవనిజం రాజు, వడ్డే వెంకటేష్, నజీమ్, హిద్దు, మల్లీ, నౌషాద్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఒంగోలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఒంగోలు, (జనస్వరం) :** ఒంగోలులోని ప్రగతి కాలనీలో ఒంగోలు నియోజకవర్గ జనసేనపార్టీ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ సహకారంతో సెమీ క్రిస్మస్ వేడుక సందర్భంగా ప్రార్థన నిర్వహించి అనంతరం అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు సుంకర సాయి బాబా మాట్లాడుతూ జనసేనపార్టీ సిద్ధాంతాల్లోని కులాలని కలిపే ఆలోచన విధానంలో భాగంగా ఈ సెమీ క్రిస్మస్ వేడుకను జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని మీ అందరి ఆశీస్సులు పవన్ కళ్యాణ్ కీ, జనసేన పార్టీకీ రాబోయే రోజుల్లో ఉండాలి అని అన్నారు. అలాగే బీజేపీ రాష్ట్ర నాయకులు ఖలీఫాతుల్లా బాషా సోదరులు ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి రావడం జరిగింది అని ఆ ప్రభువు ఆశీస్సులు మన అందరికీ ఉండాలి అని, అలానే మీరు అందరు మంచి మనస్సుతో రాష్ట్రంలో ప్రజా సమస్యల మీద పోరాడుతూ బలహీన వర్గాలకు అండగా ఉంటున్న పవన్ కళ్యాణ్ రానున్న రోజుల్లో ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆ ప్రభువుని ప్రార్థించాలని అని అన్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల మాట్లాడుతూ ఆ ప్రభువు చూపిన మార్గంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో జిల్లా లో షేక్ రియాజ్ సారధ్యంలో ముందుకు వెళ్తామని మీ అందరి చల్లని ఆశీస్సులు జనసేన పార్టీ మీద ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి రాయని రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శులు దండే అనిల్ కుమార్, పల్ల ప్రమీల, కార్యనిర్వహణ కమిటీ సభ్యులు బొందిల మధు, ఒంగోలు నగర జనసేనపార్టీ కార్యదర్శులు చంగళశెట్టి సుధాకర్, శబరి తోట, జనసేనపార్టీ సంయుక్త కార్యదర్శులు శ్రీమన్నారాయణ, ఆకుపాటి ఉష, సీనియర్ నాయకురాలు కోసూరి శిరీష, 28 వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, జనసేన నాయకులు భూపతి రమేష్, చైతూ, చెన్ను నరేష్, అవినాష్, వీరమహిళ సుంకర కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంను తరిమికొట్టండి : గునుకుల కిషోర్

**నెల్లూరు (జనస్వరం) :** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ పీఏసీ మెంబర్ నాగబాబు గారి పిలుపుతో ఈ కోవూరు నియోజకవర్గంలోని కొత్త వంగల్లు గ్రామంలో జనసేన మద్దతు దారుడు భక్త వత్సలం, కొంతమంది రైతులను కలిసి వారి కష్టాలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడి దాదాపుగా 60 నుంచి 70% మంది జీవిస్తున్నారు జగన్ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి చాలా కష్టాలను అనుభవిస్తున్నారు. పంట రుణాలు, రైతుల బీమా, ఇన్పుట్ సబ్సిడీ, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపరిహారం లాటివి ఏమీ వారికి లభించడం లేదన్నారు. నకిలీ విత్తనాలతో గిట్టుబాటు ధర లేమితో రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. కరెంటు చార్జీలు పెరిగిపోయి నిర్వహణ వ్యయం పెరిగిపోయి ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయం చేస్తున్న వారిలో దాదాపుగా 90% కౌలుకు చేస్తున్న వారే.. వ్యవసాయ ఖర్చులు పెరిగిపోయి ఎకరాకు దాదాపు రూ 30వేలు పై ఖర్చుపెట్టినా దిగుబడి కి



సరైన ధర లభించక కౌలుదారుల కష్టాలు చెప్పనవసరం లేదు. పవన్ కళ్యాణ్ గారు ఎంతో గొప్ప మనసుతో సొంత సంపాదన నుంచి దాదాపుగా 650 కౌలు రైతుల కుటుంబాలను ఆదుకున్నారు. ఈ వైసిపీ ప్రభుత్వం రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలం అయింది.రైతులు తోలిన ధాన్యానికి సంవత్సరాలు గడిచినా డబ్బులు రాక ఇప్పటికీ ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి. రాష్ట్రంలో మొదటిసారిగా నీరు అందుబాటులో ఉన్నా కూడా ఒక కాపు వదిలేసి క్రాప్ హాలిడే రైతులు స్వచ్ఛందంగా ప్రకటించడం ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. కొత్త వంగల్లో చూసినట్లయితే రైతు కేంద్రాల్లో 258 అమ్మాల్సిన ఎరువు బస్తాలు బ్లాక్ మార్కెట్లో 350 దాకా అమ్ముతున్నారు. వారానికి వెయ్యి బస్తాల పిండి అవసరం అయితే వచ్చేది 200 బస్తాలే అవి కూడా వైసిపి నాయకులకి అందుతున్నాయి. ఏ అధికారం లేకపోయినా దాదాపుగా 650 కుటుంబాలకు లక్ష రూపాయలు సొంత సంపాదన నుంచి సహాయం చేస్తున్న జనసేన పార్టీ కి అవకాశం ఇస్తే భారతదేశ 5వ ప్రధానమంత్రి, 'భారతదేశపు రైతుల విజేత' గా గుర్తింపుపొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజైన ఈ జాతీయ రైతు దినోత్సవంను వేడుకగా జరుపుకునేటట్లు పవన్ కళ్యాణ్ గారు పాటుపడగలరని, గాజు గ్లాసుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా మనవి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గునుకుల కిషోర్ తో మన్నేపల్లి బక్తవత్సలం, వంశీ, ఉమాదేవి, గౌరీ, సుధాకర్, తదితర జనసైనికులు కంథర్, రాజా ప్రతాప్ హేమంత్, షాజహాన్, ఇంతియాజ్, మౌనిష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన అధినేతే అసలైన రైతుబాంధవుడు

## - నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు పాశం నాగబాబు



**నూజివీడు, (జనస్వరం) :** రైతు లేనిదే మనిషి లేడు దేశానికి రైతే వెన్నుముక. రైతు కష్టపడితే తప్ప మన కంచంలోకి అన్నం రాదు. మానవాళిని బ్రతికించే వృత్తిని ఎన్నుకున్న రైతన్నలకు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జనసేనపార్టీ నూజివీడు నియోజకవర్గ నాయకులు పాశం నాగబాబు. జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని ముసునూరు మండలంలోని రమణక్కపేట, అక్కిరెడ్డిగూడెం గ్రామాలలో, నూజివీడు మండల దిగవల్లిలో పాశం నాగబాబు ఆధ్వర్యంలో ఉప్పే శ్రీనివాస్ వ్యవసాయ క్షేత్రంలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి స్థానిక రైతులకు, వ్యవసాయ కూలీలకు స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అన్నదాతల మేలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, తన సొంత కష్టార్జితంతో ఆత్మహత్య చేసుకున్న 3000 కౌలు రైతు కుటుంబాలకు 30కోట్ల ఆర్థిక భరోసా అందిస్తూ వారికి జీవితంపై నమ్మకం కలిగిస్తున్న పవన్ కళ్యాణ్ ని కౌలు రైతుల బంధావుడుగా కొనియాడుతున్నారని, రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజురోజుకీ దిగజారిపోతుందని పరిస్థితుల అధ్వానంగా ఉన్నాయని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని, ధాన్యం కొనుగోలు విషయంలో కూడా రైతులను తేమ శాతం పేరుతో అనేక ఇబ్బందులూ పెడుతూ మిల్లర్ల చుట్టూ తిరిగే పరిస్థితిని నెలకొల్పి రైతులను కన్నీటిపాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక వైపు చేతి వరకు వచ్చిన పంట నోటి వరకు రావడం లేదని, అకాల వర్షాలు తుఫాను వలన రైతాంగం నష్టపోతుందని జనసేన అధికారంలోకి వస్తేనే రైతులను సుభిక్షంగా ఉండేలా చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు చేకూరి సాయి, ఉప్పే శ్రీను, స్వామి, శేషు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, వేట త్రినాథ్, కిషోర్, సతీశ్, వీర మహిళలు లక్ష్మీ, పార్వతీ, నాగేశ్వరమ్మ, జనసైనికులతో పాటు స్థానిక రైతులు, కూలీలు పాల్గొన్నారు.

## అన్నదాతలకు ఘన సత్కారం

**అనంతపురం (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు మరియు నాగబాబు గారి పిలుపు మేరకు ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు జరిగాయి. జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవానీ రవికుమార్ మాట్లాడుతూ ఎంతో మందికి కడుపునిండా అన్నం పెట్టే రైతున్నలు సరైన గిట్టుబాటు ధరలు లేక పురుగుల మందును, పెరుగన్నం అనుకొని మింగేస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతోమంది నాయకులు మారినా రైతన్నలకు న్యాయం జరగడం లేదన్నారు. ఇటీవల కాలంలో చూసుకుంటే ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 3000 వేల మందికి పైగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనతో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు చలించిపోయి వారికి అండగా నేను ఉన్నా అంటూ చనిపోయిన ప్రతి రైతు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో రైతు ప్రభుత్వం జనసేన పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు బాధిత రైతు కుటుంబాలకు న్యాయం జరుగుతుంది అని తెలియజేశారు నిజమైన రాజు రైతే అని కొనియాడారు. కార్యక్రమం అనంతరం భవానీ రవికుమార్ ఆధ్వర్యంలో అన్నదాతలకు ఘన సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు గల్లా హర్ష, జిల్లా కార్యదర్శి సంజీవ రాయుడు, కార్యక్రమాల కమిటీ సభ్యులు రమణ, నగర ప్రధాన కార్యదర్శి రోళ్ల భాస్కర్, కమటం వెంకట నారాయణ, కార్యదర్శులు అంజి, ఆకుల ప్రసాద్, కార్యక్రమాలు కమిటీ సభ్యులు, మధు, చిన్నా, సంతోష్, జిల్లా యువనయకులు సంపత్ రాయల్, నవీన్, చంద్ర శేఖర్, సాయి, రైతులు కొండయ్య, పేట రామకృష్ణ, నారాయణస్వామి, ఎర్రి నగప్ప, పెద్దన్న, రామ చంద్ర రెడ్డి, సురేష్, భాస్కరయ్యా, గోపాల్, దాసరి నిర్మల, ప్రమీల, ఫరీద, లక్ష్మీదేవి, సలక్క, భగ్యమ్మ, సావిత్రి, అర్చన, ఒబులమ్మ, పద్మావతి, అలివేలు, నీలాంబరి సుగుణ తదితరులు పాల్గొన్నారు.



## సుండుపల్లె మండలంలో ఎడ్ల బండ్ల ద్వారా ర్యాలీ



**రాజంపేట (జనస్వరం) :** రైతుల సంక్షేమమే జనసేన పార్టీ లక్ష్యమని జనసేన నాయకులు రామా శ్రీనివాస్ తెలిపారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సుండుపల్లె మండలంలో ఎడ్ల బండ్ల ద్వారా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సుండుపల్లి మండల కేంద్రంలో రైతులను ఘనంగా సన్మానించారు. అలానే కేక్ కట్ చేసి ప్రజలందరికీ పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం జనసేన పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందనీ తెలియజేశారు. చనిపోయిన 3000 మంది రైతు కుటుంబాలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆర్థిక సాయం చేయడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓర్వలేక అనేక కుట్రలు కుతంత్రాలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు అండగా ఉంటుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మచ్చ లక్ష్మీనారాయణ, వంటేరు రాజా, సలీం, రఫీక్,వీరమహిళ రెడ్డిరాణి, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రైతుల కష్టాలు తెలుసుకున్న జనసేన నాయకులు



**ఆత్మకూరు (జనస్వరం) :** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం అనంత సాగరం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ మస్తాన్, అనంతసాగరం మండలంలోని పాత దేవరాయపల్లి బిట్ -1 పంచాయతీలోని మాగాన్ని భూముల్లో పర్యటించి రైతులు, కూలీలను కలిసి జన సేన పార్టీ ప్రభుత్వ అధికారులకు వస్తే రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పడం జరిగింది. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్న రైతులకు తన కష్టార్జితంతో సంపాదించిన డబ్బును 30 కోట్లు డబ్బును 3 వేలుమంది రైతులకు ఒక్కొక్క కుటుంబానికి ఒక లక్ష రూపాయలు ఇస్తున్నారు తెలియ జేయడం జరిగింది. జనసేన ప్రభుత్వ అధికారులకు వస్తే చిన్న కారు సన్న కారు రైతులకు నెలకి 5 వేలు రూపాయలు పెన్షన్ ఇచ్చి, సంవత్సరానికి రైతు భరోసా కింద 8000 రూపాయలు రైతు ఖాతాలో జమ చేస్తామని రైతులు పంట పండించిన తర్వాత పంటను ప్రభుత్వమే కొని దళారులు వ్యవస్థ లేకుండా చేస్తామని చెప్పడం జరిగింది.

## రైతుల వద్దకు నేరుగా వెళ్లి సమస్యలు గురించి తెలుసుకున్న బొబ్బిలి జనసేన నాయకులు



**బొబ్బిలి (జనస్వరం) :** పారాది గ్రామంలో రైతుల వద్దకు నేరుగా వెళ్లి, వారి యొక్క సమస్యలు గురించి తెలుసుకోవడం జరిగింది. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని, బిల్లులు కూడా వేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ మూసివేయడంతో చెరుకు రైతులు పండించిన చెరుకును ఎవరికి పంపించాలో దిక్కుతోచడం లేదని ఆందోళన చెందుతున్నారు. పత్తి పంట రైతులు కూడా తమ పంటను కొనే నాథుడే కరువైపోయాడని, ప్రభుత్వం అస్సలు పట్టించుకోవడంలేదని అసహనం వ్యక్తం చేసారు. పవన్ కళ్యాణ్ గారికి ఈసారి తప్పకుండా ఒక అవకాశం ఇచ్చి ఆయనను గెలిపించుకుంటేనే మా యొక్క రైతు కష్టాలు తీరుతాయని వాళ్ళు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి శ్రీ బాబు పాలూరి అలాగే బొబ్బిలి నాయకులు శ్రీలంక రమేష్ గారు, మండల అధ్యక్షులు సంచన గంగాధర్ గారు. సత్య, మామిడి మర్కెండేయులు, శ్రీరామ్మూర్తి, సత్యనారాయణ, రాజా, సతీష్ మౌళి, బుడి రాజా,అలాగే పారాది కార్యకర్తలు దివ్య, బెల్లాన, శ్రీను సురేష్, అవినాష్, పైడి రాజు, సంతు ఉత్తరావిల్లి తదితర జనసైనికులు పాల్గొని ఈ రైతు దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది.

# రాష్ట్రంలో రైతుల పక్షాన నిలబడే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్

- విజయనగరం నియోజకవర్గం, గుంకలాం గ్రామంలో రైతు దినోత్సవ వేడుకలు
- రైతులను సత్కరించిన జనసేన నాయకులు
- జనసేన రైతుభరోసా యాత్ర ద్వారా పవన్ కళ్యాణ్ చేసే సేవలను రైతులకు వివరించారు
- జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు)



**విజయనగరం, (జనస్వరం) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవంను పురస్కరించు కొని, పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు గుంకలాం గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులతో ముందుగా నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ జనసేన అదినేత పవన్ కళ్యాణ్ తన బంగారు జీవితాన్ని మన బడుగు, బలహీన, అణగారిన వర్గాల కోసం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, రాష్ట్రంలో రైతుల పక్షాన నిలబడే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ప్రభుత్వం చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలకు ఇస్తామన్న నష్టపరిహారం ఇవ్వట్లేదని, రైతు లకు సరియైన గిట్టుబాటు ధర ఇవ్వట్లేదని, ఎరువు లు, విత్తనాలు రైతులకు సరియైన సమయంలో ఇవ్వడంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం విఫలమైందని, కనీసం పంటపొలాలకు ఇస్తామన్న ఉచిత విద్యుత్ కూడా అందించలేక పోతున్నారని,రైతు లేనిదే ప్రభుత్వం లేదని ప్రగద్భాలు పలికే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో అన్ని కొనా ల్లోను విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో రైతు భరోసా యాత్ర పేరుతో చనిపోయిన కౌలురైతు కుటుంబాలను పరామర్శించి, ప్రతీ ఒక్క కుటుంబానికి లక్ష రూపాయల చప్పున ఇస్తూ, ఆ కుటుంబంలో ఉన్న పిల్లల భవిష్యత్ కోసం, చదువుల కోసం ప్రత్యేకమైన నిధిని కూడా పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేశారని, పవన్ కళ్యాణ్ రైతులకోసం చేస్తున్న పలు సేవలను వివరించారు. జనసేన నాయకులు వంక నరసింగరావు మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, అటు వంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అలాగే పవన్ కళ్యాణ్ తన సొంత కష్టార్జితాన్ని రైతులకు సహాయం చేస్తున్న ఆపద్భాదవుడు అని కొనియాడారు. అనంతరం రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా రైతులకు జనసేనపార్టీ నాయకులు లాలిసెట్టి రవితేజ, లోపింటి కళ్యాణ్, ఫిరోజ్, భాస్కర్ సత్కరించారు.

## రైతు సంక్షేమమే జనసేన పార్టీ ప్రధాన అజెండా
### డాక్టర్ మై ఫోర్స్ మహేష్



**మదనపల్లి (జనస్వరం) :** జాతీయ రైతు దినోత్సవ దినోత్సవం పురస్కరించు కొని మదనపల్లి నియోజకవర్గంలోని నిమ్మనపల్లి మండలంలో జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మహేష్ గారి ఆధ్వర్యంలో రైతులతో కలిసి వ్యవసాయ భూములను సందర్శించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి రైతులతో చర్చిస్తూ వారితో మేమేకమై వ్యవసాయం లాభసాటి కావడానికి చేసే విధి విధానాలను రైతులతో సంభాషించడం జరిగింది. అలాగే రైతులతో పాటు సహపంక్తి భోజనాలు రైతులతో పాటు వ్యవసాయ క్షేత్రంలోని భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మహేష్ మాట్లాడుతూ రైతులకు జగన్ మోహన్ రెడ్డి గారి నాన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎలాగైతే రైతు రుణమాఫీ చేశాడో, అలాగే వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు కూడా ఇప్పుడు రైతులున్న కష్ట కాలంలో రైతు రుణమాఫీ చేయాలని వాళ్ళని వాళ్ళ నాన్నని ఆదర్శంగా తీసుకొని రైతు రుణమాఫీ చేయాల్సిందిగా జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అలాగే ముఖ్యంగా రైతులకి గత ప్రభుత్వాలు ఇస్తున్నటువంటి సబ్సిడీ ఏదైతే డ్రిప్ ఇరిగేషన్ కోసం ఇస్తున్నటువంటి సబ్సిడీలు కూడా ఇప్పుడు ఈ ప్రభుత్వం పొందుపరిచిందో వాటిని సత్వరమే ట్రిప్ ఇరిగేషన్ సంబంధించి పూర్తి సబ్సిడీతో రైతులకు సహకరించి రైతులకు ప్రభుత్వం తరపున తోడ్పాటు ఇవ్వాల్సిందిగా జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, ఆర్జే వెంకటే,ష్ శ్రీనివాస్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు రామ్మూర్తి ఆంజనేయులు, మల్లిక, శోభ, రూప, జ్యోతి, యువ నాయకులు గంగాధర్, శ్రీనాథ్, రమణారెడ్డి, మనోజ్ విద్యార్థి నాయకులు నాగేంద్ర, హర్ష, దొబ్బిగానిపల్లి, మనీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను సన్మానించిన ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ రామ్మోహన్ రావు



**ఆమదాలవలస (జనస్వరం) :** నియోజకవర్గ ఇంచార్జ్ రామ్మోహన్ రావు, నియోజకవర్గ నాయకులు పైడి.మురళి మోహన్ మరియు కార్యకర్తల ఆధ్వర్యంలో జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా పొలంలో కొంత మంది రైతుల దగ్గిరకి వెళ్లి మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అంతరం అధినేత చేసిన సేవలు మరియు మన ప్రభుత్వం ఏర్పడ్డాక ఏ విదంగా రైతులకు అండగా ఉంటారో వివరించడం జరిగింది. రైతులకు జనసేనపార్టీ తరుపున గౌరవంగా సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు దనుజయరావు, విజయ్, ఈశ్వర రావు, రాజారావు, కోటేషే, రాము, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## స్వేదం చిందించి నేలపై బంగారు పండించే రైతన్నకు వందనాలు : వాసగిరి మణికంఠ

**గుంతకల్ (జనస్వరం) :** గుంతకల్ నియోజకవర్గం, గుత్తి మండలం, కరిటికొండ గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గుత్తి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో "జాతీయ రైతు దినోత్సవం" పురస్కరించుకొని రైతులతో మమేకమవుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి రైతులతో చర్చించుకుంటూ, గ్రామంలోని వ్యవసాయ భూములను జనసేన నాయకులు జనసైనికులు సందర్శించి అనంతరం రైతన్నలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ రైతులతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని లాభసాటిగా చేసే విధానాలను అమలుపరిచి రైతు సంక్షేమం కోసం జనసేన పార్టీ పని చేస్తుందని భరోసానిచ్చారు, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాల్లో భరోసా నింపేందుకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు "కౌలు రైతు భరోసా యాత్రలో" 3 వేలకు పైగా కుటుంబాలకు ఒకరికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నారు అని తెలియజేశారు. ఏ పార్టీ ఆలోచించని విధంగా రాబోయే రోజుల్లో రైతులకు పెన్షన్ పథకాన్ని కూడా ప్రవేశపెట్టేలా జనసేన పార్టీ కృషి చేస్తుంది అని, అన్నదాత ఆనందంగా ఉన్నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని. వ్యవసాయం ప్రధానమైన మనదేశంలో రైతాంగం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించాలని, ముఖ్యంగా పాలకులు ఆ దిశగా దృష్టి పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభం దిశగా వెళ్తుందని, పంట కాలువల నిర్వహణను విస్మరించారు, రైతు భరోసా కేంద్రాలను ప్రచారం కోసమో, ఇతర అవసరాల కోసం వాడుకుంటున్నారు తప్ప రైతులకు మాత్రం లబ్ధి చేకూరడం లేదు ధాన్యం కొనుగోలు కూడా సక్రమంగా లేదు అమ్మిన ధాన్యానికి ఎప్పుడు డబ్బులు చెల్లిస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొంది, రాష్ట్ర ప్రభుత్వం రైతులను, వ్యవసాయాన్ని ప్రచారం కోసం వాడుకుంటుంది తప్ప వారికి చేయూతనిచ్చి నిలబెట్టడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తుంది అని ఘాటుగా వ్యాఖ్యానించారు%ా% ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ, గుత్తి మండల అధ్యక్షులు చిన్న వెంకటేశులు, గుత్తి పట్టణ అధ్యక్షుడు పాటిల్ సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, గుత్తి మండల ప్రధాన కార్యదర్శి రామచంద్ర ఖాదర్, వలీ, వంశీ, హరికృష్ణ షేక్షావలీ, రఫీ, విజయరాజు, రామకృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉంటుంది : అప్పల నాయుడు

**ఏలూరు (జనస్వరం) :** రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉంటుందని రెడ్డి అప్పల నాయుడు అన్నారు. ఈ సందర్భంగా రైతులు అందరికీ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని రైతు దినోత్సవం అంటే అందరూ సుఖంగా సంతోషంగా ఉండాలని రైతు వారి వారి హక్కులు సాధించుకునేది అని కూడా అర్థం.. ఈరోజు ఆంధ్రప్రదేశ్లో రైతు యొక్క స్థితిగతులు దిగజారేటువంటి పరిస్థితిలో ఉంది.. ఒకవైపునా పండే పంటలకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుటటువంటి మద్దతు ధర ఉన్నప్పటికీ తేమ శాతం ఎక్కువ ఉందని ఆ ఒక్క వంకతో మన ప్రభుత్వం మిల్లర్స్ కుమ్మక్కై ఎవరు స్థాయిలో వారు కటింగ్లు వేస్తూ ఉన్నారు..ఈ పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ గారు కౌలు రైతులు గా ఉన్నటువంటి వారిని చూసుకొని ఉంటుంటే ఈ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో దాదాపు 3,000 మంది పైచిలుకు వారు కౌలు రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారు.. ఎందుకంటే పండించినటువంటి పంటకు గిట్టుబాటు ధర రాక పండినటువంటి పంటను ప్రభుత్వం తీసుకొని సకాలంలో డబ్బులు వేయక వడ్డీలు కట్టలేక ఇంకో వైపున ఎరువులు మందులు సబ్సిడీపై ఇవ్వకపోవడం వల్ల బయట మందులు తీసుకున్నప్పుడు ఎరువులు గాని పురుగు మందులు గాని డూప్లికేట్ రావడం వల్ల ఆశించినంత దిగుబడి రాకపోవడం వల్ల ఎకరానికి పాతిక నుండి 30 బస్తాలు పండినప్పుడు రైతులు కట్టుబాటు కట్టుకుంటూ ఎకరానికి దాదాపు 30 వేల రూపాయలు పెట్టుబడి ఖర్చు పెడుతూ సంవత్సరం



అంతా రైతు పంట పండించి ఆ పండినటువంటి దానితో భార్య పిల్లలను పోషించుకొని మరల పెట్టుబడి కోసం చూసినటువంటి పరిస్థితుల్లో పండించడానికి డబ్బులు సకాలంలో రాకపోవడం వల్ల రాష్ట్రంలో మూడువేల పైచిలుకు మంది ఆత్మహత్యలు చేసుకుంటే ఈ ప్రభుత్వం ఏ విధంగా కూడా స్పందించకపోతున్నారు.. ఆ రైతాంగాన్ని ఆదుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉందని ఈ ప్రభుత్వానికి చలనం లేకపోయినా మానవత్వం మానవతా ఆలోచనలతో మరణించినటువంటి కౌలు రైతు కుటుంబానికి భరోసానివ్వాలి.. వాళ్ళలో ధైర్యం నింపాలి.. వీళ్ళని చూసి మరి ఎవరూ కూడా అలా మరణించకూడదని మా జనసేన పార్టీ అధికారంలో లేకపోయినా ఒక్క ఎమ్మెల్యే లేకపోయినా ఏ చట్టసభల్లో ఎవరూ లేకపోయినా మానవతావాదంతో ప్రతి కుటుంబానికి ఒక లక్ష రూపాయలు రాష్ట్రవ్యాప్తంగా చనిపోయిన కౌలు రైతు కుటుంబాలకి ఇవ్వడం జరిగింది.. అలా ఉంటే అంతర్జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా రైతులందరూ ఎంత ఆనందంగా ఉన్నారో, ఎంత సంతోషంగా ఉన్నారో ఏం బాధలు పడతున్నారో ఈ ప్రభుత్వం సకాలంలో స్పందించి వాళ్లు నష్టపోయినటువంటి పంటకు ఏమన్నా బీమా చెల్లిస్తుందా లేదా పండినటువంటి పంటకి వెంటనే మిల్లర్స్ ద్వారా గాని ప్రభుత్వం గాని డబ్బు చెల్లిస్తుందా అనేది జనసేన కార్యకర్తలుగా మానవతావాదులుగా నాయకులుగా మేము రైతాంగం దగ్గరికి వెళ్లి విషయాలు తెలుసుకుని ఈ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కి గాని ఇండియన్ గవర్నమెంట్ కి గాని ఇంకా ప్రజానీకానికి ఈ రైతు పండించిన వంటి అన్నం తింటున్న ప్రజానీకానికి తెలియాలి.. రైతులు యొక్క కష్టం అని మమ్మల్ని స్టేట్ వైడ్ గా పంపించడం జరిగింది.. ఇక్కడ ఏలూరులో ఉన్నటువంటి చొదిమెళ్ళకు వచ్చామని తెలిపారు.. ఇక్కడ వెంకన్న గారు, కోటేశ్వరరావు గారు, భూషణం గారు, రమేష్ గారు ఇంకొంత మంది రైతు మిత్రులను కలిసాం..కానీ సకాలంలో పంట కి సమయానికి డబ్బులు రాకపోవడం మూడు నాలుగు నెలల టైం పడటం ఆ డబ్బుకి వడ్డీ కట్టలేక రైతులు అప్పుల ఊబిలో కోరికపోవడం జరుగుతుంది.. అందుకనే ఇప్పటికైనా ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి 30 బస్తాలు దాటితే ఈ ప్రభుత్వం తీసుకోదని ఏంటో ఇప్పుడే వింటున్నాం.. గతంలో కాకినాడలో పవన్ కళ్యాణ్ గారి దీక్ష చేసినప్పుడు రైతు భరోసా కూడా రిజర్వేషన్ పేరిట అంటే బీసీలకు ఎస్సీలకి రైతు భరోసా అందేదని, ఓసీలకు రైతు భరోసా రాదు ఎందుకంటే ఓసీలు పండిస్తే 40 బస్తాలు పండుతాయి.. బీసీలు పండిస్తే 20 బస్తాలు పండుతాయి.. మనకైతే ఆ తేడా తెలియదు కానీ జగన్ మోహన్ రెడ్డి గారికి తెలుసు.. ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనలు మార్చుకోవాలని పవన్ కళ్యాణ్ గారు కూడా చెప్పేది రాష్ట్ర ప్రభుత్వం అనేకమంది ఓట్లు వేస్తేనే గెలిచిన పంటలో మరి ఎక్కడ భారతదేశంలో ఏ ప్రభుత్వంలో గాని పంటల్లో కూడా కాస్ట్ నిర్ధారించడం పద్ధతిని ఈ ఆంధ్రప్రదేశ్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చాడు.. ఇప్పటికైనా కళ్ళు తెరిచి నాటకంలో కాకుండా నటించకుండా ప్రజల ఓట్లతో గద్దెనెక్కినటువంటి మీరు ఇప్పటికైనా రైతులు యొక్క బాధలను కనుక్కొని అలాగే ఏలూరు నియోజకవర్గం చూస్తే వెంకటాపురం పంచాయతీ లో పండినటువంటి పంటని హనుమాన్ జంక్షన్ కోరుకొల్లు అక్కడ ఉన్నటువంటి రైస్ మిల్లులకు తీసుకెళ్తున్నారు ఆ ల్యాండ్ కి పక్కన రైస్ మిల్లుకు ఖాళీగా ఉన్నాయి.. మరి దీంట్లో వాళ్ళు ఏమైనా ఎక్కువ పర్సంటేజ్ ఇచ్చారా ? ఈ సివిల్ సప్లై మంత్రి కి ఆ రైస్ మిల్లర్స్ ఏమైనా పర్సంటేజ్ ఇచ్చారా ? అందుకనే ఆ రైస్ మిల్లర్స్ కి పంపిస్తున్నారా ? ఇప్పటికైనా ఈ ప్రభుత్వం సిగ్గు తెచ్చుకోండి.. మంచి బుద్ధి ప్రదర్శించాలని చెప్పి ఆశిస్తూ రైతాంగానికి జనసేన పార్టీ ఎప్పుడు కూడా అండగా ఉంటుందని పవన్ కళ్యాణ్ గారికి హృదయం నిండా రైతాంగమని ఎవరైతే ఎఫెక్ట్ గురవుతున్నారో వారందరూ కూడా పవన్ కళ్యాణ్ గారి హృదయంలో ఉంటారని, రాబోయే ఎటువంటి రోజుల్లో ఒక సుస్థిరమైనటువంటి ప్రభుత్వం ఏర్పాటు చేసే బాధ్యత ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఉందని, రాష్ట్రంలో ఉన్న రౌడీలు క్రిమినల్స్ మాఫియాలందరిని ఇంటికి పంపించాల్సినటువంటి బాధ్యత అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ రైతు సమస్యలన్నీ కూడా మేము నోట్ చేసుకొని మా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.

# జనసేన పార్టీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రైతులకు అంతర్జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు

**పెందుర్తి (జనస్వరం) :** 88 వార్డ్, నరవ గ్రామం లో రైతులకు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపుమేరకు స్థానిక నాయకులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ గారు రైతులను కలిసి వారికి రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, శ్రీకాంత్ గారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపుమేరకు ఈరోజు రైతులు యొక్క పొలము లోకి వెళ్లి స్వయానా రైతులకు అంతర్జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని, రైతే రాజు అనే నినాదం వర్ధిల్లాలి అంటే తప్పకుండా పవన్ కళ్యాణ్ గారు నాయకత్వంలో జనసేన పార్టీ ప్రభుత్వం స్థాపించాలని, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు తన కష్టార్జితం 30 కోట్లు రూపాయలను సుమారు 3 వేలు మరణించిన కౌలు రైతుల కుటుంబాలకు ఇవ్వడం చూస్తుంటే ఆయనకు రైతుల మీద ఉన్న ప్రేమను మనమందరం గుర్తించాలని, ఈరోజు ఈ యొక్క పర్యటనలో రైతుల యొక్క కష్టాలను, రాబోయే ప్రభుత్వాలు రైతులకు ఎటువంటి మౌలిక వసతులు



ఏర్పాటు చేయాలి అని వాటిపై తెలుసుకోవడం జరిగింది అని, ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం వల్ల ఈరోజు రైతులు యొక్క దుస్థితి ఈ విధంగా దిగజారిందని, రైతులను ఓటు వేసే యంత్రాలుగా ఈ ప్రభుత్వాలు చూసాయని, రైతు వృత్తి లాభసాటిగా ఉండి భవిష్యత్తులో యువత దీని వైపు చూసేలాగా ప్రభుత్వాలు కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని, భవిష్యత్తులో జనసేన పార్టీ రైతులపై అనుసరిస్తున్న ప్రభుత్వ విధానాలపై కూడా రైతులకు వివరించడం జరిగిందని మాట్లాడం జరిగింది. స్థానిక నాయకులు బొడ్డు నాయుడు గారు మాట్లాడుతూ ఈ రైతులందరూ కూడా మీ యొక్క ఓటును సరిగ్గా ఉపయోగించుకున్నట్లయితే రాబోయే రోజుల్లో జనసేన పార్టీని మీరు ఆశీర్వదించినట్లయితే రైతులకు మంచి భవిష్యత్తు ఇచ్చే నాయకుడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ రాష్ట్రంగా అవతరిస్తుందని మీరందరూ సహకరించి జనసేన పార్టీ ప్రభుత్వ స్థాపనకు కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారాయి గాని రైతు యొక్క దుస్థితి అలాగనే ఉందని, రోజురోజుకీ రైతు కూలీలు ధరలు పెరుగుతున్నాయి, వ్యవసాయ ఉపయోగించే రసాయనాలు చెల్లె యంత్రాంగాలు అందుబాటులో లేవని, చాలామంది రైతులకు రైతు భరోసా అందడం లేదని, వ్యవసాయం చేయని వాళ్ళు కూడా రైతు భరోసా అందడం వలన మేము చాలా నష్టపోతున్నామని, భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ గారికి సహకరిస్తామని చెప్పడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో గవర శీను, ప్రసాద్, రామ్ మరియు జన సైనికులు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లల టాబ్ లలో జగనన్న స్కామ్

## కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 221వ రోజున 15వ డివిజన్ బాలాజీనగర్ ఆంధ్రాబ్యాంక్ సెంటర్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజా సమస్యల అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ అమెజాన్ వెబ్ సైట్ లో 12వేలకు దొరికే శాంసంగ్ టాబ్లెట్ ఫోన్లను 14వేలకు కొనుగోలు చేసి వైసీపీ ప్రభుత్వం భారీ స్కామ్ కి పాల్పడిందని అన్నారు. ఐదున్నర లక్షల టాబ్ లంటే ఒక్కోటి 9వేలకే దొరుకుతుందని, ఎందుకు అంత ఎక్కువ మొత్తానికి కొనుగోలు చేసారని అన్నారు. ఆ టాబ్ లలో లోడ్ చేసిన కంటెంట్ కు 750 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు పెట్టినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనలు చెప్తున్నాయని, కానీ బైజూస్ సంస్థ మాత్రం ఉచితంగా అందించినట్టు ప్రకటించిందని, ఈ మతలబు ఏమిటని ప్రశ్నించారు. చిన్న పిల్లల చదువులను కూడా స్కామ్ లు చేసుకునేందుకు వైసీపీ ప్రభుత్వం వాడుకుంటోందని, రాష్ట్రంలో ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా అని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రశ్నించారు. స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకుంఠ పురం గ్రామంలో మహిళా రైతులను సన్మానించిన జనసేన నాయకులు



**ప్రత్తిపాడు (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా గొర్లవారిపాలెం గ్రామంలో మరియు పెదకూరపాడు నియోజకవర్గం, అమరావతి మండలం వైకుంఠ పురం గ్రామాల్లో JSP ROYAL SOLDIERS, గుంటూరు రూరల్ మండల జనసేన పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా రైతులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి జనసేన పార్టీ అండగా ఉంటుంది అని, రైతులకు పెన్షన్ స్కీమ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. కనీస మద్దతు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటామని, ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే ఇబ్బందులని ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేసిన సహాయ నిధిని బలోపేతం చేసి రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో %జీూా =ాూా ూాుణ×జు=ా% అధ్యక్షులు అన్నదాసు వెంకట సుబ్బారావు, జనసేన పార్టీ రాష్ట్ర నాయకురాలు శ్రీమతి పాకనాటి రమాదేవి, రెల్లి సంఘం రాష్ట్ర నాయకులు %డ% జిల్లా జనసేన నాయకులు సోమి ఉదయ్ కుమార్, గుంటూరు జిల్లా పార్టీ కార్యదర్శి దేగల లక్ష్మణ్, గుంటూరు, అమరావతి మండలాల పార్టీ అధ్యక్షులు గంధం సురేష్, వాకా అఖిల్, గుంటూరు మండల ఉపాధ్యక్షుడు కూనపురెడ్డి గంగాధర్, కోట కాళి, పగడాల వెంకటేశ్వరరావు, వురుబండి లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# సరైన సబ్సిడీ పథకాలు, ప్రభుత్వ ప్రోత్సాహం లభించక రైతులు క్షీణించిపోతున్నారు

## చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం (జనస్వరం) :** జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలంలోని సిరిగారిపల్లి, సిలోళ్ళపల్లి ,దేవరగుట్టపల్లి గ్రామాల రైతులతో పర్యటిస్తూ రైతులు పడుతున్న కష్టాల గురించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలుసుకున్నారు. అనంతరం మీడియా ముఖ్యంగా మాట్లాడుతూ గ్రామాల్లోని పంట పొలాల్లోకి వెళ్ళి రైతులను, కూలీలను పలుకరించి వారి సమస్యలను, కష్టాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. అక్కడి రైతుల బాధలు చెప్పడం వర్ణనాతీతమని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక రైతులకు మరింత అన్యాయం జరుగుతోంద న్నారు. సరైన సబ్సిడీ పథకాలు, ప్రభుత్వ ప్రోత్సాహం లభించక రైతులు క్షీణించిపోతున్నారని అలాగే గతంలో సబ్సిడీ కింద డ్రిప్ పైపులు అందించేవారని, ఇపుడు అవి కూడా అందించలేని పొలంలో పర్యటిస్తున్నప్పుడు సుంకర సుజాత తన గోడును వెల్లబోసుకుని కన్నీటి పర్యంతమైందని చిలకం మధుసూదన్ రెడ్డి ఈ ప్రభుత్వం పై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతులకు అండగా నిలిచిన ఏకైక పార్టీ జనసేన

### ఎమ్మిగనూరు జనసేన నాయకులు



**ఎమ్మిగనూరు (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, మరియు పీఏసీ సభ్యులు నాగబాబు, పిలుపు మేరకు నియోజకవర్గ ఇంచార్జ్ రేఖ గౌడ్ ఆదేశాల మేరకు జాతీయ రైతు దినోత్సవాని పురస్కరించుకుని నియోజక వర్గంలోని రైతులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు రాష్ట్ర చేనేత వికాస్ రాష్ట్ర కార్యదర్శి కాసా రవి ప్రకాష్, పార్టీ సీనియర్ నాయకులు కరణం రవి, లు మాట్లాడుతూ రైతుల కష్టాలను గుర్తించి రైతులకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారని అన్నారు. రాష్ట్ర రాజకీయలో ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ నాయకుడు కూడా ఇప్పటి వరకు సొంత డబ్బులు ఇవ్వలేదని కానీ మా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారు తన సొంత డబ్బులను చనిపోయిన కౌలు రైతులకు ఇచ్చి వారి కుటుంబాలకు భరోసా నిస్తున్నా ఏకైక నాయకుడు మా పవన్ కళ్యాణ్ గారిని కొనియాడారు. అధికారం కానీ ప్రతిపక్షం కూడా లేనప్పటికీ రైతులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ కి రైతులు అండగా ఉండి వచ్చే 2024 ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించి ప్రజా ప్రభుత్వంలో భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షబ్బీర్, వినయ్, నరేష్, షబ్బీర్ మరియు రైతులు హనుమంతు, గిడ్డయ్య, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## మన రైతులను సన్మానించుకోవడం బాధ్యత



**విజయనగరం (జనస్వరం) :** గంట్యాడ మండలంలో వెలగాడ గ్రామం, తమరపల్లి గ్రామం లో రైతులను సన్మానించడం జరిగింది. జిల్లా సీనియర్ నాయకులు డా.రవికుమార్ మిడతాన మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతు,అహర్నిశలు కష్టపడితే తప్ప మనం తినే కంచంలోకి అన్నం రాదు.ఈ రోజు దేశ వ్యాప్తంగా ఆరోగ్యంగా కడుపు నిండా అన్నం తింటున్నామంటే అది రైతు వల్లే. అలాంటి రైతుకి మనం ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని అన్నారు. భారత మాజీ ప్రధాని చరణ్‌సింగ్ జన్మదినమైన డిసెంబర్ 23న రైతు దినోత్సవం జరుపుకొంటారు. చౌదరి చరణ్ సింగ్ భారత దేశానికి 5వ ప్రధాన మంత్రి. చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందరీ చట్టం రద్దు అయి కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చింది. రైతులకు బ్యాంకు రుణాలు అందించే విధానం ప్రవేశ పెట్టడం జరిగింది. రైతుల గురించి, వ్యవసాయ రంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి చరణ్‌సింగ్ కృషి చేశారు. దీంతో చరణ్ సింగ్ రైతు బంధుగా పేరుతెచ్చుకున్నారు. చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వం ఆయన జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించింది. చరణ్ సింగ్ సమాధిని కిసాన్ ఘాట్ అని పిలుస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కిరణ్ ప్రసాద్, చేనేత విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ ప్రియాంక మండల నాయకులు పిట్ట బాలు, చౌడువాడ రాంబాబు, చిన్ని కృష్ణ, సుంకరి కోటి, పొట్నూరు చంటి, పండు, శ్రీను, హరీష్ నాని, గుద్దుల ఈశ్వరరావు, జానీ, శ్రీను, కోరాడ గణేష్,కే దాసు, పడాల శివకుమార్, పైడ్రాజు, అప్పన్న దొర, నాగిరెడ్డి కాళీ,సత్తిబాబు రుద్ర, పసుమర్తి సాయి, నాగు బిల్లి శంకర్రావు, దాట్ల గంగరాజు, గారి గౌర్నాయుడు, పిట్ట రఘు, వారబోయిన గంగరాజు జన సైనికులు పాల్గొన్నారు.

## రైతులకు పనిముట్లు అందజేత

**శృంగవరపుకోట (జనస్వరం) :** నియోజకవర్గ వేపాడ మండలం మరియు ఎల్ కోట మండలం రెండు మండల ఆధ్వర్యంలో ప్రపంచ రైతు దినోత్సవం జరపడం జరిగినది. ప్రతి ఒక్క రైతుని సన్మానిస్తూ కొన్ని పనిముట్లు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమానికి రెండు మండలాల జనసేన నాయకులు సుంకరి అప్పారావు, ఎల్ కోట మండల నాయకులు షేక్ ఫిరోజ్, జనసేన సీనియర్ నాయకులు రామెల్ల శివాజీ, జొన్నపల్లి సత్తిబాబు, ఎల్ కోట మండల సీనియర్ నాయకులు అలమండ రాంబాబు, వీర మహిళలు సగ్గుబిండి వెంకటలక్ష్మి, ఈర్రా వెంకటలక్ష్మి, అడపా కళ్యాణి, నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై నిత్యం పోరాడుతన్న జనసేనపార్టీ : పాశం నాగబాబు



**నూజివీడు (జనస్వరం) :** రైతుల సమస్యలపై నిత్యం పోరాడుతూ వారి కోసం ఆర్థిక సంక్షేమ నిధి ఏర్పాటు చేసి అండగా నిలబడుతున్న అధినేత పవన్ కళ్యాణ్ గారే అసలైన రైతుబంధవుడు – నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు పాశం నాగబాబు. ఆయన మాట్లాడుతూ రైతు లేనిదే మనిషి లేడు దేశానికి రైతే వెన్నుముక .రైతు కష్టపడితే తప్ప మన కంచంలోకి అన్నం రాదు. మానవాళిని బ్రతికించే వృత్తిని ఎన్నుకున్న రైతన్నలకు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని ముసునూరు మండలంలోని రమణక్కపేట, అక్కిరెడ్డిగూడెం గ్రామాలలో, నూజి వీడు మండల దిగవల్లిలో పాశం నాగబాబు ఆధ్వర్యంలో ఉప్పే శ్రీనివాస్ గారి వ్యవసాయ క్షేత్రం లో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి స్థానిక రైతులకు, వ్యవసాయ కూలీలకు స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు అన్నదాతల మేలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, తన సొంత కష్టార్జితంతో ఆత్మహత్య చేసుకున్న 3000 కౌలు రైతు కుటుంబాలకు 30కోట్ల ఆర్థిక భరోసా అందిస్తూ వారికి జీవితంపై నమ్మకం కలిగిస్తున్న పవన్ కళ్యాణ్ గారిని కౌలు రైతుల బంధావుడుగా కొనియాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజురోజుకీ దిగజారిపోతుందని పరిస్థితుల అధ్వానంగా ఉన్నాయని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని ధాన్యం కొనుగోలు విషయంలో కూడా రైతులను తేమ శాతం పేరుతో అనేక ఇబ్బందులూ పెడుతూ మిల్లర్ల చుట్టూ తిరిగే పరిస్థితిని నెలకొల్పి రైతులను కన్నీటిపాలు చేస్తున్నారు ఒక వైపు చేతి వరకు వచ్చిన పంట నోటి వరకు రావడం లేదని, అకాల వర్షాలు తుఫాను వలన రైతాంగం నష్టపో తుందని జనసేన అధికారంలోకి వస్తేనే రైతులను సుభిక్షంగా ఉండేలా చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చేకూరి సాయి, ఉప్పే శ్రీను,స్వామి,శేషు, సత్యనారాయణ, నాగేశ్వరరావు,వేట త్రినాధ్,కిషోర్, సతీశ్, వీర మహిళలు లక్ష్మీ, పార్వతీ, నాగేశ్వరమ్మ, జనసైనికు లతో పాటు స్థానిక రైతులు, కూలీలు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవం సందర్భంగా అన్నదాతకు శింగనమల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**శింగనమల (జనస్వరం) :** నార్పల మండలంలో జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ గ్రామాలలో రైతులతో వారి పొలంలోనే నేరుగా కలవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా రైతుల కష్టాలను తెలుసుకొని ప్రభుత్వం రైతులకు ఎటువంటి సహకారం అందిస్తే లాభసాటిగా వ్యవసాయం మారుతుందో తెలుసుకొనడమైనది. వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా చర్యలు చేపడతామని జనసేన పార్టీ తరఫున హామీ ఇవ్వడం జరిగింది. అలాగే జనసేన పార్టీ రైతుల పక్షపాతి అని దానికి నిదర్శనం రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మ హత్య చేసుకున్న దాదాపు 650 మంది కౌలు రైతు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున 6 కోట్ల 50 లక్షల రూపాయలు ఇప్పటివరకు జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇవ్వడం జరిగింది. అలాగే వారి పిల్లల చదువుల కోసం జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం కూడా జరిగింది .అధికారంలో లేకున్నా తన సొంత కష్టార్జితాన్ని అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు అందించడం ద్వారా రైతుల పట్ల జనసేన పార్టీకి మరియు అధినాయకుడు పవన్ కళ్యాణ్ కి ఉన్న అంకిత భావానికి నిదర్శనమన్నారు. అలాగే 55 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకి 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలనే పథకాన్ని భారత దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టలేదని జనసేన పార్టీ తన మేనిఫెస్టోలో ఉంచడం రైతుల పట్ల జనసేన ప్రభుత్వం వస్తే ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తుందో తెలుస్తోందన్నారు.వ్యవసాయాన్ని ఉపాధి హామీ పథకం కింద చేర్చడం ద్వారా రైతులపై కూలీల కొరతతో పాటు పెట్టుబడి భారం తగ్గించి వ్యవసాయం చేయడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు జనసేనా పార్టీ అధికారంలోకి రాగానే చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వినోదం బయన్న శివయ్య చెన్నకేశవులు బయన్న జిల్లా కార్యదర్శి చొప్పా చంద్ర నార్పల మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ పొన్ను తోటరామయ్య నారాయణస్వామి లోకేష్ కిరణ్ నవీన్ బ్రహ్మ రమణ రాకేష్ మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## రైతుల పక్షాన నిలబడే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ : త్యాడ రామకృష్ణారావు



**విజయనగరం (జనస్వరం) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవంను పురస్కరించుకొని, పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు గుంకలాం గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులతో ముందుగా నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ జనసేన అదినేత పవన్ కళ్యాణ్ తన బంగారు జీవితాన్ని మన బడుగు, బలహీన, అణగారిన వర్గాల కోసం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, రాష్ట్రంలో రైతుల పక్షాన నిలబడే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ప్రభుత్వం చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలకు ఇస్తామన్న నష్టపరిహారం ఇవ్వట్లేదని,రైతులకు సరియైన గిట్టుబాటు ధర ఇవ్వట్లేదని,ఎరువులు,విత్తనాలు రైతులకు సరియైన సమయంలో ఇవ్వడంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం విఫలమైందని,కనీసం పంటపొలాలకు ఇస్తామన్న ఉచిత విద్యుత్ కూడా అందించలేక పోతున్నారని,రైతు లేనిదే ప్రభుత్వం లేదని ప్రగద్భాలు పలికే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో అన్ని కొనాల్లోను విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో రైతు భరోసా యాత్ర పేరుతో చనిపోయిన కౌలు రైతు కుటుంబాలను పరామర్శించి, ప్రతీ ఒక్క కుటుంబానికి లక్ష రూపాయల చప్పున ఇస్తూ,ఆ కుటుంబంలో ఉన్న పిల్లల భవిష్యత్ కోసం, చదువులకోసం ప్రత్యేకమైన నిధిని కూడా పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేశారని, పవన్ కళ్యాణ్ రైతులకోసం చేస్తున్న పలు సేవలను వివరించారు. మరో నాయకులు వంక నరసింగరావు మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, అటువంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు, పవన్ కళ్యాణ్ తన సొంత కష్టార్జితాన్ని రైతులకు సహాయం చేస్తున్న ఆపద్భాదవుడు అని కొనియాడారు. అనంతరం రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా రైతులకు జనసేన పార్టీ నాయకులు లాలిసెట్టి రవితేజ, లోపింటి కళ్యాణ్, ఫిరోజ్, భాస్కర్ సత్కరించారు.

## చీపురుపల్లి నియోజక వర్గం, మెరకముడుదాం మండలం ఇప్పలవలస గ్రామంలో రైతు దినోత్సవ వేడుకలు

**విజయనగరం (జనస్వరం) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవంను పురస్కరించుకొని, పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మెరకముడిదం మండలం ఇప్పలవలసా గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు మరియు రౌతు కృష్ణవేణి ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులతో ముందుగా మండల అధ్యక్షులు నాయకులు రౌతు క్రిష్ణ వేణి, రేగిడి లక్ష్మణరావు గారు విజయనగరం జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి ,,మాట్లాడుతూ జనసేన అదినేత పవన్ కళ్యాణ్ తన బంగారు జీవితాన్ని మన బడుగు, బలహీన,అణగారిన వర్గాల కోసం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, రాష్ట్రంలో రైతుల పక్షాన నిలబడే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ప్రభుత్వం చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలకు ఇస్తామన్న నష్టపరి హారం ఇవ్వట్లేదని, రైతులకు సరియైన గిట్టుబాటు ధర ఇవ్వట్లేదని, ఎరువులు, విత్తనాలు రైతులకు సరియైన సమయంలో ఇవ్వడంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం విఫలమైందని, కనీసం పంటపొలాలకు ఇస్తామన్న ఉచిత విద్యుత్ కూడా అందించలేక పోతున్నారని,రైతు లేనిదే ప్రభుత్వం లేదని ప్రగద్భాలు పలికే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో అన్ని కొనాల్లోను విఫల మైందని అన్నారు. రాష్ట్రంలో రైతు భరోసా యాత్ర పేరుతో చనిపోయిన కౌలు రైతు కుటుంబాలను పరామర్శించి, ప్రతీ ఒక్క కుటుంబానికి లక్ష రూపాయల చప్పున ఇస్తూ,ఆ కుటుంబంలో ఉన్న పిల్లల భవిష్యత్ కోసం, చదువులకోసం ప్రత్యేకమైన నిధిని కూడా పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేశారని, పవన్ కళ్యాణ్ రైతులకోసం చేస్తున్న పలు సేవలను వివరించారు. మరో నాయకులు సాసుబిల్లీ రామునాయుడు మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, అటువంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు, పవన్ కళ్యాణ్ తన సొంత కష్టార్జితాన్ని రైతులకు సహాయం చేస్తున్న ఆపద్భాదవుడు అని కొనియాడారు. అనంతరం రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతులకు వినోద్, చిన్నం నాయుడు, బంటుపల్లి శంకర్, లంక పేట రామకృష్ణ, పైల ధనుంజయ్, చిన్నమనాయుడు, కర్లం, పి సత్యనారాయణ జనసేన పార్టీ నాయకులు సత్కరించారు, ఈ కార్యక్రమంలో మెరకముడదం మండలం జనసేన నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు, వీర మహిళలు



# రాజానగరం నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా "జాతీయ రైతు దినోత్సవం"

**రాజానగరం, (జనస్వరం) :** భారతదేశ ఐదవ ప్రధాని "చౌదరి చరణ్ సింగ్" వారు వ్యవసాయ రంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పులు, చేపట్టిన పలు సంస్కరణలకు గౌరవ సూచికంగా జరుపుకునే "జాతీయ రైతు దినోత్సవం" రాజానగరం నియోజకవర్గంలో జనసేనపార్టీ పక్షాన, జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ "జాతీయ రైతు దినోత్సవం" అత్యంత అట్టహాసంగా కన్నుల పండుగలా జరిగింది. కోరుకొండ మండలం, గాదరాడ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలో బత్తుల బలరామకృష్ణ ఎడ్లబండి పై ఎక్కి స్వయంగా తోలుతూ జనసేన జెండాలతో అలంకరించిన గారడీతో ఊరేగింపుతో, జనసేన జెండాలు అమర్చిన పలు ఎడ్ల బళ్లను జనసేన నాయకులు, వీరమహిళలు ఎడ్ల బళ్ళు తోలుతూ బాణసంచా పేల్చుతూ సభ ప్రాంగణానికి చేరుకున్న వందలాది రైతులు, వేలాది జనశ్రేణులు,నాయకులు నడుమ బత్తుల దంపతులు సభ ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం సభా వేదికపై వీరమహిళలు, రైతుసంఘం నాయకులు, రైతులచే "జ్యోతి ప్రజ్వలన" అనంతరం పలు సంస్కృతి కార్యక్రమాలైన కూచిపూడి నాట్యం, భరతనాట్యం, జానపద నృత్యాలు, జానపద గేయాలతో రైతులను గౌరవించే విధంగా, దేశానికి అన్నం పెట్టిన వారిచేసిన సేవలను



స్మరించుకుంటూ కార్యక్రమం ముందుకు సాగింది. అనంతరం పలువురు రైతు సంఘం నాయకులు, జనసేన నాయకులు ప్రసంగించిన మీదట బత్తుల బలరామకృష్ణ ప్రసంగిస్తూ దేశానికి అన్నం పెడుతున్న రైతన్న దేశానికి వెన్నుముక లాంటివాడని, రైతు లేనిదే దేశం లేదని, ఈరోజు రైతాంగం పూర్తిగా దిక్కుతోచని స్థితిలో ఉండి, గిట్టుబాటు ధర లేక, నాణ్యమైన విత్తనాలు దొరక్క, ఎరువులు, పురుగుమందులు రేట్లు భారీగా పెరిగి, అవి కూడా కల్తీ విత్తనాలు దొరకడం వల్ల దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్న రైతుకు, పకృతి వైపరీత్యాలు సంభవించి రైతు అనేక ఇబ్బందులు పడుతున్న ఈ ప్రభుత్వం రైతాంగానికి ఏమాత్రం సహకరించడం లేదని, ఈ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వంగా మారి, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల రైతు కుటుంబాలు దుర్భరమైన జీవితాలన్ని అనుభవిస్తూ, అప్పులపాలు అయిపోయాయని, రైతులను అప్పులు ఊబిలో కోరుకుని పోయేలా చేసింది ఈ ప్రభుత్వమనీ, ఈ ప్రభుత్వం వచ్చాక ఏ రైతు సుభిక్షంగా లేదని, రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబించడం వల్ల రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నాడని, ఈ పరిస్థితుల నుండి గట్టెక్కాలంటే వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, అనునిత్యం రైతాంగం గురించి కొత్త విధానాలు తీసుకొస్తూ, వ్యవసాయానికి పెద్ద పీట వేస్తున్న జనసేన పార్టీని ఆదరించి, నీతి నిజాయితీపరుడు, రైతు బాంధవుడైన పవన్ కళ్యాణ్ కి ఒక అవకాశం ఇచ్చి ఆయనను ముఖ్యమంత్రిని చేయాలని రైతులకు బత్తుల బలరామకృష్ణ విజ్ఞప్తి చేశారు. అనంతరం నియోజకవర్గ నలుమూలల ఉన్న రైతులకు చిరు సత్కారం అనగా నూతన వస్త్రములు అందించి, మెమోంటో ని బహుకరించి వారిని సత్కరించడం జరిగింది. వచ్చిన వారందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. ట్రాక్టర్లు, వరికోసే యంత్రాలు, వ్యవసాయానికి సంబంధించిన పలు పరికరాలు, పలు యంత్రాలు, ఎడ్ల బళ్ళు, వ్యవసాయ ఆధారిత పరికరాలు, పురుగుల మందులు, ఎరువులు, నర్సరీ మొక్కలు, స్టాల్స్ గా ఏర్పాటు చేసి భారీ ఎగ్జిబిషన్ గా హైలైట్ చేసిన విధానం పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ "జాతీయ రైతు దినోత్సవం" ఇంతటి ఘనవిజయం చేసిన ప్రతిఒక్కరికీ బత్తుల బలరామకృష్ణ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా రైతులు, వందలాది జనసేన నాయకులు, నియోజకవర్గ నలుమూలల నుండి బైక్లు, కార్లలో వచ్చి జనసైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కనీవినీ ఎరుగని రీతిలో కన్నుల పండుగలా భారీ స్థాయిలో విజయవంతం చేశారు.

# జనసేన ఇంచార్జ్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం వేడుకలు



**రాప్తాడు, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గంలో జాతీయ రైతు దినోత్సవంను రాప్తాడు నియోజకవర్గ ఇంచార్జ్ సాకే పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిపారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లోని పంట పొలాల్లోకి వెళ్ళి రైతులను, కూలీలను పలుకరించి వారి సమస్యలను, కష్టాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రంలో రైతుల బాధలు చెప్పడం వర్ణనాతీతమని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక రైతులకు మరింత అన్యాయం జరుగుతోందని అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో సరైన సబ్సిడీ పథకాలు, ప్రభుత్వ ప్రోత్సాహం లభించక రైతులు క్షీణించిపోతున్నారు. దేశంలోనే అత్యంత కరువు ప్రాంతం, అత్యల్ప వర్షపాతం కలిగిన రాప్తాడు నియోజకవర్గంలో గతంలో సబ్సిడీ కింద డ్రిప్ పైపులు అందించేవారని, ఇపుడు అవి కూడా అందించలేని ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం మన దౌర్భాగ్యం అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వ్యవసాయానికి సరైన ప్రోత్సాహం అందించకపోవడంతో రైతులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిపోతున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకంలో కూడా వైసీపీ నాయకుల అవినీతిని కళ్ళారా చూస్తున్న పరిస్థితి అన్నారు. గతంలో జగన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో రైతు భరోసా 12500 రూ. ఇస్తామని చెప్పి రైతులను నమ్మబలికి అధికారంలోకి వచ్చారు. తీరా రైతులను మోసం చేస్తూ కేంద్రం ఇచ్చే %ఎవీ% కిసాన్ 6000 రూ. కలిపి ఇవ్వడం దుర్మార్గమైన చర్య అన్నారు. రైతులను మోసం చేయడమే అని ధ్వజమెత్తారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు కౌలు రైతు భరోసా యాత్ర గురించి వివరించి, 3000 మంది కౌలు రైతు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు ఇస్తున్నారని తెలియజేశారు. అలాగే మొదటి విడత కార్యక్రమం మన రాప్తాడు నియోజకవర్గంలో జరగడం, 31 మందికి చెక్కులు ఇవ్వడం గూర్చి తెలియజేశారు. జనసేనపార్టీ తరుపున సేంద్రీయ వ్యవసాయం గురించి, ప్రకృతి వ్యసాయయం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, చింత రామచంద్ర, సదా, ముస్తాఫా, %ఎ%. రామకృష్ణ, పి. రవికుమార్, రజాక్ పాల్గొనడం జరిగింది.

# మార్కాపురం జనసేన నాయకుల ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం వేడుకలు

**మార్కాపురం, (జనస్వరం) :** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాధ్ సూచనల మేరకు మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల్లో రైతులతో మమేకమై గ్రామాల్లోని పంట పొలాలను జనసేన నాయకులు సందర్శించడం జరిగింది. అలాగే రైతన్నలు వారి యొక్క పంట నష్టాలను వ్యక్తపరిచారు. లక్షలాది ఎకరాల భూమిని సాగులోకి తీసుకొచ్చే కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు నేనున్నానంటూ భరోసా కలిపించి ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు అందజేసిన జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్. వారు రైతు కుటుంబాల కోసం పరితపిస్తున్న ప్రణాళికలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ షాధిక్, మార్కాపురం మండల అధ్యక్షులు తాటి రమేష్, పేరూరి రమేష్, సోను, చాతరాసి సుబ్బారావు, పగడాల కాశి రావు,గంగుల శివ, పగడాల వెంకటేష్, పగడాల శ్రీను, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



# చీపురుపల్లి నియోజకవర్గంలో రైతులను సన్మానించిన జనసేన నాయకులు

**చీపురుపల్లి (జనస్వరం) :** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా చీపురుపల్లి మండల జనసేన పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు విసినిగిరి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో రైతు దినోత్సవ కార్యక్రమం జరిగింది. మండలంలో కొంత మంది రైతులకు సన్మానం జరిపారు. ఈ కార్యక్రమంలో విసినిగిరి శ్రీనుగారు, తుమ్మగంటి సూరి నాయుడు గారు మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం రైతులను మర్చిపోయిందని, రైతులకి ఇవ్వాల్సిన పరిహారాలు ఇవ్వడం కూడా మర్చిపోయిందని, కనీసం గిట్టు బాటు ధర ఇవ్వకుండా, రైతుల నుండి ధాన్యం కూడా కొనుగోలు చేసే పరిస్థితిలో కూడా లేదు అని చెప్పారు. ఈ ప్రభుత్వం



వచ్చిన 3 న్నర సంవత్సరం లో రాష్ట్రంలో 3000 మంది కౌలు రైతులు ఆత్మహత్య లు చేసుకుంటే కనీసం పట్టించుకోలేదని అన్నారు. వారిని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు కుటుంబానికి 1 లక్ష చొప్పున 30 కోట్లు పరిహారం ఇస్తుంటే ఈ ప్రభుత్వం పవన్ కళ్యాణ్ గారిని విమర్శించే పనిలో ఉందే గానీ, రాష్ట్రం ని పట్టించుకోవట్లేదు అని చెప్పారు. అలాగే జనసేన ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రైతులకు ఉచిత సోలార్ యూనిట్లు అలాగే, 60 సంవత్సరాలు దాటిన కౌలు రైతులకు నెలకు 5000 ఇస్తారు అని, అలాగే వ్యవసాయం చేయాలి అనుకునే యువ రైతులకి ప్రభుత్వ భూమిని లీజకు ఇచ్చి వారిని ప్రోత్సహిస్తాం అని చెప్పారు. ఈ కార్యక్రమం లో %ట%. సూరి నాయుడు గారు, రామచంద్ర రాజు గారు, ఆదినారాయణ గారు, రామ చంద్ర రావు గారు, లక్ష్మణ నాయుడు, తవిటి నాయుడు, కిరణ్, నరసింహ అలాగే జనసైనికులు పాల్గొన్నారు.

# రైతు ఆపద్బాంధవుడు పవన్ కళ్యాణ్ : డా.యుగంధర్ పొన్న

**గంగాధర నెల్లూరు (జనస్వరం) :** కార్వేటి నగరం మండలం, పద్మ సరస్సు గ్రామంలో రైతు కోసం జనసేన కార్యక్రమానికి నియోజకవర్గం ఇంచార్జి డా. యుగంధర్ పొన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న రైతులకు రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డా. యుగంధర్ మాట్లాడుతూ.. వ్యవసాయం ప్రతిక్షణం ఎగిసిపడే కెరటం, ప్రపంచానికి సాయం చేయడానికి ప్రతిసారి పడి లేస్తుంది, అందుకే అది అమృతం.. అందరికీ రైతన్న ఆదర్శం అని తెలిపారు. వ్యవసాయం అనే పదంలోనే సాయం ఉంది, అగ్రికల్చర్ అనే మాటలోనే కల్చర్ ఉంది. ప్రపంచానికి కల్చర్ని, సాయం చేసే గుణాన్ని నేర్పిన ఒకే ఒక్క స్ఫూర్తి రైతన్న అని కొనియాడారు. ఈ ప్రపంచంలో అందరూ మట్టిని మట్టిలా చూస్తే, కేవలం రైతు మాత్రమే మట్టిని బంగారంలా బంగారం పండిస్తాడని తెలిపారు. మనం నిలబడటానికి ఆధారం అయిన నేల నుంచి సిరులు పండించే శ్రామికుడు రైతు. మనం జీవించడానికి అవసరమైన శక్తిని ఇచ్చే ఆహారాన్ని సమకూర్చే అన్నదాత రైతు. మనం శ్వాసించడానికి ప్రాణ వాయువును ఇచ్చే మొక్కలను పెంచే ప్రకృతి పుత్రుడు రైతని తెలియజేసారు. ప్రకృతి విలయాలకు ఎదురొడ్డి పంట సాగు చేసే సైనికుడు రైతు. పక్షులను, పశువులను మచ్చిక చేసుకుని కాపాడే జంతు ప్రేమికుడు రైతు. వ్యవసాయం తన వృత్తి, తోటి మనిషికి సాయం తన ప్రవృత్తని కొనియాడారు. దేశానికి అన్నం పెట్టడం కోసం అన్నపానీయాలు మరిచిపోయి, అహర్నిశలు కృషి చేసే రైతన్నకు వందనాలని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతు, నేడు ఆకలితో అలమటిస్తున్నాడు. ప్రజల ఆకలి తీర్చే వ్యవసాయదారుడు, నేడు పరాయి కుతంత్రాలకు బలి అవుతున్నాడు. పంటనే నమ్ముకున్న కృషివలుడు, నేడు ప్రకృతి విలయాలకు విలవిలలాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేసారు. ఉద్యోగికి సెలవొచ్చినా కంపెనీలకి తాళం పడినా ప్రభుత్వాలే స్తంభించినా ఆగిన ప్రపంచాన్ని నడిపించేందుకు పరిగెత్తేవాడే రైతన్న అని సంతోషం వ్యక్తం చేసారు.

# వీధి దీపాల వంటి కనీస సౌకర్యాలకు నోచుకోని గ్రామాలెన్నో : నలిశెట్టి శ్రీధర్

**ఆత్మకూరు (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 41వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అనంతరాయని ఏని, పంట వీధి ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి జనసేన పార్టీ కరపత్రాలను పంచుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేస్తూ పవనన్న ప్రజాబాట సాగుతుంది. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరపున తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇవ్వడం జరిగింది. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా డ్రైనేజీ సౌకర్యం, వీధి దీపాల వంటి కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు. సకల సౌకర్యాలతో, ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ నాయకులు వంశీ, చంద్ర, నాగరాజు, ఆనంద్, భాను,హజరత్, తదితరులు పాల్గొన్నారు.



## సర్వరంగ సమగ్ర అభివృద్ధి జనసేనకే సాధ్యం



**గంగాధర్ నెల్లూరు (జనస్వరం) :** పెనుమూరు మండలం తెలివి రెడ్డిపల్లి పంచాయితీ మలిరెడ్డిపల్లి గ్రామంలో చాలా సంవత్సరాలుగా రోడ్డు విరువైపులా ముళ్ళ చెట్లు పొదలు నిండుకొని ఉన్న ప్రాంతాన్ని నియోజకవర్గ ఇన్చార్జి సందర్శించారు. మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో చెరువు కట్టమీద ఉన్న రోడ్డు కి ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను జేసిబితో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా యుగంధర్ పొన్న మాట్లాడుతూ సర్వరంగ సమగ్ర అభివృద్ధి గ్రామాల్లో జరగాలంటే పవన్ కళ్యాణ్ గారికి పట్టం కట్టాలని ఉద్బోధించారు. గ్రామీణ రహదారులు లేనిదే అభివృద్ధి లేదని తెలిపారు. మల్రెడ్డిపల్లి వాసులకు అండగా జనసేన ఉంటుందని, జనసేన సేవకే గాని సంపాదనకు కాదని ప్రతి కార్యక్రమంలో నిరూపితమవుతుందని తెలిపారు. మెకానిజం ఉండి మెల్కోని అధికార యంత్రాంగం ఉందని, ఓటు బ్యాంకు ఉన్న ఓటు బ్యాంకు లేకపోయినా అభివృద్ధికి అభివృద్ధి అందరికీ సమానమేనని ఈ సందర్భంగా తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పాలకులు పట్టించుకోరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ఊరు మన బాట పేరిట సహాయం అందిస్తామని, ఎవరైనా రోడ్డు సౌకర్యం లేని ప్రజలు ఉంటే జనసేన దృష్టికి తీసుకురావాలని, చేతనైనంత సహాయం చేయటానికి జనసేన ఎప్పుడు వెనకడుగు వేయబోదని, నియోజకవర్గం ప్రజలకు డాక్టర్ యుగంధ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు బాలాజీ, రేణుక, సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటినగరం మండల బూత్ కమిటీ కన్వీనర్ అన్నామలై, సంయుక్త కార్యదర్శిలు రాజు శేఖర్ నాగేంద్ర ఉన్నారు.

## గాజు గ్లాసుల పంపిణీ

**జగ్గంపేట (జనస్వరం) :** జనం కోసం జనసేన 381వ రోజులో భాగంగా జనసేన వనరక్షణ ద్వారా మొక్కల పంపిణీ కార్యక్రమం మరియు పార్టీ ఎన్నికల గుర్తు అయిన గాజు గ్లాసుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 1300 మొక్కలు మరియు 1300 గాజు గ్లాసులు పంచడం జరిగింది. నేటి వరకు నియోజకవర్గం మొత్తంగా 127695 మొక్కలు మరియు 29100 గాజు గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. కావున అందుబాటులో ఉన్న జనసైనికులు అంతా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరారు. నియోజకవర్గ ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి తగిన సూచనల గూర్చి వారు మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించే తత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధం లాంటి వారని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు.

## పేద ముస్లిం ఇంటికి చేయూత

**తాడిపత్రి (జనస్వరం) :** తాడిపత్రిలోని స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో నిరుపేద కుటుంబానికి రెండు నెలలు సరిపడు సరుకులు మరియు 50 కేజీల బియ్యం 1500 మందు ఖర్చులకు చిరంజీవి యువత సభ్యులు మరియు జనసైనికులు అందించారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడిపత్రి చిరంజీవి యువత అధ్యక్షులు ప్రసాద్, తాడిపత్రి జనసేన పట్టణ అధ్యక్షులు కే. యన్. చారి, ప్రతాప్, ఏటీపీ జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యులు అల్తాఫ్, తాడిపత్రి జనసేన పట్టణ కమిటీ బుక్కపట్నం ఇమామ్ వలి, షేక్ రబ్బానీ, శివకుమార్ షైక్ సాధక్ జాఫర్ సాధక్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ

**మాడుగుల (జనస్వరం) :** మాడుగుల మండలంలో ఏం కోడూరు గ్రామంలో మాడుగుల నియోజకవర్గ నాయకులు రాయిపురెడ్డి కృష్ణ గారి సొంత నిధులతో ఎం కోడూరు గ్రామ జనసైనికులకు ఒక వాలీబాల్ కిట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పడాల చాణిక్య గొల్లవిల్లి తరుణ్ కుమార్, అప్పన్న ప్రసాద్, బోయపాడు సంతోష్ ఎం కోడూరు గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థులను పరామర్శించిన జనసేన నాయకులు

**అనంతపురం (జనస్వరం) :** జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్ గారి ఆదేశాల మేరకు ఫుడ్ పాయిజన్ అయిన శింగనమల కేజీబీవీ విద్యార్థినిలకు అనంతపురం ప్రభుత్వ హాస్పిటల్లో జిల్లా నాయకులు పరామర్శించారు. జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి చొప్పా చంద్రశేఖర్ హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లారు. శింగనమల మండల కేంద్రములోని కస్తూరిభాయి స్కూలు నందు ఫుడ్ పాయిజన్ గురై దాదాపుగా 20 మంది విద్యార్థులు కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో బాధపడుతుండడంతో వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. వారిలో కొంతమందిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన విషయం తెలుసుకొని జనసేన నాయకులు పరామర్శించడం జరిగింది. అనంతపురంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు ఇబ్బంది పడుతున్న



విద్యార్థులను జనసేన నాయకులు పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది. గడిచిన 15 రోజుల వ్యవధిలోనే రెండుసార్లు విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురి కావడం బాధాకరమని ప్రభుత్వం వెంటనే నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకో వాలని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, అవుకు విజయ్, ముప్పూరి కృష్ణ, క్రిష్ణమూర్తి, అనంతపురం నగర ఉపాధ్యక్షులు జెక్కిరెడ్డి ఆదినారాయణ, సింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు, నగర కార్యదర్శి హరీష్ రాయల్, జనసేన నాయకులు సిర్రప్పాగారి భాస్కర్, అజయ్, నవీన్ కుమార్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## జగన్ తప్పిన 100 మాటలు ప్లకార్డులతో నెల్లూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన



**నెల్లూరు (జనస్వరం) :** జనసేన పార్టీ నెల్లూరు నాయకులు గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని విమర్శించడంపై నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి మరచిపోయిన జగన్ తప్పిన మాటల 100 ప్ల కార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట తప్పడం మడం తిప్పడం అలవాటైపోయిన జగన్ దాదాపు 100 మాటలు పైగా నిలబెట్టుకోలేకపోయాడు. రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలి మూడు పెళ్లిళ్ల దగ్గర ఆగిపోయిన అతని కుటుంబంలో, ఎవరెవరికి ఎన్ని పెళ్లిళ్లు జరిగాయో మాకు తెలుసు సంస్కారహీనంగా మాట్లాడటం మా నాయకులకు తెలియదు అందుకే సహనం వహిస్తున్నారని తెలిపారు. ప్రజల మద్దతు లేకుండా ఈసారి 175 అని కలలు కంటున్న మీకు 50 సీట్లు దక్కడం కూడా కష్టమే అని తెలిపారు. ఎన్నికల ముందు అవ్వా,తాతా,అక్కా,అన్నా అంటూ ఊరూరు తిరిగిన జగన్ గెలిచిన తర్వాత ప్రజల్లో కనపడటమే కష్టం అయిపోయింది. ఎక్కువ సీట్లు గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా తెప్పిస్తానన్న జగన్ ఇప్పటికి రాజధాని కూడా ఏర్పరచలేకపోయారు. సంస్కారహీనంగా వ్యక్తిగతంగా దుర్భాషలాడుతున్న జగన్ కి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలన్నా రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా జనసేన పార్టీ గాజుగ్లాసు కి ఓటు వేసి పవన్ కళ్యాణ్ గారిని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులకు గునుకుల కిషోర్ తో పాటు కంథర్, హేమంత్, షాజహాన్, ఇంతియాజ్, రాజా, మౌనేష్, బాలు, వర, వెంకీ, వినోద్, శ్రీకాంత్, బన్నీ, శంకర్, మల్లీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డున వదిలేసిన వృద్ధ తల్లిని ఆశ్రమం కల్పించిన జనసైనికులు

**కృష్ణా (జనస్వరం) :** గుడివాడ పట్టణ స్థానిక బస్టాండ్ సెంటర్లో ఒక వృద్ధ తల్లి చలితో తీవ్ర ఇబ్బంది పడడంతో అక్కడ ఉన్న స్థానికులు గుడివాడ పట్టణ జన సైనికులకు తెలియజేయగా వెంటనే స్పందించిన జనసైనికులు వృద్ధ ఆశ్రమంలో చేర్పించడం జరిగింది. గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ అందరూ ఉండి చివరి దశలో ఇలా ఒంటరిగా వదిలి వేస్తున్నారని ఈరోజు వీరికి పట్టిన గతే మనకి రేపు ఇదే గతి పడుతుందని తల్లిదండ్రులను దేవుళ్ళు లాగా పూజించుకోవాలి కానీ ఇలా వదిలించుకోవాలని చూడకూడదని తెలియజేశారు. మనకి ఈ మహెూతరమైన మానవ జన్మ ఇచ్చిన తల్లిదండ్రులకు రుణపడి ఉండాలని చివరి దశలో ఇలా వదిలేయకూడదని పెద్దవారికి వయసు పెరిగే కొద్దీ కొంచెం చాదస్తం కొంచెం కోపం రావడం సహజం అలాగని వీరిని రోడ్డున వదిలేయడం మహా పాపం మీకు అంతగా వృద్ధాప్యంలో తల్లిదండ్రుల వల్ల ఇబ్బందిగా ఉంటే వృద్ధ ఆశ్రమంలో చేర్పిస్తే వాళ్ళు అక్కడ వున్న వృద్ధ మతలతో కలిసి సంతోషంగా జీవిస్తారు అని ఇలాంటివి మళ్లీ పునర్వృతం కాకుండా చూడాలని మనవి చేసుకున్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మానవసేవ మాధవ సేవ అనే నినాదంతో ఈ తల్లి చివరి శ్వాస వరకు కొడుకులాగా తోడుగా ఉంటానని తెలియజేసినారు. షేక్ కరీం, అయ్యప్ప, చరణ్, గంట అంజి, షేక్ మీరా షరీఫ్, శయన నాని, సురేష్ పాల్గొన్నారు.

జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - **9642067900**

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl